విజేత కాంపిటీషన్స్

జనవరి 2012

₹ 20

# కంప్యూటర్ ఎరా

http://computerera.co.in



## ఆండ్రాయిడ్ అప్లికేషన్స్

వందలాది అద్భుతమైన పి.సి. చిట్కాలు లోపల పేజీల్లో...

# COMPUTER ERA SPECIAL BOOKS



## కంప్యూటర్ హార్డ్‌వేర్

హార్డ్‌వేర్ పరికరాలు, వేర్వేరు హార్డ్‌వేర్ టెక్నాలజీలు, స్పెసిఫికేషన్ల గురించి సమగ్రంగా ప్రచురించిన పుస్తకం ఇది. కంప్యూటర్ హార్డ్‌వేర్‌పై ఆసక్తి ఉన్న హార్డ్‌వేర్ టెక్నీషియన్లకీ ప్రతీ ఒక్కరికీ ఉపయోగపడే పుస్తకం ఇది.

**Rs.69/-**



## పిసి ట్రబుల్ షూటింగ్

వివిధ కంప్యూటర్ సమస్యలకు అద్భుతమైన పరిష్కారాలు ఈ పుస్తకంలో ప్రచురించడం జరిగింది. ప్రతీ పిసి యూజర్‌కీ ఉపయోగపడే పుస్తకం ఇది.

**Rs.79/-**



## కంప్యూటర్ టిప్స్ అండ్ ట్రిక్స్

మీ కంప్యూటర్ పనితీరుని అద్భుతంగా మెరుగుపరిచే ఎన్నో ఆసక్తికరమైన చిట్కాల సమాహారం ఈ పుస్తకం. ప్రొఫెషనల్స్‌కి సైతం తెలియని విస్తృతమైన చిట్కాలు ఇందులో లభిస్తాయి.

**Rs.119/-**



## కంప్యూటర్ సందేహాలు

పిసిపై పని చేసేటప్పుడు యూజర్లని ఆందోళనకు గురిచేసే అనేక సందేహాలకు చక్కని సమాధానాలు ఈ పుస్తకంలో ప్రచురించాం. తరచుగా తలెత్తే అన్ని సందేహాలకూ సమాధానాలు ఇక్కడ దొరుకుతాయి.

**Rs.69/-**



## కంప్యూటర్స్ ఎ-టు-జెడ్-పార్ట్-1

వేర్వేరు కంప్యూటర్ సంబంధిత అంశాల గురించి సమగ్రంగా అందించే స్పెషల్ బుక్ సిరీస్ ఇది. దీనిని రెండు భాగాలుగా విభజించడం జరిగింది. ప్రతీ టాపిక్‌నీ లోతుగా విశ్లేషించడం జరిగింది.

**Rs.109/-**



## కంప్యూటర్స్-ఎ-టు-జెడ్-పార్ట్-2

వేర్వేరు కంప్యూటర్ సంబంధిత అంశాల గురించి సమగ్రంగా అందించే స్పెషల్ బుక్ సిరీస్ ఇది. దీనిని రెండు భాగాలుగా విభజించడం జరిగింది. ప్రతీ టాపిక్‌నీ లోతుగా విశ్లేషించడం జరిగింది.

**Rs.109/-**



## విండోస్ రిజిస్ట్రీ, స్మాల్ థింగ్స్

విండోస్ రిజిస్ట్రీ అంటే ఏమిటి, దానిని ఎలా ఎడిట్ చేయాలి వంటి అంశాలతో పాటు ఎన్నో ఆసక్తికరమైన రిజిస్ట్రీ చిట్కాలను ఈ పుస్తకంలో వివరంగా పొందుపరచడం జరిగింది. మిస్ అవకుండా చదవవలసిన పుస్తకం ఇది.

**Rs.99/-**



## సెల్‌ఫోన్ చిట్కాలు

ఆధునాతన సెల్‌ఫోన్లలో లభించే అనేక అద్భుతమైన ఆప్షన్ల గురించి, సాఫ్ట్‌వేర్లు, సెట్టింగుల గురించి, నెట్ కనెక్టివిటీ గురించి సమాచారం వివరంగా పొందుపరిచిన పుస్తకం ఇది.

**Rs.39/-**



## ఏ సాఫ్ట్‌వేర్ ఎలా పనిచేస్తుంది?

పిసిలో మనం సహజంగా ఉపయోగించే సాఫ్ట్‌వేర్ల పని తీరుని, ఆయా సాఫ్ట్‌వేర్లలో లభించే ఆప్షన్ల గురించి వివరించిన పుస్తకం ఇది.

**Rs.39/-**



## కంప్యూటర్ కల్పవృక్షం

ఏ మాత్రం కంప్యూటర్ నాలెడ్జ్ లేని కొత్తవారు మొదలు కంప్యూటర్ రంగంలో ఇప్పటికే స్థిరపడ్డవారి వరకు అందరూ మెచ్చే విధంగా సమగ్ర సమాచారంతో తీర్చిదిద్దబడిన విశిష్ట గ్రంథం **కంప్యూటర్ కల్పవృక్షం**. కంప్యూటర్ గురించి సామాన్యులకు అంతగా కొరుకుడు పడని క్లిష్టతరమైన అంశాలు సైతం అచ్చ తెలుగులో ఎంతో సరళమైన పద్ధతితో ఈ పుస్తకంలో విశదీకరించబడ్డాయి.

**Rs.199/-**



## ఆపరేటింగ్ సిస్టమ్స్

ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా ఉపయోగింపబడుతున్న **విండోస్, యునిక్స్, లినక్స్ మరియు మ్యాక్ ఆపరేటింగ్ సిస్టమ్**‌ల గురించి వాటిలో లభ్యమయ్యే విభిన్న సదుపాయాల గురించి, ఇంటర్‌ఫేస్‌ల గురించి ఈ 'ఆపరేటింగ్ సిస్టమ్స్' పుస్తకంలో కూలంకషంగా చర్చించబడింది.

**Rs.99/-**


**పోస్టులో పొందదలచువారు పుస్తకం రేటుతోపాటు రూ.20/- అదనంగా క్రింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.**

**2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-500 044. Phone: 27673494, 27626336 Cell : 9963293399**





**కంప్యూటర్ల గురించి సమస్తం**

మాసపత్రిక రూ.20/-

కంప్యూటర్ ERA

ముఖ్యాంశాలు:

- ★ అద్భుతమైన చిట్కాలు ★ ట్రబుల్‌షూటింగ్ మెళకువలు
- ★ ఆసక్తికరమైన సాఫ్ట్‌వేర్ల పరిచయం ★ కొత్త టెక్నాలజీలు
- ★ డిటిపి, ఫోటోషాప్‌లపై సమగ్ర సమాచారం
- ★ విండోస్ రిజిస్ట్రీ చిట్కాలు
- ★ విద్యార్థులకు కంపెనీల ప్రశ్నపత్రాలు మొ.నవి.

**చందా వివరాలు** కంప్యూటర్ ఎరా మాసపత్రిక చందా (రూ.240)తో పాటు రూ.99/- విలువైన ఆపరేటింగ్ సిస్టమ్స్ బుక్, 2సం॥ల చందా (రూ.400)తో పాటు రూ.199/-కంప్యూటర్ కల్పవృక్షం పుస్తకం ఉచితం.

# FOR SURE SUCCESS READ

విజేతకాంపిటీషన్స్

## VRO BOOKS




₹299




₹79

## VRA BOOKS




₹289




₹79

**Books Available at all leading book stalls.**
**Send M.O ₹20 Extra for postal delivary.**

Vijeta Competitions, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399

# కంప్యూటర్ ఎరా

సంపుటి: 12, సంచిక: 4, జనవరి 2012, రూ. 20/- ఎడిటర్: బండ్ల లావణ్య
బండ్ల పబ్లికేషన్స్: 2-2-1133/7/1,న్యూనల్లకుంట, హైదరాబాద్-44. ఫోన్: 27673494, 27626336
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 2-2-1130/24/1/D/1, ఇండియన్‌బ్యాంక్ ప్రక్కన, శివమ్‌రోడ్,న్యూనల్లకుంట, హైదరాబాద్-44

## సాయానికీ అర్హత ఉండాలి..

అత్యంత నిరాశాపరులైన ఓ పదిమందిని నమూనాగా తీసుకుంటే అందరి ఫిర్యాదులోనూ 'ప్రపంచం తమకు సాయం చేయట్లేదనీ, ఎవరూ కరుణ చూపట్లేదనే' ఆగ్రహం ఒకటి ఖచ్చితంగా ఉంటుంది. సాయం చేసేటంత తీరుబడీ, దానగుణం ఎవరికీ ఉండట్లేదు. ఎవరి స్వార్థాలు వారివి, మీ నుండి పూచికపుల్లంత ఉపయోగం అయినా ఉందన్నంత వరకే గొప్ప సాయాలు అక్కరకు వచ్చేది. ఏ సాయమైతే తిరుగు ఫలితాన్ని ఇవ్వదని జనాలు నమ్ముతారో ఆ సాయాన్ని కర్కశంగా ఉపసంహరించుకుంటారు మన జనం. ప్రపంచానికి కావలసింది మన బుర్రలోని గుజ్జూ, ఒంటిలోని సత్తువా మాత్రమే. అవి హరించుకుపోతే దైన్యమే మనకు మిగిలేది. ప్రతీ సాయమూ చక్రవడ్డీలతో సహా ఖాతాల్లో జమయ్యే రోజుల్లో అసలే తిరిగి ఇవ్వలేని వారికి సాయమెక్కడ లభిస్తుంది? సరే కాసేపు ప్రపంచాన్ని నిందించడం మానేద్దాం.

ప్రపంచం మారింది.. మనుషులు మారారు.. నిజమే.. మరి మనం మారామో లేదో కూడా చూసుకోవాలి కదా? చేతనైన సాయం, చివరకు మాట సాయమైనా ఇతరులకు ఎంతో ఉపకారం చేస్తుందన్న సందర్భాల్లో ఎప్పుడైనా మనం ఆ కొద్దిపాటి సాయం చేయడానికి ముందుకొచ్చామా? మనం ఆశించే సాయమనేది వేరొక సందర్భంలో మనం ఇతరులకు ఇచ్చిన సాయానికి ప్రతిఫలంగా వచ్చేదే తప్ప మన వంతు ఎప్పుడూ ఏదీ ప్రపంచానికి అందించకపోతే ఏదీ ఆశించగల అర్హత మనకు ఉండదు. ఎంతోమందిని గమనిస్తుంటాం. అందరూ పొందడానికి సిద్ధంగా ఉండేవారే, తమ వద్ద ఉన్నది ప్రేమైనా, ఓ చిరునవ్వయినా, ఓ చిన్న మాట సాయమైనా, కాస్తంత ఆర్థిక సాయమైనా, లేదా కరిగిపోని జ్ఞానమైనా ఇతరులకు పంచుదామన్న తలంపు ఎంతమందిలో ఉంటోంది? ఓ చిన్న ఉదాహరణే చెప్తాను.. ఐదారు గంటలు కష్టపడి అందరికీ పనికొచ్చేలా టెక్నికల్ వీడియోలు తయారు చేసి ఫేస్‌బుక్ వంటి సైట్లలో అందరికీ అందుబాటులో పెడుతుంటాను నేను! అడగంది అమ్మయినా పెట్టదు అన్న తలంపుతో, 'అరే బాబూ ఈ వీడియోలు మరో పదిమందికి షేర్ చేస్తూ వారూ మరింత నాలెడ్జ్ పొందేలా చూడండి..' అంటూ చిలక్కి చెప్పినట్లు ప్రతీసారీ చెప్తుంటాను. అందరూ తమ వరకూ చూసి వెళ్లిపోయేవారే తప్ప పంచుకునే వారెవరు? ఎప్పుడైతే మన వరకూ ప్రవహించిన జ్ఞానప్రవాహాన్ని మన సంకుచితత్వంతో ప్రవహించకుండా నిలుపుదల చేయప్రయత్నిస్తామో ఆ ప్రవాహం ఈసారి మనవరకూ కూడా రాదు. ఇది ప్రకృతి నియమం. కావాలంటే మేధావులు ఎవర్నయినా వారి అనుభవాలతో సహా దాఖలాలు అడిగి తెలుసుకోవచ్చు.

జీవితంలో ఎలాంటి సాయానికైనా ఇదే ధర్మం వర్తిస్తుంది. మనకు అర్హత ఉంటేనే ఏ సాయమైనా మన దరికి చేరేది. జన్మతః మనం ప్రతీ సాయానికీ అర్హులం అన్ని విర్రవీగుతుంటాం చాలాసార్లు. కానీ మనకు అలాంటి హక్కులేవీ పుట్టుకతో సంక్రమించవు. సాయాన్ని అందించే ఎలాంటి పలుకుబడి సంపాదించుకున్నా మన చర్యల ద్వారా, ప్రవర్తన ద్వారా స్వయంగా సంపాదించుకుని దాన్ని అవసరమైనప్పుడు ఉపయోగించుకోవడమే జీవితంలో మనం చేయగలిగింది. ఈ విషయంలో ఎవరికీ, ఎందుకూ మినహాయింపులూ ఉండవు. అందుకే నలుగుర్ని సంపాదించుకోమంటారు.. ఆ నలుగురూ జీవితాంతం తోడుంటే చాలు నిశ్చింతగా సాగిపోవచ్చు.

**పాఠక మిత్రులకు, ప్రకటనకర్తలకూ నూతన సంవత్సర శుభాకాంక్షలు.**

మీ
నల్లమోతు శ్రీధర్

**కంప్యూటర్ ఎరా ప్రతీ నెలా రిలీజ్ అయ్యే తేదీలు ఫోన్/మెయిల్ ద్వారా పొందాలంటే మీ వివరాలు http://computerera.co.in సైట్‌లో ఇవ్వండి.**

ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
**నల్లమోతు శ్రీధర్**

* మొబైల్‌లో ఎన్ని సినిమాలైనా ....... 4
* స్మార్ట్ థింగ్స్ ....... 5
* పిసి ట్రబుల్‌షూటింగ్ ....... 8
* DHCP అంటే ఏమిటి? ....... 10
* తప్పనిసరిగా ఉండాల్సినవి ....... 11
* Bing చిట్కాలు ....... 12
* రిజిస్ట్రీ టిప్స్ ....... 14
* కొత్త ఉత్పత్తులు ....... 16
* ఉనికి ఇలా పదిలం ....... 17
* పిసి హార్డ్‌వేర్ ....... 19
* ఆండ్రాయిడ్ అప్లికేషన్లు (కవర్‌స్టోరీ) 21
* డిజిటల్ లైఫ్ స్టైల్ ....... 32
* ఎసి డౌట్స్ ప్లీజ్ ....... 33
* ఫొటోషాప్ ....... 36
* సెల్ కాలమ్ ....... 39
* ఇంట్రెస్టింగ్ వెబ్‌సైట్లు ....... 42
* యూజ్‌ఫుల్ సాఫ్ట్‌వేర్లు ....... 43
* ట్విట్టర్ చిట్కాలు ....... 45
* Mac చిట్కాలు ....... 46
* విండోస్ 7 గైడ్ ....... 47

**కాపీరైట్ నోటీస్:** "కంప్యూటర్ ఎరా" తెలుగు పత్రికా, ఈ పత్రికలో ప్రచురించబడే సమాచారంపై కాపీరైట్ హక్కులను 'బండ్ల పబ్లికేషన్స్' సంస్థ కలిగి ఉంది. ప్రింటెడ్, డిజిటల్ రూపాల్లో పునర్ముద్రించినట్లయితే చట్టప్రకారం తీసుకోబడే చర్యలకు బాధ్యులవుతారు. ఇది అధికారిక హెచ్చరిక. మా బృందం నిరంతరం నిఘా నిర్వహిస్తూనే ఉంటుంది.

**సంవత్సర చందా రూ.240/-**
**రెండు సంవత్సరాల చందా రూ.400/-**
**విడిప్రతి - రూ.20/-**

సం॥ర చందాదారులకు ఆపరేటింగ్ సిస్టమ్స్ (రూ.99/-)
రెండు సం॥ర చందాదారులకు కంప్యూటర్ కల్పవృక్షం (రూ.199/-) పూర్తి ఉచితంగా పంపబడుతాయి.

చందా కట్టడానికి, పాత సంచికలు, కాపీ మిస్ అయినపుడు సంప్రదించవలసిన చిరునామా:
బండ్లపబ్లికేషన్స్,
2-2-1130/24/1/D/1,
ఇండియన్ బ్యాంక్ వెనుక, శివమ్ రోడ్,
న్యూనల్లకుంట, హైదరాబాద్-44.
ఫోన్: 27673494, 9963293399

**బండ్లపబ్లికేషన్స్ పేరిట డిడి లేదా ఎంఓ పై అడ్రస్‌కు పంపండి**

11వ పేజీలోని సిడిల వివరాలకు
ఫోన్: 9000239948

*Cover Design*
*M.Y. Swamy*


FOR SURE SUCCESS READ
SI&CONSTABLES BOOKS
విజేతకాంపిటీషన్స్
GENERAL KNOWLEDGE BOOKS
సబ్-ఇన్‌స్పెక్టర్స్
SUB-INSPECTORS OF POLICE
BOOK-1
PAPER-I ఇంగ్లీష్ & PAPER-III అర్థమెటిక్, టెస్ట్ ఆఫ్ రీజనింగ్/ మెంటల్ ఎబిలిటీ
BOOK-2
PAPER-II తెలుగు & PAPER-IV జనరల్ స్టడీస్
₹449
₹449
MODEL PAPERS
₹249
TELUGU MEDIUM
జనరల్ నాలెడ్జ్ 2012
₹349
₹99
ENGLISH MEDIUM
GENERAL KNOWLEDGE 2012
₹349
₹119
పోలీస్ కానిస్టేబుల్స్
Also Read Top 19 Model Papers
₹249
పోలీస్ కానిస్టేబుల్స్
TOP 19 మోడల్ పేపర్స్
₹119
EVER LATEST
కరెంట్ అఫైర్స్ 2012
₹79
Books Available at all leading book stalls.
Send M.O ₹20 Extra for postal delivary.
Vijeta Competitions, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank,
Shivam Road, New Nallakunta, Hyderabad-44.
Ph: 27673494, Cell: 9963293399

# మొబైల్‌లో ఎన్ని సినిమాలనైనా ఇలా పట్టించొచ్చు..



ఈ మధ్య ఓ సెల్‌ఫోన్ కంపెనీ ప్రకటనని చూసి ఒక సెల్‌ఫోన్‌లో అన్ని సినిమాలు ఎలా పడతాయి అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. మీరు వాడే ఫోన్లలోనూ అంతకన్నా ఎక్కువ సినిమాలనే పట్టించవచ్చు. అర్థం చేసుకోవలసిందల్లా సెల్‌ఫోన్ల స్క్రీన్ సైజ్‌లూ, రిజల్యూషన్లు, ఫ్రేమ్ రేట్‌లూ చాలా తక్కువగా ఉంటాయి. మనం సిడి, డివిడి క్వాలిటీ సినిమాలకు అంత తక్కువ సైజ్‌లున్న వీడియోలుగా మార్చుకుంటే 700MB సైజ్ ఉన్న రెండున్నర గంటల సినిమా కాస్తా 30-50 MB సైజ్‌కి కూడా తగ్గిపోతుంది.

## ప్రతీ మోడల్ మొబైల్‌కీ కొన్ని స్పెసిఫికేషన్లు

మీరు Nokia ఫోన్లని వాడుతున్నా, అధునాతన Samsung, HTC తదితర ఫోన్లని వాడుతున్నా, లేదా చవకైన Nokia C సిరీస్ ఫోన్లని వాడుతున్నా మొట్టమొదట వాటి రిజల్యూషన్ ఎంతో తెలుసుకోవాలి. ఉదా.కు.. Nokia C2 ఫోన్‌నే తీసుకుంటే దాని స్క్రీన్ రిజల్యూషన్ 128x160 pixels మాత్రమే. సో మీ దగ్గర మీ కంప్యూటర్లో 1280x720 రిజల్యూషన్ ఉన్న HD Rip సినిమా ఉన్నా, లేక 720x576 pixels రిజల్యూషన్ ఉన్న డివిడి క్వాలిటీ సినిమా ఉన్నా దాన్ని మీ మొబైల్ ఫోన్ యొక్క 128x160 pixels రిజల్యూషన్‌నికి తగ్గించి మార్పిడి చేసుకుంటే సరిపోతుంది. ఇలా మార్చుకోవడం వల్ల ఫైల్ సైజ్ చాలా తగ్గిపోతుంది. భారీ సంఖ్యలో సినిమాలు పట్టించుకోవచ్చు.



## రెడీమేడ్‌గా ప్రొఫైళ్లు కూడా లభిస్తుంటాయి..

మీ దగ్గర ఉన్న సెల్‌ఫోన్ ఎంత రిజల్యూషన్‌ని కలిగి ఉన్నదన్నది తెలుసుకుని మార్చుకోవడం కష్టంగా ఉన్న వాళ్లు Ultra Video Converter, Splitter వంటి అనేక వీడియో కన్వర్షన్ సాఫ్ట్‌వేర్లలో పై చిత్రంలోని విధంగా Mobile Phone అనే విభాగంలో రెడీమేడ్ ప్రొఫైళ్లు అందుబాటులో ఉంటాయి. సింపుల్‌గా మీరు చేయవలసిందల్లా Samsung, Nokia, HTC, Sony Ericsson వంటి వివిధ ప్రొఫైళ్లలో మీకు సరైన ఆప్షన్‌ని ఎంచుకుని మీ దగ్గర ఉన్న సినిమాని ఆ ఫార్మేట్‌లోకి కన్వర్ట్ చేసుకుని మీ ఫోన్‌లోని మెమరీ కార్డ్‌లోకి కాపీ చేసుకోవడమే. అనేక వీడియో కన్వర్షన్ టూల్స్ లభిస్తున్నాయి.




## వీడియో క్వాలిటీ తగ్గుతుందా?

ఈ పద్ధతిలో వీడియో పరిమాణాన్ని తగ్గించడం ద్వారా వీడియో క్వాలిటీ తగ్గిపోతుందని చాలామంది భయపడుతుంటారు. పక్క చిత్రాన్ని ఓసారి గమనించండి. బ్లాక్ అండ్ వైట్‌లో ఉన్నా క్వాలిటీ తగినట్లు అన్పిస్తోందా? మన ఫోన్ తక్కువ స్క్రీన్ సైజ్ కలిగి ఉంది కాబట్టి ఆ స్క్రీన్ సైజ్‌కి మనం వీడియోల్ని తగ్గిస్తున్నాం. వీడియో రిజల్యూషన్ ఎక్కువున్నంత మాత్రాన మన ఫోన్‌లో ఆ సత్తా లేకపోతే ఉపయోగం లేదు కదా?



మీ ఇంట్లో వేర్వేరు ఏంగిల్స్‌లో తీసిన ఫొటోలన్నింటినీ ఒకదానికొకటి ఆటోమేటిక్‌గా జతచేసి ఆ ఫొటో చూసేవాళ్లు మీ ఇంట్లో నిజంగా ఉన్న అనుభూతిని పొందేలా తయారుచేసుకోవడం ఎలాగో ఇక్కడ చూడండి. 360 డిగ్రీల కోణంలో ఫొటోల్ని ఇలా చూడవచ్చు: http://goo.gl/zxbSv

## వెబ్‌కెమెరాని వేర్వేరు అప్లికేషన్లలో ఒకేసారి వాడుకోవచ్చు..



మీరు గమనించే ఉంటారు.. Skype, Yahoo Messenger వంటి అప్లికేషన్లలో ఒకసారికి ఒక అప్లికేషన్‌లో మాత్రమే మనం Webcamని వాడగలుగుతాం. ఒక అప్లికేషన్‌లో వాడకంలో ఉండగా మరో అప్లికేషన్‌లో camని ప్రారంభించడానికి ప్రయత్నిస్తే webcam is in use అనే మెసేజ్ వస్తుంది. ఈ ఇబ్బందిని http://download.manycam.com/ అనే లింక్‌లో లభించే ManyCam అనే సాఫ్ట్‌వేర్ ద్వారా అధిగమించవచ్చు. అలాగే ఈ అప్లికేషన్‌లో వందలాది& ఎఫెక్టులు కూడా లభిస్తున్నాయి. వెబ్‌కామ్ విండో బ్యాక్‌గ్రౌండ్‌ని మార్చుకోవచ్చు, తలకు మాస్కులు తగిలించుకోవచ్చు, టోపీల వంటివి పెట్టుకోవచ్చు, అవి అప్పటికప్పుడు లైవ్‌గా అవతలి వారికి కన్పిస్తుంటాయి.

Start మెనూలో Network Connections ఆప్షన్ కన్పించకుండా gpedit.msc ద్వారా గ్రూప్ పాలసీలో సెట్టింగులు చేయవచ్చు

# SMALL THINGS

## డెస్క్‌టాప్ మీద వాల్‌పేపర్‌తో పాటు మరో ఇమేజ్

మన కంప్యూటర్ యొక్క Desktopపై మనకు నచ్చిన ఫొటోలను వాల్‌పేపర్‌గా సెట్ చేసుకుంటూ ఉంటాం కదా. అలా Desktopపై ఒకసారికి ఒక ఫొటోని మాత్రమే వాల్‌పేపర్‌గా అమర్చుకోవచ్చని తెలిసిందే. మీకు బాగా ఇష్టమైన వ్యక్తుల ఫొటోలను గానీ, ఇతరత్రా ఏమైనా వాల్‌పేపర్ పై భాగంలో అమర్చుకోవచ్చు. అదెలాగంటే http://goo.gl/pZEWp అనే లింక్ నుండి



Overlap Wallpaper అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని రన్ చేసి System Trayలో దాని ఐకాన్‌పై రైట్‌క్లిక్ చేసి Settings ఎంచుకుని.. వెంటనే వచ్చే బాక్స్‌లో Photo File name దగ్గర పై చిత్రంలోని విధంగా మనం Wallpaperపై అదనంగా అమర్చదలుచుకున్న ఫొటోని ఎంచుకుని Photo Size, Photo transparency, Photo position అనే ఆప్షన్లని తగిన విధంగా సెట్ చేసుకుని Apply అనే బటన్‌ని కొడితే సరిపోతుంది.

## ఇంతకుముందు ఓపెన్ చేసిన ఫోల్డర్ల వివరాలు

Windows 7 ఆపరేటింగ్ సిస్టమ్‌లో మనం ఇంతకుముందు ఓపెన్ చేసిన ఫోల్డర్లు అన్నింటి వివరాలను ఒకేచోట చూడవచ్చు. ముఖ్యంగా ఇతరులకు




కంప్యూటర్ అప్పగించి వెళ్లినప్పుడు వారు మన కంప్యూటర్లో ఏయే ఫోల్డర్లని ఓపెన్ చేశారో తెలుసుకోవడానికి ఈ చిట్కా ఉపయోగపడుతుంది. Win+E కీలను ప్రెస్ చేయడం ద్వారా ఓపెన్ అయ్యే Windows Explorer అనే ప్రోగ్రామ్‌లో ఎడమచేతి వైపు Recent Places అనే ఓ ఫోల్డర్ ఉంటుంది. దాన్ని క్లిక్ చేస్తే కుడిచేతి వైపు మనం ఇంతకుముందు ఓపెన్ చేసిన అన్ని ఫోల్డర్లు, మనం వెదికిన keywordలూ కన్పిస్తుంటాయి.

## కేబుల్ ఇంటర్నెట్ కనెక్షన్లు ఎందుకు స్లోగా..?



మన రాష్ట్రంలోని ఇతర నగరాల్లో వాడుకలో ఉన్న BSNL సర్వీస్‌ని పక్కనబెడితే (ఇది ఒకే కాపర్ వైర్ ద్వారా అటు ఫోన్ సదుపాయాన్నీ, ఇటు బ్రాండ్‌బాండ్ సర్వీసులను అందిస్తుంది) హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, వైజాగ్ వంటి ప్రధాన నగరాల్లో ఉన్న స్థానిక ఇంటర్నెట్ సర్వీసులను వాడేవారు వెబ్‌సైట్లు సరిగ్గా ఓపెన్ అవకపోవడం, తరచూ డిస్‌కనెక్ట్ అవుతుండడం గమనించే ఉంటారు. దీనికి కారణం మనం కేబుల్ టివిని ఎలా వాడుతున్నామో అలా కేబుల్ టివి మాదిరిగా మామూలు LAN (CAT 5) కేబుల్‌నే ఒక కాలనీలో ఉండే అందరి ఇళ్లకూ ఇంటర్నెట్ అందించడానికి వాడుతూ ఉంటారు. దానికన్నా పై చిత్రంలోని విధంగా కన్పించే Fibre Optic కేబుల్ వాడడం ద్వారా స్పీడ్ చాలా బాగుంటుంది. ఉదా.కు.. ప్రశాంత్‌నగర్ అనే ఏరియానే ఉందనుకుందాం. ఆ ఏరియాలో ఇంటర్నెట్ సర్వీస్ వారికి ఓ చిన్న రూమ్ ఆఫీసుగా ఉంటుంది. వారి ఆఫీస్ వరకూ Fibre Optic కేబుల్‌ని పొందుతూ వారి ఆఫీస్ నుండి ఆ కాలనీలోని ఇతర ఇళ్లకు అతి సాధారణ LAN కేబుల్‌ని వాడుతుంటారు. అందుకే అనేక సమస్యలు వస్తుంటాయి. అయితే హైదరాబాద్ వంటి నగరాల్లో Beam Cable వంటి కొన్ని సంస్థలు ఒక ఇంటికి సమీప పాయింట్ వరకూ Fibre Opticని వాడుతూ నాణ్యమైన కనెక్షన్లని అందిస్తున్నాయి. అంటే నల్లమోతు శ్రీధర్ అనే నేనే ఉంటే.. మా ఇంటి మీద ఓ బాక్స్ అమర్చుతారు. ఆ బాక్స్ వరకూ Fibre Optic వస్తుంది. ఆ బాక్స్‌కి 8 పోర్టులు ఉంటాయి. ఆ 8 పోర్టుల ద్వారా గరిష్టంగా 8 కనెక్షన్లని LAN ద్వారా ఇస్తారు.

## ఏయే ఫైళ్లు ఎక్కడెక్కడ సేవ్ అవ్వాలి?

ఫైర్‌ఫాక్స్ బ్రౌజర్‌ని వాడేవారు ఇంటర్నెట్ నుండి ఏవైనా ఫైళ్లని డౌన్‌లోడ్ చేసుకున్నప్పుడు అవి డీఫాల్ట్‌గా ఎంచుకోబడిన downloads డైరెక్టరీలో మాత్రమే సేవ్ అవుతుంటాయి. అయితే exe, jpg, wmv, mp4, mp3, iso, rar, zip వంటి వేర్వేరు ఎక్స్‌టెన్షన్ పేర్లు కలిగిన ఫైళ్లు మనం ముందే నిర్దేశించే వేర్వేరు ఫోల్డర్లలో సేవ్ చేయబడేలా అమర్చడానికి http://goo.gl/EBeWi అనే వెబ్‌సైట్‌లో లభించే ఎక్స్‌టెన్షన్ పనికొస్తుంది.




మీ సెల్‌ఫోన్లు మీ మీదే నిఘా పెడుతున్నాయా? మీకు ఫోన్‌లో చేసేవన్నీ ఇతరులకు చేరవేస్తున్నాయా? ఇది చూడండి: http://goo.gl/JmYEz

**మీవద్ద విండోస్ ఒరిజినల్ వెర్షన్ ఉంటే ఫోన్ ద్వారా దాన్ని యాక్టివేట్ చేసుకోవడానికి 08040103000 అనే నెంబర్‌కి కాల్ చేయాలి.**

## DVD రీజిన్ కోడ్‌లు ఎక్కడ సేవ్ అవుతాయి?

ప్రపంచంలో ఒక ప్రాంతానికి ఉద్దేశించబడిన డివిడిలు మరో ప్రాంతంలో ప్లే అవకుండా వాడబడే DVD Region Codeలు గురించి మనం గతంలో వివరంగా చెప్పుకున్నాం. మన కంప్యూటర్లో ఉండే DVD డ్రైవ్‌లకూ గరిష్టంగా 5సార్లు ఈ రీజిన్ కోడ్‌లను మార్చవచ్చు. చివరిసారి ఏ దేశాన్ని ఎంచుకుం




టామో ఆ రీజిన్ శాశ్వతంగా లాక్ అయిపోతుంది. అయితే కొందరు హార్డ్‌డిస్క్‌ని format చేసి విండోస్‌ని తాజాగా ఇన్‌స్టాల్ చేస్తే మళ్లీ కొత్త రీజిన్ కోడ్‌లను అమర్చుకోవచ్చని భావిస్తుంటారు. ఇది తప్పుడు అభిప్రాయం. రీజిన్ కోడ్‌లు DVD/ Blu-Ray డ్రైవ్‌ల యొక్క firmwareలో శాశ్వతంగా భద్రపరచబడతాయి. సో DVD రీజిన్ కోడ్‌లను మార్చుకునే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి.

## నెట్ సెంటర్లకు వెళ్లేటప్పుడు పెన్ డ్రైవ్‌లు ఇలా సురక్షితం..




ప్రింటౌట్ల కోసమో ఇంటర్నెట్ సెంటర్ల ద్వారా ఇతరత్రా అవసరాల కోసమో Pen Driveలను ఇంటర్నెట్ సెంటర్లకు తీసుకువెళ్తుంటాం. అంతే భారీ సంఖ్యలో వైరస్‌లను ఎక్కించుకుని వస్తుంటాం. ఈ నేపధ్యంలో పెన్‌డ్రైవ్‌లను రిజిస్ట్రీ ద్వారా write protect చేసుకోవడం ఎలాగో 'కంప్యూటర్‌ఎరా' గత సంచికల్లో చెప్పుకున్నాం. రిజిస్ట్రీని వాడడం కష్టంగా ఉన్నవారు, http://goo.gl/gQHKJ అనే లింక్‌లో లభించే **Thumbscrew** అనే చిన్న ఉచిత ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని రన్ చేస్తే అది పై చిత్రంలోని విధంగా System Trayలో ఐకాన్‌ని చూపిస్తుంది. ఆ ఐకాన్ వద్ద క్లిక్ చేసి Make USB Read Only అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే ఇక మన పెన్‌డ్రైవ్ Read Onlyగా మారిపోతుంది. సో మీరు ఇంటర్నెట్ సెంటర్లకు, బయటి కంప్యూటర్లకీ పెన్‌డ్రైవ్‌ని కనెక్ట్ చేయడానికి వెళ్లేముందు మీకు కావలసిన డేటా మొత్తాన్నీ మీ పెన్‌డ్రైవ్‌లోకి కాపీ చేసుకున్న తర్వాత ఈ పద్ధతి ద్వారా Read Onlyగా మార్చుకుని వెళ్లండి. ●

ఇప్పటికీ వైరస్ వచ్చినప్పుడు ఫార్మేట్ చేసి విండోస్‌ని ఇన్‌స్టాల్ చేయడం ఎలాగో మీకు తెలియదా? ఇతరులపై ఆధారపడే బదులు 10 నిమిషాల్లో నేర్చుకోండి ఇక్కడ.. http://goo.gl/IBBzQ

## డాక్యుమెంట్లని తేదీల వారీ అమర్చిపెట్టే ప్రోగ్రామ్

మన హార్డ్‌డిస్క్‌లో వివిధ ఫైళ్లు చెల్లాచెదురుగా పడి ఉంటాయి. ముఖ్యంగా DOC, XLS, PDF డాక్యుమెంట్లతో పాటు కావలసిన ఇమేజ్‌లను సరిగ్గా అవసరం అయిన సందర్భంలో వెదికిపట్టుకో




వడం చాలా కష్టంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని Nemo Documents అనే ఉచిత ప్రోగ్రామ్ మనకు ఆయా డాక్యుమెంట్లని ఆకర్షణీయంగా అమర్చి పెడుతోంది. దీన్ని ఇంటర్నెట్‌లో http://www.nemo-docs.com/ అనే సైట్ నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మనం ముఖ్యమైన డాక్యుమెంట్లని హార్డ్‌డిస్క్‌లో ఏయే ప్రదేశాల్లో సేవ్ చేస్తుంటామో ఆయా ఫోల్డర్లని ఈ ప్రోగ్రామ్‌లో కాన్ఫిగర్ చేస్తే ఇది పై చిత్రంలోని విధంగా ఆయా ఫోల్డర్లలోని డాక్యుమెంట్లని ఫైల్ టైప్‌లను బట్టీ, అవి క్రియేట్ చేయబడిన తేదీని బట్టీ సులభంగా వెదికిపట్టుకోగలిగేలా అమర్చిపెడుతుంది.

## సులభంగా ఛార్టులను తయారు చేసుకోవడానికి

కొంత dataని ఇచ్చి దాన్ని ఛార్ట్‌గా తయారు చేయమంటే అందరూ Excelని వాడడానికి ప్రయత్నిస్తారు. మీవద్ద సమయానికి ఎక్సెల్ అందుబాటులో లేకపోతే ఇంటర్నెట్‌లో http://chartcreator.finite-field.com/ అనే వెబ్‌సైట్‌ని వాడొచ్చు. దీనిలో మన డేటాని ఎంటర్ చేసి అప్పటికప్పుడు దాన్ని ఛార్ట్ రూపంలో పొందవచ్చు.




నెలకోసారైనా మీ లాప్‌టాప్‌లో ఉన్న బ్యాటరీని పూర్తిగా డిశ్చార్జ్ చేసి తిరిగి ఛార్జింగ్ చేసుకోవడం మంచిది. UPSకీ ఇంతే చేయాలి.

# FOR SURE SUCCESS READ విజేతకాంపిటీషన్స్
# TET SPECIAL BOOKS




₹399




₹69




₹449




₹99




₹399




₹99

పోటీ పరీక్షల్లో నెంబర్ 1

విజేతకాంపిటీషన్స్

సం॥ర చందా రూ.500

సం॥ర చందాదారులకు రూ.250 విలువైన పుస్తకాలు ఉచితం.

₹25










సం॥ర చందా రూ.500 కింది అడ్రస్‌కు పంపవలెను.

పోస్టులో పొందగోరువారు పుస్తకం రేటుతోపాటు ₹ 20 అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.

**Vijeta Competitions,**
**2-2-1130/24/1/D/1,**
**Behind Indian Bank,**
**Shivam Road,**
**New Nallakunta,**
**Hyderabad-44.**
**Ph: 27673494,**
**Cell: 9963293399**

# PC Troubleshooting



## Hosts ఫైళ్లు ఎడిట్ చేస్తుంటే ఎర్రర్ మెసేజ్ వస్తుంటే

కొన్ని వెబ్‌సైట్లు మన కంప్యూటర్లో ఓపెన్ అవకుండా బ్లాక్ చేసుకోవడానికి Hosts ఫైల్‌లో ఎలాంటి మార్పులు చేయాలో 'కంప్యూటర్ ఎరా' గత సంచి




కల్లో చెప్పుకున్నాం. అయితే Windows>System32>drives>etc ఫోల్డర్‌లో ఉండే hosts ఫైల్‌ని Notepad ద్వారా ఓపెన్ చేసి మార్పులు చేసి సేవ్ చేస్తుంటే Access is denied అనే ఎర్రర్ వస్తోందని కొందరు చెప్తున్నారు. దీనికి ఒకటే పరిష్కారం. My Computer ద్వారా C:\Windows అనే ఫోల్డర్‌లోకి వెళ్లి Notepad ప్రోగ్రామ్‌ని వెదికి పట్టుకుని రైట్‌క్లిక్ చేసి Run as Administrator ఆప్షన్ ద్వారా రన్ చేయండి. ఆ తర్వాత File>Open ఆప్షన్‌ద్వారా పై పాత్‌లో ఉండే hosts ఫైల్‌ని ఓపెన్ చేసి మార్పులు చేసి సేవ్ చేసుకోవచ్చు.

## ZoneAlarmతో కొన్ని ఇబ్బందులు

Firewall అవసరాల కోసం కొంతమంది ఉచితంగా లభించే ZoneAlarm Free Firewallని వాడుతుంటారు. ఏదైనా ప్రోగ్రామ్‌ని కొత్తగా ఇన్‌స్టాల్ చేసి మొట్టమొదటిసారి రన్ చేసినప్పుడు ఆ ప్రోగ్రామ్ ఇంటర్నెట్ కనెక్షన్ ఆధారంగా పనిచేసేదైనట్లయితే Zone Alarm మనల్ని Allow / Block అని రెండు ప్రశ్నలను అడుగుతుంది. మనం Allow కొట్టిన తర్వాత కూడా ఆ ప్రోగ్రామ్ విండో ఎంతకీ రాక ఫ్రీజ్ అయి ఉంటుంది. అదే ప్రోగ్రామ్‌ని మళ్లీ రెండోసారి ఓపెన్ చేస్తే అప్పుడు బాగానే ఓపెన్ అవుతుంది. ఇలా జర




గడానికి ప్రధాన కారణం Zone Alarm Free Firewall ప్రోగ్రామ్‌లో వాడబడుతున్న డ్రైవర్‌లోపభూయిష్టంగా ఉండడం. ఇలాంటి ఉచిత Firwallలను వాడడం కన్నా Kaspersky Internet Security వంటి పూర్తిస్థాయి ప్రోగ్రాములతో లభించే నాణ్యమైన Firewallలను వాడడం మంచిది.

## Facebook అనవసరమైన నోటిఫికేషన్లు రాకుండా

మన 'కంప్యూటర్ ఎరా' పాఠకుల్లో చాలామంది Facebookని వాడుతూ nallamothusridhar ఐడి ద్వారా మన మేగజైన్ updatesని ఫాలో అవుతున్నారు. FB వాడేవారికి చిరాకు తెప్పించే సమస్య, మనం మన ఫ్రెండ్స్‌లో ఎవరి updateకైనా కామెంట్ పెడితే, ఆ తర్వాత అదే updateకి కామెంట్ పెట్టిన ఇతరుల కామెంట్ల గురించి కూడా క్రింది చిత్రంలోని విధంగా మనకు చీటికి మాటికీ నోటిఫికేషన్లు వస్తుంటాయి. ఇలా మనం గతంలో కామెంట్ చేసిన




update నుండి కొత్త నోటిఫికేషన్లు రాకుండా ఉండాలంటే ఆ update వద్దకు వెళ్లి దాని క్రిందనే కన్పించే Unfollow అనే ఆప్షన్‌ని ప్రెస్ చేస్తే సరిపోతుంది.

## వైరస్ ప్రాసెస్‌లను గుర్తించడం ఇలా..

మనం కంప్యూటర్‌పై పనిచేస్తున్నప్పుడు ఉన్నఫళంగా కంప్యూటర్ నెమ్మదిస్తూ ఉంటే, విచిత్రంగా ప్రవర్తిస్తూ ఉంటే మన పిసిలో వైరస్ ఏదో ఉందని గ్రహిస్తాం బాగానే ఉంది. అసలు ఆ వైరస్ ఏ ప్రాసెస్‌లో/ఫైల్‌లో దాగుందో తెలుసుకోవాలంటే ఎలా? http://goo.gl/A1tik అనే లింక్ నుండి Process

## Timeline Profileకి ఫొటో సైజ్ ఎంత ఉండాలి?

ఫేస్‌బుక్ వాడేవారికి Timeline Profile అనే సదుపాయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చింది. Timeline Profileలో మనకు నచ్చిన ఫొటోలను పెద్దసైజ్‌లో కవర్ ఫొటోలుగా అమర్చుకోవచ్చు. ఇలా కవర్ ఫొటోలను ఎంచుకునేటప్పుడు చాలామంది చిన్న ఫొటోల్ని ఎంచుకుంటుంటారు. దీనివల్ల ఫొటోలు పిక్సలేట్ అయిపోయి అసహ్యంగా కన్పిస్తుంటాయి. **850x315 pixels** రిజల్యూషన్‌లో ఉన్న ఫొటోల్ని కవర్‌ఫొటోగా సెట్ చేసుకుంటే అవి చూడడానికి క్వాలిటీగా కన్పిస్తుంటాయి.




మీకు ఫొటోషాప్ రాకపోయినా మీ ఫొటోలపై ఎంత ఈజీగా టెక్స్ట్ ఎఫెక్టులు సృష్టించుకోవచ్చో మీరే చూడండి ఇక్కడ : http://goo.gl/40GyY

**ViewSonic వంటి బ్రాండ్‌ల మానిటర్లలో కలర్ సెట్టింగుల్లో sRGB కలర్ ప్రొఫైల్ ఎంచుకోవడం వల్ల మరింత దృశ్యనాణ్యత వస్తుంది.**




Hacker అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకుని రన్ చేస్తే అది పై చిత్రంలోని విధంగా ప్రస్తుతం రన్ అవుతున్న ప్రాసెస్‌లను, ప్రోగ్రాముల పేర్లనూ అవి ఎంత మొత్తంలో CPU వనరుల్ని విని యోగించుకుంటున్నదీ, ఎంత మెమరీని ఆక్రమించుకున్నది తెలియజేస్తుంటాయి. ఈ వివరాలను నిశి తంగా పరిశీలించడం ద్వారా మన కంప్యూటర్లో మనం ఉద్దేశపూర్వకంగా ఇన్‌స్టాల్ చేసుకున్న ప్రోగ్రాముల పేర్లు ఎటూ మనకు తెలుస్తాయి, అలాగే svchost.exe వంటివి అతి ముఖ్యమైన ప్రాసెస్‌లు అని గతంలో పలుమార్లు మన 'కంప్యూటర్ ఎరా' మేగజైన్‌లో చెప్పుకున్నాం. సో మనకు తెలిసినవి పోగా సందేహాస్పదంగా రన్ అవుతూ ఎక్కువ సిస్టమ్ వనరులను ఆక్రమించుకుంటున్న ప్రాసెస్‌లపై రైట్‌క్లిక్ చేసి Suspend అనే ఆప్షన్‌ని వాడడం ద్వారా ఆ ప్రాసెస్‌ని తాత్కాలికంగా ఆపేసి ఫలితాల్ని చూడవచ్చు. ఇలా పరిశోధిస్తూ పోతే అసలు ప్రాసెస్‌లు ఏమిటో, వైరస్‌లు ఏమిటో ఇట్టే అవగాహన ఏర్పడుతుంది.

## Windowsని అప్‌డేట్ చేస్తుంటే Error Code 66A వస్తోందా?

విండోస్ అప్‌డేట్ ద్వారా Windowsని అప్‌డేట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు Error Details వద్ద 66A అనే కోడ్ చూపించబడి update ఇన్‌స్టాల్ అవకపోయినట్లయితే Control Panelలో Programs and




Featuresలో Uninstall a program అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి వెంటనే వచ్చే జాబితాలో Microsoft .NET Framework 4 Client అనే ప్రోగ్రామ్‌ని వెదికి పట్టుకుని Uninstall ప్రెస్ చేస్తే పై చిత్రంలోని విధంగా ఓ స్క్రీన్ వస్తుంది. అందులో Repair .NET Framework 4 Client అనే ఆప్షన్ ద్వారా రిపేర్ చేసి కంప్యూటర్‌ని రీస్టార్ట్ చేయండి. రీస్టార్ట్ చేశాక Windows Update ద్వారా ఆ అప్‌డేట్‌ని తిరిగి ఇన్‌స్టాల్ చేయడానికి ప్రయత్నిస్తే తప్పకుండా అది అప్‌డేట్ అవుతుంది. .NET Framework 4 Client ప్రోగ్రామ్‌లోని ముఖ్యమైన ఫైళ్లని వేరే ప్రోగ్రామ్ ఏదైనా రీప్లేస్ చేసినప్పుడు ఈ సమస్య తలెత్తుతుంది.

Windows XP, Vista, 7 అడ్మినిస్ట్రేటర్ పాస్‌వర్డ్ మర్చిపోయారా.. ఫూలిష్‌గా ఫార్మేట్ చేయకండి.. 10 నిమిషాల్లో రీసెట్ చేయడమెలాగో ఈ వీడియోలో చూపించాం.. http://goo.gl/ZcQNG

## వెబ్‌సైట్లని బ్లాక్ చేయడానికీ ఇతరత్రా పనులకు..

ముందు పేజీలో Hosts ఫైల్ ద్వారా మనకు అవసరం లేని వెబ్‌సైట్లని బ్లాక్ చేసుకోవచ్చని ప్రస్తావించుకున్నాం. అయితే hosts ఫైల్‌ని అక్కడ చెప్పిన పద్ధతిలో కూడా ఎడిట్ చేయడం కష్టంగా ఉన్నవారు http://goo.gl/gSIbH అనే లింక్ నుండి Host Mechanic అనే చిన్న ఉచిత ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని Site అనే ప్రదేశం వద్ద మనం బ్లాక్ చేయదలుచుకున్న వెబ్‌సైట్ అడ్రస్‌ని టైప్ చేసి ఆ పక్కనే ఉండే 127.0.0.1 అనే అడ్రస్‌ని టిక్‌పెట్టి Add to Host అనే బటన్‌ని క్లిక్ చేస్తే ఇకపై ఆ వెబ్‌సైట్ బ్లాక్ చేయబడుతుంది. ఇలా




ఒకదాని తర్వాత ఒకటి మనం బ్లాక్ చేయదలుచుకున్న వెబ్‌సైట్లన్నింటినీ నిరోధించవచ్చు. ఒకవేళ మనం చేసిన మార్పులు అన్నింటినీ ఉపసంహరించుకుని డీఫాల్ట్‌గా ఉన్న Hosts Fileని పొందాలంటే ఇదే ప్రోగ్రామ్‌లో కుడివేతి వైపు ఉండే Restore Default Host File అనే బటన్‌ని క్లిక్ చేయొచ్చు. లేదా ఏకంగా Host Fileనే తీసేయొచ్చు.

## Windows Search పనిచేయకపోతే..

విండోస్ 7 ఆపరేటింగ్ సిస్టమ్‌లోని Start మెనూలో ఉండే Search Programs and Files అనే సదుపాయం ఎన్నో రకాలుగా పనికొస్తుంది. అయితే ఏ కారణం చేతైనా అది పనిచేయకపోయినా, ఏం వెదికినా, ఎలాంటి ఫలితాలు చూపించకపోయినా, లేదా క్రాష్ అవుతూ ఉన్నా http://support.microsoft.com/mats/windows_search/ అనే లింక్ నుండి Windows Search Troubleshooterని డౌన్‌లోడ్ చేసుకుని రన్ చేస్తే అది ఓ డైలాగ్‌బాక్స్‌లో మనకు ఎలాంటి సమస్య ఎదురవుతోందో టిక్ చేయమంటుంది. అక్కడ ఉన్న వాటిలో మనల్ని ఇబ్బందిపెడుతున్నది ఎంపిక చేసుకున్న తర్వాత Next కొడితే అది సమస్యకు కారణాల్ని గుర్తించి వాటిని ఆటోమేటిక్‌గా పరిష్కారం చేస్తుంది. సమస్య తొలగిపోతుంది.

హార్డ్‌వేర్ మార్కెట్లో కంప్రెస్డ్ ఎయిర్ కానిలు లభిస్తుంటే వాటిని వాడి కీబోర్డ్, కంప్యూటర్ అంతర్గత భాగాలను క్లీన్ చేసుకోవచ్చు.

# DHCP అంటే ఏమిటి?

మీరు ఇంటర్నెట్‌కి కనెక్ట్ అవడానికి ప్రయత్నించినప్పుడు విండోస్‌లో System trayలో ప్రక్క చిత్రంలోని విధంగా కంప్యూటర్ బొమ్మతో ఉండే network ఐకాన్‌ని గమనిస్తే గనుక అది వేర్వేరు రూపాల్లోకి మారుతూ చివరకు నెట్‌కి కనెక్ట్ అయ్యాక పక్క చిత్రంలోని విధంగా స్థిరంగా ఉంటుంది ఎప్పుడైనా గమనించారా? DHCPకీ, దీనికీ సంబంధం ఏమిటి అనుకుంటున్నారా?




## ISP నుండి IP అడ్రస్ పొందాలి..

మనం ఇంటర్నెట్‌కి కనెక్ట్ అవ్వాలంటే మన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు ఇచ్చి గానీ లేదా ఇతర పద్ధతుల్లో గానీ BSNL, Airtel, Reliance, Tata వంటి




వివిధ ISPలకు మనం కనెక్ట్ అవడానికి ప్రయత్నించాలి, అలా కనెక్ట్ అయిన తర్వాత మన కంప్యూటర్ కోసం ప్రత్యేకంగా ఓ IP Address కేటాయించబడాలి, అలా కేటాయించబడిన తర్వాతే మనకు నెట్ పనిచేస్తుంది. మనం పై చిత్రంలోని విధంగా Network Connectionsలోకి వెళితే కేవలం Network అనే status ఉంటేనే కనెక్ట్ అయి ఉన్నట్లు. Unidentified network అని కన్పిస్తే మనకు IP అడ్రస్ కేటాయించబడలేదని అర్థం.

## DHCP ప్రొటోకాల్ విషయానికి వస్తే!

ఇప్పుడు DHCP గురించి చూస్తే.. Dynamic Host Configuration Protocol (DHCP) అనేది ఓ నెట్‌వర్క్ ప్రొటోకాల్. ISPలు కావచ్చు, మనం మనం పనిచేస్తున్న కంపెనీ యొక్క నెట్‌వర్క్‌లో భాగంగా మనం ఉన్నప్పుడు మన కంప్యూటర్‌కి ప్రత్యేకంగా IP అడ్రస్ కేటాయించబడడం కోసం సర్వర్లలో ఈ ప్రొటోకాల్‌ని వాడుతుంటారు. Static IPని తీసుకున్న యూజర్లకి దీన్ని పనిలేదు. డైనమిక్‌గా ఎప్పటికప్పుడు ISP నుండి IP అడ్రస్‌ని స్వీకరించి ఇంటర్నెట్‌కి కనెక్ట్ అయ్యే కంప్యూటర్లకు మాత్రమే DHCP ద్వారా IP అడ్రస్‌లు కేటాయించబడుతూ ఉంటాయి.

## అసలు వెనుక ఏం జరుగుతుంది?




వ ం వ కంప్యూటర్ DHCP Client గా వ్యవహరించబడుతుంది. మనం ఇంటర్నెట్‌కి కనెక్ట్ అవడానికి ప్రయత్నించిన వెంటనే మన పిసిలో పై చిత్రంలోని విధంగా Identifying అని చూపించబడేటప్పుడు వెనుక భాగంలో




DHCP Client అనేది ISP వద్ద ఉండే DHCP Serverకి broadcast requestని పంపిస్తుంది. ఈ రిక్వెస్ట్‌నే DISCOVER అని కూడా అంటారు. ISPల వద్ద ఉండే router ఆ DISCOVER పాకెట్‌ని సరైన DHCP serverకి చేరవేస్తుంది. ISP వద్ద ఉండే DHCP server ఆ పాకెట్‌ని స్వీకరించిన వెంటనే, తమ వద్ద ముందే కాన్ఫిగర్ చేయబడి ఉన్న నియమాలను పరిశీలించి ఆ నియమాలు అతిక్రమించబడని విధంగా మన కంప్యూటర్ కోసం తన వద్ద ఖాళీగా ఉన్న IP అడ్రస్‌ల నుండి ఒక IPని నిర్ణయించి, ఆ IPని మన కంప్యూటర్‌కి రిజర్వ్ చేసి.. OFFER అనే పాకెట్ రూపంలో మన కంప్యూటర్లోకి DHCP Clientకి ఆ IP అడ్రస్‌ని అందిస్తుంది.

మన కంప్యూటర్‌కి IP అడ్రస్‌ని కేటాయించే సమయంలోనే DHCP Server మన కంప్యూటర్ నెట్‌కి కనెక్ట్ అవడానికి వాడుకోవలసిన DNS Servers, WINS Servers, NTP Servers వంటి వాటిని కూడా దానంతట అదే కాన్ఫిగర్ చేసి ఆ కాన్ఫిగరేషన్ వివరాలను సైతం IP అడ్రస్‌తోపాటే OFFER పాకెట్ ద్వారా మన కంప్యూటర్‌కి చేరవేస్తుంది. వెంటనే మన పిసిలోని క్లయింట్ మళ్లీ REQUEST పాకెట్ ద్వారా తన సమ్మతాన్ని తెలియజేస్తుంది. చివరిగా Server ACK పాకెట్ ద్వారా ఆ IPని నిర్ధారిస్తుంది. ●

**వీడియో టిప్:** గూగుల్‌లో ఫొటోల కోసం వెదుకుతుంటే అశ్లీల ఫొటోలు కన్పిస్తూ చిన్న పిల్లలున్న మీ కుటుంబాన్ని ఇబ్బందికి గురిచేస్తున్నాయా? అయితే ఇకపై అశ్లీల ఫలితాలు కన్పించకుండా ఇలా లాక్ చేసుకోండి. ఈ లింక్ ఓపెన్ చేయండి: http://goo.gl/zFD7S

## నేరుగా గేమ్ డెమోలే ఆడాలా?

గేమింగ్ అంటే బాగా ఇష్టపడేవారు పూర్తిస్థాయి గేమ్ డివిడిలను, బ్లూరేలను కొనేముందు వాటి డెమోలను పిసిలోకి డౌన్‌లోడ్ చేసుకుని ఆడుతుంటారు. అలా డౌన్‌లోడ్ చేసుకోవడానికే చాలా శ్రమపడవలసిన వస్తుంది. దానికి బదులు ఏకంగా ఆయా డెమో గేమ్‌లను నేరుగా ఇంటర్నెట్‌లోనే పూర్తి క్వాలిటీతో ఆడుకోవడానికి వీలుకల్పించే వెబ్‌సైట్ ఉంది. అదే http://www.gaikai.com/games




Firefoxలో ఓపెన్ అయిన అన్ని టాబ్‌లూ ఒకేసారి రీలోడ్ చెయ్యబడాలంటే ఒక టాబ్‌పై రైట్ క్లిక్ చేసి Reload All అనేది కొట్టాలి.

# మీవద్ద తప్పనిసరిగా ఉండవలసిన సిడిలు

ఇండియాలో ఇంకెక్కడా లభించనంత విలువైన, అతి అరుదైన, అద్భుతమైన పలకలాది సాఫ్ట్‌వేర్లను, గ్రాఫిక్స్ రంగంలో ఉన్న వారికి పనికొచ్చే కలెక్షన్లని, వివిధ అంశాలపై పూసగుచ్చినట్లు వివరించే ట్యుటోరియల్ సిడిలను 'కంప్యూటర్ ఎరా' విడుదల చేసింది. వీటిపై మీరు వెచ్చించే ప్రతి పైసాకీ పదిరెట్లు సంతృప్తిని అందించేటంత నాణ్యత కలిగిన ఈ సిడిల వివరాలు ఇవి:

| | |
|---|---|
| యుటిలిటీస్ (1) - | రూ. 250 |
| యుటిలిటీస్ (2) - | రూ. 250 |
| సిస్టమ్ టూల్స్ - | రూ. 250 |
| మల్టీమీడియా - | రూ. 250 |
| గోల్డెన్ సాఫ్ట్‌వేర్స్ - | రూ. 250 |
| వండర్‌ఫుల్ ప్రోగ్రామ్స్ - | రూ. 300 |

పై ఆరు సిడిలు కలిపి - రూ. 1,550

ప్రస్తుతం భారీ డిస్కౌంట్ క్రింద సిడిలూ

**ఒకే డివిడిగా రూ. 950కే అందిస్తున్నాము**

**అంటే.. రూ.600 బిగ్ డిస్కౌంట్!!**

దాదాపు 5,000 అరుదైన సాఫ్ట్‌వేర్లని ఫిల్టర్ చేసి ప్రతీ ఒక్క పిసి యూజర్‌కి ఉపయోగపడేలా అద్భుతమైన ఇంకెక్కడా లభించని 1,375 సాఫ్ట్‌వేర్లని ఈ ఆరు సిడిల్లో అందించడం జరిగింది. వీటిని మిస్ అయితే ప్రతీ పిసి యూజర్ అమూల్యమైన పిసి ఎక్స్‌పీరియన్స్‌ని మిస్ అయినట్లే!

| | |
|---|---|
| ఫొటోషాప్ PSD కలెక్షన్ 1 డివిడి (హైక్వాలిటీ) - | రూ. 300 |
| రిజిస్ట్రీ టిప్స్ వీడియో సిడి (4 1/2 గంటల వీడియో తెలుగులో) - | రూ. 300 |
| DTP స్పెషల్ సిడి (3,500 ఇంగ్లీష్ ఫాంట్లు, ఫొటోషాప్ ఫిల్టర్లు, లోగోలు, క్లిప్‌ఆర్ట్‌లు) - | రూ. 250 |
| సెల్‌ఫోన్ సాఫ్ట్‌వేర్ల సిడి Nokia Series 60 1, 2 ఫోన్ల కోసం (6600 వంటివి) - | రూ. 300 |
| కంప్యూటర్ టిప్స్ వీడియో డివిడి - పార్ట్ 1 HD - | రూ. 300 |
| కంప్యూటర్ టిప్స్ వీడియో డివిడి - పార్ట్ 2 HD - | రూ. 300 |
| 500+ పవర్‌పాయింట్ టెంప్లేట్ల సిడి - | రూ. 300 |
| After Effects అద్భుతమైన ప్రాజెక్ట్‌లు డివిడి 1- | రూ. 300 |

**అన్ని డివిడిలు, సిడిలు కలిపి స్పెషల్ ఆఫర్ - 2,400**

మీకు కావలసిన డివిడి/సిడి ధరతో పాటు రూ. 25/- (బ్యాంక్ ఛార్జీల కోసం) కలిపి మీకు దగ్గరలో ఉన్న SBI బ్యాంక్ బ్రాంచ్‌కి వెళ్లి.. Sridhar Rao (Account Number: 30810472378) అనే అకౌంట్‌లో డిపాజిట్ చేసి 9000239948 అనే నెంబర్‌కి కాల్ చేసి చెప్తే మీ అడ్రస్ తీసుకుని ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా డివిడి/సిడిలను డిస్పాచ్ చేస్తాం. లేదా క్రింది అడ్రస్‌కి M.O ద్వారా పంపండి.

N. Sridhar, Flat No: 303, Sai Pavan Nivas, Dayarguda, Kukatpally, Hyderabad - 78.

మనియార్డర్ ఫారంలో మీకు కావలసిన డివిడి, సిడిల పేర్లు, మీ అడ్రస్, మీ ఫోన్ నెంబర్ వివరంగా రాయండి.


FOR SURE SUCCESS READ విజేతకాంపిటీషన్స్




Books Available at all leading book stalls.
Send M.O ₹20 Extra for postal delivery.
Vijeta Competitions, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399




**గూ**గుల్ తప్ప ఇంకేమీ వాడని వారు అప్పుడప్పుడూ మైక్రోసాఫ్ట్ నిర్వహిస్తున్న **www.bing.com** సెర్చ్ ఇంజిన్ వైపూ చూడడం మంచిది. గూగుల్‌కి Bingని చాలా గట్టి పోటీగా భావించవచ్చు. Bing వాడేవారికి పనికొచ్చే కొన్ని టెక్నిక్స్:

## బ్యాక్‌గ్రౌండ్ ఫొటోలు ఇబ్బందిగా ఉంటున్నాయా?

Bing సెర్చ్ ఇంజిన్‌ని వాడేటప్పుడు మనకు రంగురంగుల బ్యాక్‌గ్రౌండ్లు సెర్చ్‌బార్‌కి వెనుక భాగంలో కన్పిస్తుంటాయి కదా. కొంతమంది వీటిని ఇష్టపడితే మరికొంతమంది ఇలాంటి బ్యాక్‌గ్రౌండ్లు అసౌకర్యంగా భావిస్తారు. మీరూ అలా ఇబ్బందికరంగా భావిస్తే **http://www.bing.com/?rb=0** అనే వెబ్‌సైట్ ద్వారా వెదకండి. జస్ట్ bing.com అనే అడ్రస్‌కి /?rb=0 అనే పారామీటర్‌ని చేరిస్తే బ్యాక్‌గ్రౌండ్ ఫొటోలేమీ లేని సెర్చ్ పేజీ వస్తుంది.

## Bing బ్యాక్‌గ్రౌండ్లని డౌన్‌లోడ్ చేసుకోవడానికి




ప్రతీరోజూ bing.com సెర్చ్ ఇంజిన్‌కి బ్యాక్‌గ్రౌండ్లుగా ప్రపంచంలోని 7 ప్రదేశాలకు ప్రాతినిధ్యం వహించేలా 7 కొత్త అందమైన ఫొటోలు దర్శనమిస్తుంటాయి. వాటిని మన కంప్యూటర్లోకి డౌన్‌లోడ్ చేసుకోవడానికి http://bing.codeplex.com/ అనే వెబ్‌సైట్‌లోని Bing Downloader 3.0 అనే టూల్ ఉపయోగపడుతుంది. దీన్ని ప్రతీరోజూ రన్ చేస్తే అది ఓ ఫోల్డర్‌లోకి ఆయా ఫొటోలను డౌన్‌లోడ్ చేసి సేవ్ చేస్తుంది.

## సెర్చ్ ఫలితాలు RSS ఫీడ్‌ల రూపంలో!

**ఇం**టర్నెట్‌లో bing.com సెర్చ్ ఇంజిన్ ద్వారా మనం కీవర్డ్‌ని ఇచ్చి ఏదైనా వెదికినప్పుడు ఆ సెర్చ్ ఫలితాల్ని తర్వాత కూడా అందుబాటులో ఉండే విధంగా rss feeds రూపంలోకి మార్చుకునే అవకాశం ఉంటుంది. దీనికిగాను సెర్చ్ ఫలితాలు వచ్చిన వెంటనే అడ్రస్‌బార్‌లో ప్రస్తుతం కన్పించే అడ్రస్‌కి చివర్న **&format=rss** అని టైప్ చేసి ఎంటర్ కొడితే క్రింది చిత్రంలోని విధంగా RSS Feed వస్తుంది. ఆ ఫీడ్‌ని భద్రపరుచుకోవచ్చు.




## కావలసిన ఫైల్ టైప్‌నీ పేర్కొనవచ్చు




Bing సెర్చ్ ఇంజిన్‌లో మనం నిర్దిష్టమైన ఫైళ్ల కోసం వెదకవచ్చు. ఉదా:కు.. కేవలం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లనే ఫలితాలుగా పొందొచ్చు, లేదా MP3 పాటల్నే వెదికి పట్టుకోవచ్చు. దీనికిగాను సెర్చ్‌బార్‌లో కీవర్డ్‌తో పాటు..

filetype:extension nameని ఇవ్వాలి. ఉదా:కు.. telugu filetype:doc అని పై చిత్రంలో వెదికితే doc ఎక్స్‌టెన్షన్ నేమ్ కలిగిన వివిధ వర్డ్ ఫైళ్లు పై చిత్రంలో ఎలా ఫలితాలుగా వచ్చాయో చూడండి. ఇదే పద్ధతిని ఇతర ఫైల్ టైప్‌లకూ వాడవచ్చు, దాంతో సరైన ఫలితాలు వస్తాయి.

## మొబైల్‌లోనూ అదే తీరు




**మ**నకు పిసిపై ఎంత అద్భుతమైన సదుపాయాలను కల్పిస్తుందో bing.com మొబైల్‌సైట్‌లోనూ అన్ని సదుపాయాలు లభిస్తాయి. మంచి బ్యాక్‌గ్రౌండ్, వివిధ విభాగాలతో అన్ని మోడళ్లకి చెందిన smartphonesలో బింగ్ సైట్‌తో ప్రయోజనముంటుంది.

శాంసంగ్ వంటి మంచి కంపెనీ నుండి ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో Wi-Fi, 3G, GPS, 5 MP కెమెరా వంటి అన్ని సదుపాయాలతో పాటు తెలుగు వెబ్‌సైట్లు చూపిస్తూ, తెలుగులో టైప్ చేసుకోగలిగే వీలుగల ఫోను తక్కువ ధరకే లభిస్తోంది ఇక్కడ చూడండి.. http://goo.gl/HfWOd

## ఆకాష్ టాబ్లెట్ పట్ల అంత క్రేజ్..

**అ**తి చవకగా దొరుకుతోంది కదా అని ఆకాష్ టాబ్లెట్‌ని కొనాలని చాలామంది ఉవ్విళ్లూరుతున్నారు. అయితే ధరకు తగ్గ నాణ్యతే అది కలిగి ఉండడంపై ఎవరూ దృష్టిసారించడం లేదు. ముఖ్యంగా స్క్రీన్ చవకరకానికి కావడం వల్ల టచ్‌స్క్రీన్ సక్రమంగా స్పందించక విసుగు వస్తుంది. అలాగే వేరే ఏ డివైజ్ వేడెక్కనంత వేగంగా ఇది వేడెక్కుతోంది. వేసవికాలంలో మనం ఈ టాబ్లెట్‌ని వాడడం కష్టమే. అంతేకాదు అన్నింటికన్నా పెద్ద లోపం ఆండ్రాయిడ్ మార్కెట్లో లభిస్తున్న లక్షలాది అప్లికేషన్లలో ఏదీ సక్రమంగా దీనిలో ఇన్‌స్టాల్ అవకపోవడం! ఏ అప్లికేషన్ ఇన్‌స్టాల్ అవనప్పుడు ఎందుకు దీన్ని ప్రభుత్వం ప్రమోట్ చేస్తోందో ఆలోచించండి.

## FlipKartలో వాలెట్ అనే సదుపాయం కొత్తగా వచ్చింది

**ఆ**న్‌లైన్ షాపింగ్ సైట్ FlipKart ద్వారా దేశంలోని ఏ ప్రాంతానికైనా కావలసిన వస్తువులను డెబిట్ కార్డ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి సదుపాయాల ద్వారా ఆర్డర్ చేసి తెప్పించుకోవచ్చని తెలిసిందే కదా. తాజాగా ఈ సైట్‌లో Wallet అనే సదుపాయం పొందుపరచబడింది. దీనిలో ముందే మనం 10వేల రూపాయల వరకూ నింపుకుని పెట్టి వాడుకోవచ్చు.

అన్ని అప్లికేషన్లు ఎలా ఓపెన్ చెయ్యబడి ఉన్నాయో అలాగే తిరిగి పొందాలంటే షట్‌డౌన్‌కి బదులు Hibernate ఆప్షన్ వాడండి.

# For Sure Success Read VIJETA COMPETITIONS

## IBPS BOOKS




₹399




₹139




₹399




₹179

₹149

*Books Available at all leading book stalls.*
*Send M.O ₹20 Extra for postal delivery.*

Vijeta Competitions, 2-2-1130/24/1/D/1,
Behind Indian Bank, Shivam Road,
New Nallakunta, Hyderabad-44.

**Ph: 27673494, Cell: 9963293399**

# REGISTRY TIPS

## పాత్‌లు వాటంతట అవే సూచించబడకుండా..

విండోస్ ఎక్స్‌ప్లోరర్ అడ్రస్‌బార్‌లో మనం ఏదైనా ఫోల్డర్, డ్రైవ్‌లోకి వెళ్లడానికి నేరుగా అడ్రస్ టైప్ చేస్తుంటే మనం టైప్ చేసే పదాలను బట్టి గతంలో ఆ పాత్‌లను మనం ఓపెన్ చేసి ఉన్నట్లయితే క్రింది చిత్రంలోని విధంగా అవి




Auto Suggest చేయబడుతూ ఉంటాయి. ఇది మనకు సౌకర్యవంతంగానే ఉన్నప్పటికీ ఒక్కోసారి మన ప్రైవసీకి అవరోధంగా ఉంటుంది. దీన్ని డిసేబుల్ చేసుకోవడానికి Start>Run బాక్స్‌లో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows\CurrentVersion\Explorer అనే కీ మీద మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి.. New Key అనే ఆప్షన్ ద్వారా AutoComplete పేరుతో ఒక కొత్త కీని క్రియేట్‌చేసి ఆ కీలో కుడిచేతి వైపు New>String Value అనే ఆప్షన్ ద్వారా Auto Suggest పేరుతో ఒక కొత్త Stringని టైప్ చేసి దాన్ని డబుల్‌క్లిక్ చేసి Value Data అనే ప్రదేశం వద్ద no అని సెట్ చేస్తే ఇకపై సజెషన్లు ఇవ్వబడవు.

## Control Panelలో కొన్ని అంశాలు కన్పించవద్దా?

Control Panelలో అనేక ముఖ్యమైన సెట్టింగులను చేసుకోవచ్చు. అయితే ఇతరులు పొరబాటున ఎలాంటి మార్పులూ చేయకుండా కొన్ని ఆప్షన్లని




దాచిపెట్టాలంటే HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows\CurrentVersion\Policies\Explorer అనే విభాగంలోకి వెళ్లండి. ఒకవేళ మీ పిసిలో Policies వరకే ఉండి, Explorer లేకపోతే, Policiesపై మౌస్‌తో రైట్ క్లిక్‌చేసి New>Key అనే ఆప్షన్ ద్వారా Explorer అనే కొత్త కీని సృష్టించండి. ఇప్పుడు 2వ స్టెప్‌లో Explorerలో ఉండగా కుడిచేతి వైపు New>DWORD అనే ఆప్షన్ ద్వారా Disallow.Cpl అనే కొత్త DWORDని క్రియేట్ చేసి దానికి 1 అనే విలువను ఇవ్వండి. ఇప్పుడు 3వ స్టెప్‌గా ఎడమచేతి వైపు Explorerపై రైట్‌క్లిక్ చేసి New>Key అనే ఆప్షన్ ద్వారా DisallowCpl అనే మరో ఫోల్డర్‌ని సృష్టించి ఆ ఫోల్డర్‌లో ఇక కావలసిన మార్పులన్నీ చేయాలి. అంటే ఉదా.కు.. ఇంతకుముందు చిత్రంలోని విధంగా Control Panelలో Programs అనే ఆప్షన్‌ని దాచిపెట్టదలుచుకుంటే New>String Value ఆప్షన్ ద్వారా Programs పేరిట కొత్త Stringని సృష్టించి ఆ స్ట్రింగ్‌కి వేల్యూ డేటాగా కూడా Programs అనే దాన్నే ఇస్తే సరిపోతుంది. ఇలా కావలసినవన్నీ దాచిపెట్టుకున్న తర్వాత పిసిని లాగాఫ్ చేసి లాగిన్ అయితే అవి అప్లై అవుతాయి.

## Media Center సెట్టింగులన్నీ ఇక్కడ ఉంటాయి

విండోస్ 7 ఆపరేటింగ్ సిస్టమ్‌లో Windows Media Centerని ఎప్పుడైనా వాడి చూశారా? వీడియోలనూ, ఫొటోలనూ, పాటల్నీ, లైవ్ టివిని ఒకేచోట




యాక్సెస్ చేయడానికి ఉపయోగపడే ప్రోగ్రామ్ మామూలు Windows Media Playerలో కన్నా అద్భుతమైన క్వాలిటీని కూడా అందిస్తుంది. Media Centerకి సంబంధించిన పలు రిజిస్ట్రీ సెట్టింగులను మనం HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows\CurrentVersion\Media Center\Settings\VideoSettings అనే విభాగంలో కుడిచేతి వైపు చూడవచ్చు. వాటిని మన అవసరానికి తగ్గట్టు మార్చుకోనూవచ్చు.

## Norton PC Checkup నమ్మకండి

ఓ మంచి పేరున్న Symantec సంస్థ నుండి Norton PC Checkup వంటి అర్థరహితమైన టూల్ వస్తుందని ఎవరూ ఊహించరు. ఉచితంగా లభించే ఈ టూల్‌ని రన్ చేస్తే మామూలు cookiesని అతి పెద్ద లోపాలుగా భ్రమింపజేస్తూ, అలాగే Eset NOD32 వంటి ఏంటీవైరస్ మన సిస్టమ్‌లో ఉన్నా అస్సలు ఏంటీవైరస్సే లేదని చెప్తూ Norton ఉత్పత్తుల్ని కొనమని సూచిస్తుందీ ప్రోగ్రామ్.




కంప్యూటర్‌ని విప్పదీస్తే ఏం పాడవుతాయో అని లోపలి భాగాలను క్లీన్ చేయకుండా అలాగే వదిలేస్తున్నారా? ఎవరి సాయం లేకుండానే ఎంత సులభంగా కంప్యూటర్లోని వివిధ భాగాలను మీకు మీరే క్లీన్ చేసుకోవచ్చో ఈ లింక్‌లో చూపించాం చూడండి: http://goo.gl/cF4I4

విండోస్‌లో కమాండ్ లైన్ స్క్రిప్టులను రాయడానికి netsh.exe అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది.

## Encryption ఆప్షన్‌ని చేర్చడం ఇలా..

విండోస్ 7 ఆపరేటింగ్ సిస్టమ్ యొక్క కొన్ని వెర్షన్లలో 'ఎన్‌క్రిప్టింగ్ ఫైల్ సిస్టమ్' (EFS) సపోర్ట్




చేయబడుతుందని తెలిసిందే. మనకు కావలసిన డేటాని తక్షణం ఎన్‌క్రిప్ట్ చేసుకోగలిగే విధంగా ఈ ఆప్షన్‌ని ఫైళ్ల యొక్క రైట్‌క్లిక్ context menuలో చేర్చుకోవాలంటే గనుక రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌లోకి వెళ్లి HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows\CurrentVersion\Explorer\Advanced అనే విభాగంలోకి వెళ్లి కుడిచేతి వైపు మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి New>DWORD (32-bit) అనే ఆప్షన్ ద్వారా EncryptContextMenu అనే ఎంట్రీని సృష్టించి దానికి 1 అనే విలువ ఇస్తే సరిపోతుంది.

## PhotoViewer సెట్టింగులన్నీ ఈ ప్రదేశంలో!




విండోస్ 7లో ఒక ప్రదేశంలో ఉన్న ఫొటోలను ఒకదాని తర్వాత ఒకటి slideshow రూపంలో PhotoViewer ద్వారా ప్లే చేసేటప్పుడు మౌస్‌తో రైట్‌క్లిక్ చేస్తే పై చిత్రంలోని విధంగా slideshow వేగాన్నీ, ఇతరత్రా అంశాన్నీ ఎంచుకోవచ్చు కదా! ఆ ఆప్షన్లన్నీ మనకు విండోస్ రిజిస్ట్రీలో HKEY_CURRENT_USER\Software\Microsoft\Windows Photo Viewer\Slideshow అనే విభాగంలో కుడిచేతి వైపు లభిస్తుంటాయి. అందులో కన్పించే వివిధ DWORD విలువలకు సరైన వేల్యూలను ఇవ్వడం ద్వారా మనం ఆ సెట్టింగులను రిజిస్ట్రీ ద్వారానూ మార్చుకోవచ్చు.

మీ సెల్‌ఫోన్‌లో కూడా తెలుగులో టైప్ చేయాలనుకుంటున్నారా? ఫోన్ ద్వారా తెలుగులో మెయిల్స్, ఛాటింగ్ చేయడమెలాగో ఈ వీడియోలో చూసేయండి మరి! లింకు: http://goo.gl/rx3Js

## విండోస్ 7 లాగాన్‌లో మీకు నచ్చిన ఫొటో ఇలా పెట్టండి

విండోస్ 7 వాడేవారు చిన్న టెక్నిక్ ద్వారా తమకు నచ్చిన ఫొటోని విండోస్ ప్రారంభంలో చూపించబడే బ్యాక్‌గ్రౌండ్ బదులుగా వాడుకోవచ్చు. అదెలాగంటే Win+R కొడితే వచ్చే Run డైలాగ్‌బాక్స్‌లో regedit అని టైప్‌చేసి రిజిస్ట్రీ ఎడిటర్ ప్రోగ్రామ్‌ని ఓపెన్ చేసి అందులో HKEY_LOCAL_MACHINE\Software\Microsoft\Windows\CurrentVersion\Authentication\LogonUI\Background అనే విభాగంలోకి వెళ్లి అందులో కుడి




చేతి వైపు కన్పించే OEMBackground అనే ఎంట్రీని డబుల్‌క్లిక్ చేయండి. ఇప్పుడు దాన్ని డబుల్‌క్లిక్ చేసి 0గా ఉన్న విలువని కొత్త పై చిత్రంలోని విధంగా 1గా మార్చండి.

రెండవ చివరి స్టెప్‌గా మీ వద్ద 256KB సైజుకి మించని .jpg ఫైల్ ఫార్మేట్‌కి మాత్రమే చెందిన మీకు నచ్చిన ఫొటోని సిద్ధం చేసుకోండి. మీవద్ద ఫొటోషాప్ ఉంటే దాని ద్వారా ఇలా నచ్చిన ఫొటోని కావలసిన సైజ్ లోపలే వచ్చే విధంగా రీసైజ్ చేసుకోవచ్చు. ఇప్పుడు ఆ ఫొటోని Windows\System32\oobe అనే ఫోల్డర్‌లోకి వెళ్లి అందులో info పేరుతో ఓ కొత్త సబ్‌ఫోల్డర్‌ని సృష్టించి ఆ




సబ్‌ఫోల్డర్‌లోకి ఈ ఫొటోని కాపీ చేసి ఫొటోపేరుని **backgroundDefault** అని పేరు మార్చండి. అంతే logon బ్యాక్‌గ్రౌండ్‌ని మీరు మార్చేసినట్లే. ఇప్పుడు కావాలంటే ఓసారి LogOff చేసి కొత్త బ్యాక్‌గ్రౌండ్ వస్తుందో లేదో పరిశీలించండి. ఫైల్ పేరు, రిజిస్ట్రీ పాత్‌ల విషయంలో మాత్రం ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవడం మంచిది.

ASPI డ్రైవర్లు కరప్ట్ అయితే మన దగ్గర CD, DVD రైటర్లు ఉన్నా అవి విండోస్‌లో చూపించబడవు. వాటిని మళ్లీ వేసుకోవాలి.



# కొత్త ఉత్పత్తులు

## Panasonic Lumix DMC-GX1 కెమెరా

చక్కని డిజైన్‌తో ఫొటోగ్రాఫర్లు తమకు తగ్గట్లు customize చేసుకోవడానికి అనువుగా తయారు చేయబడిన lens కోవకు చెందిన డిజిటల్ కెమెరా




ఇది. 16 MegaPixels రిజల్యూషన్‌తో, Live MOS ఆప్టికల్ సెన్సార్‌తో, 13.0x17.3mm సెన్సార్ పరిమాణాన్ని కలిగిన ఈ కెమెరాలో sports, flower, sunset, objects, architecture, night portrait, baby, food, scenery, pet వంటి వేర్వేరు మోడ్‌ల ద్వారా సందర్భానికి తగ్గట్లు సెట్టింగులు కాన్ఫిగర్ చేయబడి ఉంటాయి. 1/4000 sec గరిష్ట షట్టర్ స్పీడ్ కలిగిన ఈ కెమెరా సెకనుకి 4.2, 2, 20, 3 ఫ్రేమ్‌ల చొప్పున (మనం ఎంచుకునే ఆప్షన్‌ని బట్టి) నిరంతరాయంగా ఫొటోలను తీసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఫొటోల విషయానికి వస్తే 4592x3448 పిక్సెళ్ల గరిష్ట రిజల్యూషన్‌లో Fine JPEG ఫార్మెట్‌లో ఫొటోలను చిత్రీకరించుకోవచ్చు. అలాగే 1920x1080 రిజల్యూషన్‌లో Full HDగా వీడియోలను రికార్డ్ చేసుకోవచ్చు.

## Lenovo IdeaPad V470 లాప్‌టాప్




ఇంటెల్ రెండవ తరానికి చెందిన Core i3 ప్రాసెసర్‌తో (2330M /2.2 GHz), 64-bit Dual Core అమర్చబడి ఉండి, ఇంటెల్ HM65 Express చిప్‌సెట్ మదర్‌బోర్డ్‌తో, 3 MB L3 Cacheతో ఈ లాప్‌టాప్ లభిస్తోంది. అలాగే 4GB RAM అమర్చబడి ఉంటోంది. RAMని గరిష్టంగా 8GB వరకూ అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. DDR 3 SDRAM కోవకు చెందీ, 1333 MHz ఫ్రీక్వెన్సీకి చెందినదీ మెమరీ. 500 GB SATA హార్డ్‌డిస్క్ మనకు స్టోరేజ్ అవసరాలకు పనికొస్తుంది. DVD Writer, 6 in 1 Card Readerలను కలిగిన ఈ లాప్‌టాప్ గరిష్టంగా 1366x768 (WXGA) రిజల్యూషన్‌ని అందించే LED బ్యాక్‌లైట్ కలిగిన 14 అంగుళాల డిస్‌ప్లేని కలిగి ఉంటుంది. ఇంటెల్ HD Graphics 3000 మోడల్‌కి చెందిన డిస్‌ప్లే కార్డ్‌నీ, అద్భుతమైన శబ్దనాణ్యత కలిగిన HD Audio సొల్యూషన్నీ, ఆడియో రికార్డింగ్ కోసం అంతర్గతంగా Micని ఇందులో అమర్చడం జరిగింది. వీడియో ఛాటింగ్, ఇతర అవసరాల కోసం 2 Mega Pixel వెబ్ కెమెరా, Touchpadతో లభించే ఈ లాప్‌టాప్‌కి ఇతర లాప్‌టాప్‌ల మాదిరిగానే మన అవసరాన్ని బట్టి USB కీబోర్డ్‌ని కనెక్ట్ చేసి వాడుకోవచ్చు. Wi-Fi, Bluetooth, USB 2.0 పోర్టులు మూడూ, ఒక eSATA పోర్టూ, HDMI, VGA, LAN పోర్ట్ వంటి వివిధ సదుపాయాలతో లభించే ఈ లాప్‌టాప్‌లో 6-cell Lithium ion బ్యాటరీ అమర్చబడి ఉంటుంది. విండోస్ 7 Home Premium 64-bit ఉచితంగా లభిస్తుంది. ●

కొత్త డిజిటల్ కెమెరా కొనాలనుకుంటున్నారా? ఈ వీడియోలో చెప్పిన వివరాల్ని చూశాకే కొనండి లేదంటే నష్టపోతారు: http://goo.gl/OpO5b


## ‘కంప్యూటర్ టిప్స్ - పార్ట్ 2 డివిడి మిస్ అవకండి!



గత 15 సంవత్సరాలుగా తెలుగులో లక్షలాది మందికి కంప్యూటర్ టెక్నాలజీని సులభ సరళిలో అందిస్తూ వస్తున్న నల్లమోతు శ్రీధర్ పూర్తి హైడెఫినిషన్‌లో ఆటు హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, పిసి ట్రబుల్‌షూటింగ్, లేటెస్ట్ డివైజ్‌లు, ఆప రేటింగ్ సిస్టమ్, అప్లికేషన్ ప్రోగ్రాముల సెట్టింగులు వంటి వాటిపై అద్భుతమైన క్వాలిటీతో విడుదల చేసిన 4 గంటలకు పైగా తెలుగులో వీడియో కలిగిన 'కంప్యూటర్ టిప్స్ - పార్ట్ 2' డివిడిని వెంటనే స్వంతం చేసుకోండి. ఈ వీడియో డివిడి కావలసిన వారు రూ. 300 (డివిడి ధర) మరియు రూ. 25 (బ్యాంక్ ఛార్జీలు) మొత్తం రూ. 325/- మీకు దగ్గరలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా 30810472378 అనే అకౌంట్‌లో డిపాజిట్ చేసి, వెంటనే 9000239948 అనే నెంబర్‌కి ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే మీ అడ్రస్‌కి ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా పంపించే ఏర్పాటు చేస్తాం.


Intel Pentium M (మొబైల్) ప్రాసెసర్లకు పోటీగా AMD సంస్థ రూపొందించిన ప్రాసెసర్ల శ్రేణినే Turion ప్రాసెసర్లంటారు.

# ఉనికి ఇలా పదిలం



ప్రాక్సీ సర్వర్ల ద్వారా మన కంప్యూటర్ యొక్క IP అడ్రస్‌ని దాచిపెట్టి ఇంటర్నెట్‌లో వివిధ వెబ్‌సైట్లని వేరే IPతో ఎలా బ్రౌజ్ చేయవచ్చో గతంలో మన 'కంప్యూటర్ ఎరా' మేగజైన్‌లో వివరంగా తెలుసుకున్నాం. కేవలం ప్రాక్సీ సర్వర్లని మాత్రమే కాకుండా వివిధ VPN (Virtual Private Network) సర్వీసులను కూడా ఈ అవసరానికి వాడుకోవచ్చు. కొన్నింటిని చూద్దాం.

## ఎన్‌క్రిప్షన్‌తో సహా శక్తివంతమైన ప్రోగ్రామ్




మనకు http://proxpn.com/ అనే వెబ్‌సైట్‌లో లభించే proXPN అనే ప్రోగ్రామ్ మనం ఏయే వెబ్‌సైట్లు ఓపెన్ చేస్తున్నామన్నది గమనించే ISPలూ, గూగుల్ వంటి ఇతర సర్వీసుల కన్నుగప్పి మనం నెట్ నుండి కోరిన సమాచారాన్నీ, ఓపెన్ చేసే సైట్లనీ ఎన్‌క్రిప్ట్ చేసి అందిస్తుంది. కేవలం కేబుల్ ఇంటర్నెట్ మాత్రమే కాకుండా DSL (BSNL వంటివి), 3G వంటి అన్ని రకాల ఇంటర్నెట్ సర్వీసులనూ ఇది రక్షించగలుగుతుంది. ఈ సర్వీస్‌ని వాడుకోవడం కోసం మనం ఒక యూజర్‌నేమ్‌ని రిజిస్టర్ చేసుకుని ప్యాకేజ్‌ని ఎంచుకోవాలి. Basic అకౌంట్ స్పీడ్ పరిమితిని కలిగి ఉంటుంది.

## TunnelBear మరో సర్వీస్..

www.tunnelbear.com అనే వెబ్‌సైట్ అటు USలోనూ, ఇటు UKలోనూ ఉన్న VPN సర్వర్లని మనకు అందిస్తుంది. ఇదీ మూడు రకాల ప్యాకేజీల్లో లభిస్తుంది. నెలకు 500 MB వరకూ ఈ ప్రోగ్రామ్ ద్వారా డేటాని బ్రౌజ్ చేసే వారికి ఉచిత అకౌంట్ సరిపోతుంది. అదే అపరిమితంగా సమాచారాన్ని




VPN ద్వారా యాక్సెస్ చేయదలుచుకుంటే మాత్రం నెల/సంవత్సరం వారీ చందాలు తీసుకోవలసి ఉంటుంది. ఈ VPN సాయంతో కేవలం USకి మాత్రమే పరిమితం అయిన Pandora, Spotify, Hulu వంటి సర్వీసులను ప్రపంచవ్యాప్తంగా యాక్సెస్ చేయడానికి వీలు కలుగుతుంది.

## Hotspot Shield నుండే మరో సర్వీస్ కూడా!

గతంలో మన మేగజైన్‌లో HotSpot Shield అనే ప్రోగ్రామ్ గురించి వివరంగా చెప్పుకోవడం జరిగింది. అదే సంస్థ నుండి Expat Shield అనే మరో ఉచిత సర్వీస్ లభిస్తోంది. దీన్ని www.expatshield.com అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు.




మీ కంప్యూటర్లో తక్కువ మెమరీ ఉందా? అయినా ఫర్వాలేదు. దాదాపు ప్రతీ ఒక్కరి వద్దా పెన్ డ్రైవ్ ఉంటోంది కదా.. ఆ పెన్ డ్రైవ్ సాయంతోనూ కంప్యూటర్ వేగంగా పనిచేసే విధంగా మార్చుకోవచ్చని మీకు తెలుసా? అదెలాగో చూడాలంటే ఈలింక్ ఓపెన్ చేయండి: http://goo.gl/Q7ruX

## 500+ అద్భుతమైన పవర్‌పాయింట్ టెంప్లేట్ల సిడి




స్టూడెంట్స్ మొదలుకుని ప్రొఫెషనల్స్ వరకూ వేర్వేరు సందర్భాల్లో PowerPoint ప్రజెంటేషన్లని తయారు చేస్తూనే ఉంటారు. అయితే అందరూ చేసేవి ఒకేలా ఉంటాయి. కారణం.. ఎప్పుడూ ఉండే రొటీన్ టెంప్లేట్లనే వాడడం! మీ ప్రజెంటేషన్లకి మీదైన శైలిని అద్దుకోవడానికి 'కంప్యూటర్ ఎరా' తాజాగా 500లకు పైగా అద్భుతమైన టెంప్లేట్లతో కూడిన సిడిని విడుదల చేసింది. దీని ధర రూ. 300. బ్యాంక్ ఛార్జీలతో కలిపి మొత్తం రూ. 325/-మీకు దగ్గరలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా 30810472378 అనే అకౌంట్‌లో డిపాజిట్ చేసి, 9000239948 అనే నెంబర్‌కి ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే మీ అడ్రస్‌కి పంపిస్తాం.

DRM. (Digital Rights Management) అనే పద్ధతి ద్వారా WMV ఫైళ్లు అందరికీ ప్లే అవకుండా ప్రొటెక్ట్ చెయ్యబడతాయి.

## FOR SURE SUCCESS READ




# 10th స్టడీమేట్

10వ తరగతి విద్యార్థుల మాసపత్రిక

## ఫైనల్ టచ్ స్పెషల్ ప్యాకేజి మీకోసం...

**ఫైనల్ టచ్ స్పెషల్ ప్యాకేజి ప్రత్యేకంగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షల కోసం రూపొందించబడింది.**

1999 మార్చి నుండి 2011 జూన్ వరకు అన్ని సబ్జెక్టుల నుండి అడిగిన పబ్లిక్ పరీక్షల ప్రశ్నలన్నింటికి సబ్జెక్టుల వారీగా, పాఠాల వారీగా సమాధానాలు అందించాం.

ఈ ప్యాకేజీతో జన్మలో Pass కాలేమనుకున్న వారు మంచి మార్కులతో Pass అయిన సందర్భాలు, మంచి మార్కులతో Pass అవుతామనుకున్న వారు State Toppers గా మారిన సందర్భాలు ఎన్నెన్నో ఉన్నాయి. విద్యార్థుల ఆదరణే దీనికి తిరుగులేని సాక్ష్యం.

**ఫైనల్ టచ్ స్పెషల్ ప్యాకేజీ (డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి & మార్చి సంచికలు) కావాలనుకునేవారు 120 రూపాయలు కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి**




# 10th STUDYMATE

The Current Magazine for 10th Class Students

## *FINAL TOUCH*

### *Special Package*

*Final touch special package is designed to face the public Exams.*

***All the previous questions asked in every subject from March 1999 to June 2011 are presented Topic wise with suitable Answers.***

Poor student got pass marks and average students got good marks. The ***FINAL TOUCH SPECIAL PACKAGE*** made good students into state rankers. Its impact on scoring is almost unbelievable. Being a super hit in the previous year, today, there may be heavy demand from the student community. You are advised to reserve your copy now to avail the best possible tool to get maximum results.

***STUDYMATE FINAL TOUCH Special package (December, January, February&March) copies by send amount ₹ 125 M.O to the address mentioned below (or) contact your near by Studymate agent.***

**BANDLA PUBLICATIONS** | **2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-500 044. Phone: 27673494, 27626336 Cell : 9963293399**

M. Ruthvik

# PC HARDWARE

SERIAL

## 3D Accelerator గురించి వివరంగా..

గత సంచికలో 3D Acceleratorల గురించి చెప్పుకున్నాం. సీక్వెన్స్‌ని సృష్టించిన తర్వాత కంప్యూటర్ వివిధ పద్ధతుల ద్వారా ఆ సీక్వెన్స్‌లోని ఇమేజ్‌లలో రంగులను నింపుతుందని చెప్పుకున్నాం. కలర్స్‌ని నింపే ప్రక్రియలో Gourand shading అనే దాని గురించి గత సంచికలో చెప్పుకున్నాం. దీనితోపాటు Texture Mapping అనే మరో పద్ధతి అనుసరించబడుతుంది. ఈ పద్ధతి ఎక్కువ ప్రాసెసర్ సామర్థ్యాన్ని వినియోగించుకున్నప్పటికీ మెరుగైన ఫలితాలను అందించగలుగుతుంది. ఇదెలా పనిచేస్తుందంటే పక్క చిత్రాన్ని గమనించండి. ఈ చిత్రంలోని విధంగా మనం వాడే Maya, 3D Studio Max, Poser వంటి 3D అప్లికేషన్లు తమ లైబ్రరీల్లో చిన్నచిన్న bitmap ఇమేజ్‌ల రూపంలో patterns /texturesని కలిగి ఉంటాయి. మనం మన కంప్యూటర్ యొక్క డెస్క్‌టాప్ వాల్‌పేపర్‌గా ఎలాగైతే bitmapలను అమర్చుకుంటామో అదే విధంగా మనం డిజైన్ చేయబోతున్న 3D ఆకారానికి తగ్గట్లు ఈ pattern/textures ఆ షేప్‌లో నింపబడతాయన్నమాట. అయితే ఒక ఆకారంలో చిన్న చిన్న bitmap ఇమేజ్‌లను tiles రూపంలో నింపేటప్పుడు ఆయా 3D అప్లికేషన్లు ప్రతీ tileకి ప్రత్యేకంగా perspective, shadingలను అప్లై చేయడం ద్వారా 3D ఎఫెక్ట్‌ని వీలైనంత సాజ్యంగా సాధించి పెడుతుంది.





## సన్నివేశానికి తగ్గట్లు ఇతర ఎఫెక్టులూ!

3D సీక్వెన్స్‌లోని ఇమేజ్‌లను సృష్టించడం పూర్తయిన తర్వాత 3D Studio Max, Maya వంటి సాఫ్ట్‌వేర్లలో లైటింగ్ ఎఫెక్టుల ఆధారంగా మంచు, glare, కావలసిన దిశలో shadows, ఇతర ప్రాపర్టీలను కలపడం ద్వారా మనం నిజమైన దృశ్యాన్ని చూస్తున్నామన్న అనుభూతి కలిగే విధంగా 3D యానిమేషన్‌ని సాధిస్తారు. 1990వ దశకం వరకూ అన్ని 3D అప్లికేషన్లూ ఇలాంటి 3D ఎఫెక్టులను సాధించడానికి ఎక్కువ software routinesపై ఆధారపడుతూ ఉండేవి. దీంతో ప్రాసెసర్‌పై విపరీతమైన వత్తిడి పడుతూ ఉండేది. ఇలా 3D దృశ్యాలను రూపొందించే సమయంలో మన కంప్యూటర్ యొక్క డిస్‌ప్లే నాణ్యత తగ్గిపోవడం, అప్పటికే ఓపెన్ చేయబడి ఉన్న ఇతర అప్లికేషన్లు స్పందించకపోవడం వంటి ఇబ్బందులు తలెత్తుతూ ఉంటాయి.




## ఈ భారం అంతా డిస్‌ప్లే కార్డ్‌పై పడేలా..

నో సాఫ్ట్‌వేర్ రొటీన్ల ద్వారా 3D ఎఫెక్టులను సాధించే ప్రక్రియలో ప్రాసెసర్‌పై అదనంగా లోడ్ పడుతూ అన్ని పనులకూ అవాంతరంగా ఉండడం గమనించాక 1996-1997వ సంవత్సరం నుండి మనకు మార్కెట్లో అందుబాటులోకి వచ్చిన display cardలలో ప్రత్యేకంగా గ్రాఫిక్ మెమరీ కలిగి ఉండడంతోపాటు 3D ఇమేజ్‌లను రెండర్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండడం వల్ల కంప్యూటర్లోని ప్రాసెసర్‌పై భారం తగ్గి పరోక్షంగా కంప్యూటర్ పనితీరు మెరుగ్గా ఉంచుకోవడం సాధ్యపడుతోంది. 1996 నుండి చూస్తే ఇప్పటివరకూ 10 తరాల

### ఆన్‌లైన్‌లో లభిస్తున్న పలు OCR సదుపాయాలివి..

ఒక ఫొటోలోనో, scanned documentలో ఉన్న అక్షరాలను మళ్లీ తిరిగి ఎడిట్ చేసుకోగలిగే విధంగా మార్చే OCR (ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్) సాఫ్ట్‌వేర్ల గురించి తెలిసిందే. Abby FineReader వంటి సాఫ్ట్‌వేర్లు పిసిలో వాడుకోవడానికి లభిస్తుండగా, ఆన్‌లైన్‌లో http://free-online-ocr.com, www.i2ocr.com, http://newocr.com, www.free-ocr.com, www.onlineocr.net అనే పలు రకాల ఉచిత OCR సర్వీసులు లభిస్తున్నాయి. వీటిలోకి మన దగ్గర ఉన్న ఫైళ్లని అప్‌లోడ్ చేసి Textని పొందడమే ఆలస్యం.

### బహిరంగ లేఖలు రాయాలా?

ప్రతిపక్షాల వారు అధికార పక్షాన్ని ఎండగడుతూ బహిరంగ లేఖలు రాస్తుంటారు కదా. అలా మీరు ఏ అంశం గురించైనా, ఎవర్ని ఉద్దేశించి అయినా బహిరంగ లేఖల్ని తయారు చేసుకోవడానికి http://myopenletter.in/ అనే వెబ్‌సైట్ పనికొస్తుంది. ఇది ఓ టెక్స్ట్ ఎడిటర్‌లా ఉంటుంది. From, To, Contentలను నింపి లెటర్‌ని సిద్ధం చేసుకుని పంచుకోవచ్చు.

ఏపిల్ మాక్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో తెలుగు అక్షరాలు సరిగ్గా కన్పించడం లేదా? ఈ లింక్‌లో చూపినట్లు చేయండి : http://goo.gl/ppjgO

TTF ఫాంట్లని EOT ఫాంట్లుగా మార్చడానికి కొన్ని కన్వర్టర్లు లభిస్తున్నాయి. వెబ్‌పేజీలో ఎంబెడ్ చెయ్యబడేవి EOT ఫాంట్లు.




Graphics Cardలు అందుబాటులోకి వచ్చాయి. 1996-97 సంవత్సరంలో Open GL, GLIDE apiల ఆధారంగా 3dfx Voodoo వంటి గ్రాఫిక్స్‌కార్డ్ విడుదలైతే 97-98లలో 2D/3D PCI card కోవకు చెందిన ATI Rage, NVIDIA RIVA 128 వంటి గ్రాఫిక్‌కార్డులు విడుదలయ్యాయి. 3వ తరానికి చెంది 1999లో 2D/3D AGP 1x/2x కార్డులు విడుదలయ్యాయి. 99-2000వ సంవత్సరంలో DirectX API ఆధారంగా AGP 4x కార్డ్ విడుదలైంది. NVidia Geforce 256, ATI Radeon మోడళ్లు దీనిలో ఉంటాయి. 2001లో DirectX 8 API ఆధారంగా ప్రోగ్రామబుల్ vertex, pixel shaders వంటి అంశాలతో NVidia GeForce 3, NVidia GeForce 4Ti వంటి 5వ తరానికి చెందిన గ్రాఫిక్‌కార్డులు విడుదలయ్యాయి. 2001-2002 సంవత్సరంలో, DirectX 8.1 API ఆధారంగా ATI Radeon 8500, ATI Radeon 9000 తదితర మోడళ్ల గ్రాఫిక్‌కార్డులు విడుదల అయ్యాయి. 7వ తరానికి చెంది 2002-2003వ సంవత్సరంలో DirectX 9 API, AGP 8x టెక్నాలజీలతో ATI Radeon 9700, NVidia GeForce FX5900 కార్డులు వచ్చాయి. అలాగే 2004-2005 సంవత్సరాల్లో PCI Express కార్డులపై అమర్చుకోగలిగేలా Direct X 9.0c ఆధారంగా విడుదలైన ATI X800, NVidia GeForce 6800 కార్డులను 8వ తరానికి చెందినవిగా చెప్పుకోవచ్చు. 2004-2006 సంవత్సరాల మధ్య PCI Exress x8, x16 స్లాట్లపై అమర్చుకోగలిగే విధంగా Dual-GPU రెండరింగ్‌తో ATI X1900, NVidia GeForce 7800, ATI CrossFire వంటి గ్రాఫిక్‌కార్డులు 9వ తరానికి సంబంధించినవిగా విడుదల చేయబడ్డాయి. 2007 నుండి ఇప్పటివరకూ మనకు అందుబాటులో ఉన్న Direct X 10 ఆధారంగా పనిచేసే Windows Vista, Windows 7 ఆపరేటింగ్ సిస్టమ్‌లలో పనిచేసే NVidia GeForce 8, 9 series, ATI HD 2xxx వంటి గ్రాఫిక్‌కార్డులను 10వ తరం గ్రాఫిక్ కార్డులుగా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం మనకు మార్కెట్లో లభిస్తున్న అన్ని గ్రాఫిక్‌కార్డులూ Dual-Display, TV-Out వంటి సదుపాయాలను అందిస్తున్నాయి. వీటి సహాయంతో మన సిపియుని ఒకేసారి పలు మోనిటర్లకి కనెక్ట్ చేసుకోవచ్చు. అలాగే మోనిటర్‌తో పాటు టివిపై కూడా ఏకకాలంలో దృశ్యాలను చూడవచ్చు. ఎక్కువ గ్రాఫిక్స్ డిజైనింగ్‌పై సమయం వెచ్చించే వారికి, గేమింగ్‌ని ఇష్టపడేవారికి కొద్దిగా ఖరీదు ఎక్కువైనా ఈ శక్తివంతమైన 3D గ్రాఫిక్‌కార్డులు చాలా ఉపయుక్తంగా ఉంటాయి. కొద్దిగా ఖరీదు తక్కువలోనూ 3D గ్రాఫిక్‌కార్డులు దొరుకుతూ ఉంటాయి కానీ అవి తక్కువ మెమరీని కలిగి ఉండడంతోపాటు తక్కువ ఫ్రీక్వెన్సీని, తక్కువ ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. మామూలు 2D అవసరాల వరకూ ఇలా మధ్యస్థాయి గ్రాఫిక్‌కార్డులు సరిపోతాయి కానీ 3D అవసరాలకు అవి అంత సమర్థవంతంగా పనిచేయవు. సో గేమింగ్, 3D క్యారెక్టర్లని సృష్టించడం, రెండరింగ్ వంటి పనులను చేసేవారు కొద్దిగా ఖరీదు ఎక్కువైనా శక్తివంతమైన గ్రాఫిక్‌కార్డులను వాడడమే మంచిది. మన అవసరాలకు డిమాండ్ చేస్తే మనం పెట్టే ఖర్చుకు తగ్గ ఫలితం తప్పకుండా ఉంటుంది. గ్రాఫిక్‌కార్డ్‌పై మరింత సమాచారంతో మళ్లీ వచ్చే సంచికలో కలుద్దాం.





ఎప్పుడూ ఏవో టాబ్లెట్లు వేసుకుంటూ ఉంటాం కదా.. ఏ మెడిసిన్‌ని ఎలా వాడాలో, సైడ్ ఎఫెక్టులు ఎలా ఉంటాయో తెలుసుకోవాలంటే ఇక్కడ చూసేయవచ్చు.. http://goo.gl/Hp6Cg

## మనకు నచ్చిన లింకులు, సమాచారం షేర్ చేయడం

ఇంటర్నెట్‌లో మన దృష్టికి ఎప్పటికప్పుడు విభిన్నమైన సమాచారం వస్తూనే ఉంటుంది. అది ఫోటోలు కావచ్చు, వీడియోలు కావచ్చు, మామూలు text కావచ్చు, లేదా ఆసక్తికరమైన వెబ్‌సైట్లు కావచ్చు. వాటిని మన మిత్రులతో పంచుకోవడానికి http://snip.it/ అనే వెబ్‌సైట్ చాలా ఉపయుక్తంగా ఉంటుంది. ఇందులో మనం పంచుకునే సమాచారం మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇతర సభ్యులు బహిరంగంగా పంచుకున్న అనేక ఆసక్తికరమైన అంశాలనూ చూడవచ్చు.




## ఫిషింగ్ దాడుల నుండి రక్షణ పొందడానికి..

అసలైన వెబ్‌సైట్లలా కన్పిస్తూ మనల్ని మభ్యపెట్టే ఫిషింగ్ దాడుల నుండి రక్షించుకోవాలంటే మెయిల్, బ్యాంకింగ్ వంటి సైట్లలో అడ్రస్‌బార్‌లో https ప్రోటోకాల్ ఉందో లేదో ఖచ్చితంగా నిర్ధారించుకోవాలి. ఉంటేనే కంటిన్యూ అవండి. అలాగే మనం ఓపెన్ చేసిన వెబ్‌సైట్ అడ్రస్‌ని అడ్రస్‌బార్ వైపు కొన్ని క్షణాలు నిశితంగా గమనిస్తే అది అసలైన సైటా, అక్షరాల్లో తేడా ఉందా అన్నది అర్థమవుతుంది.




ఏదైనా ఫైల్‌ని డిలీట్ చేసేటప్పుడు ఇప్పటికే ఏ ప్రోగ్రామ్ దాన్ని వాడుతుందో తెలిపే సదుపాయం Windows 7లో లభిస్తోంది.

గత సంచికలో ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ గురించీ, అందులోని యూజర్ ఇంటర్‌ఫేస్, ఇతరత్రా అప్షన్ల గురించి వివరంగా తెలుసుకున్నాం కదా. దానికి కొనసాగింపుగా ఇది ఆండ్రాయిడ్‌పై, రెండవ చివరి కవర్‌స్టోరీ! సరే అసలు విషయానికి వస్తే.. 'Androidలో గొప్పేముంది?' అని ఎవరైనా అడిగితే సాంకేతికంగా లోతైన విశ్లేషణ చేసి చెప్పడం కన్నా ఒకే ఒక్కమాట చెప్పొచ్చు.. 'లక్షలాది అప్లికేషన్లు ఉన్నాయి, అవి చాలవూ' అని! ఇది పచ్చి నిజం నేను వ్యక్తిగతంగా Symbian, BlackBerry, iOS, Windows Mobile 6.5, Windows Mobile 7, 7.5 Mango, Bada వంటి అన్ని ఆపరేటింగ్ సిస్టమ్‌లు ఉన్న ఫోన్లనూ వాడాను. వట్టి ఆపరేటింగ్ సిస్టమ్ మీదనే ఆధారపడితే కొన్నాళ్లకు మన ఫోనే మనకు బోర్ కొడుతుంది! అంతెందుకు MS Office, Photoshop, Firefox, Flash వంటి సాఫ్ట్‌వేర్లేమీ లేకుండా వట్టి విండోస్‌తో సరిపెట్టుకోమంటే ఒక్క గంటైనా పిసి ముందు మీరు కూర్చోగలరా? మొబైల్ విషయంలోనూ అంతే. ఒక మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్‌కి జీవం పోసేది దాని ద్వారా ఎన్ని పనులు చేసుకోవడానికి అప్లికేషన్లు లభిస్తున్నాయన్న గణాంకాలే. ఆండ్రాయిడ్‌లో లక్షల కొద్దీ అప్లికేషన్లు లభిస్తున్నాయి. వాటిలో శాంపిల్‌గా ఈ ప్రత్యేకవ్యాసంలో కొన్నింటిని, అదీ మన భారతదేశానికి సంబంధించి వాటిని అధికశాతం మీకు పరిచయం చెయ్యడం జరిగింది. సో వివరాల్లోకి వెళదామా?



నల్లమోతు శ్రీధర్

# ఆండ్రాయిడ్ అప్లికేషన్లు



## Scheduled SMSలు, ఆటో రిప్లైలకు..

మీ ఫోన్‌బుక్‌లో ఉన్న ముఖ్యమైన ఫ్రెండ్స్ పుట్టినరోజులకు ప్రతీ ఏటా




ఠంచనుగా వాటంతట అవే మెసేజ్‌లు పంపబడే విధంగా షెడ్యూల్ సెట్ చేసుకోవాలంటే Advance SMS Manager అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్‌లో మనం ప్రతీరోజూ గానీ, ప్రతీ వారం గానీ, నెల గానీ, సంవత్సరం గానీ పంపబడే విధంగా ఒక కాంటాక్ట్‌ని ఎంచుకుని దానికి ఉద్దేశించబడిన మెసేజ్‌ని కంపోజ్ చేసుకుని భద్రపరుచుకోవచ్చు. అలాగే మనం ఏదైనా పనిలో బిజీగా ఉన్నప్పుడు ఫోన్లు, మెసేజ్‌లు వస్తే వాటికి ఆటోమేటిక్‌గా మనం కోరుకున్న SMS పంపబడేలా ఏర్పాటు చేసుకోవచ్చు. మనకు బాగా నచ్చే వ్యక్తుల నుండి వచ్చే SMSలకు ప్రత్యేకమైన SMS Tones వినిపించేలా కూడా అమర్చుకోవచ్చు.

## ఫోటో తీసి ఆ ఫోటోలోనివి వెదకొచ్చు ఇలా..




పక్క చిత్రాన్ని చూడండి.. డిసెంబర్ 2011 'కంప్యూటర్ ఎరా' మేగజైన్ కవర్ పేజీ అది. అందులో Motorola Xoom అనే టాబ్లెట్ ఫోటోని ప్రచురించడం జరిగింది. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్ కోసం రూపొందించబడిన Google Googles అనే ఉచిత అప్లికేషన్ సాయంతో ఆ కవర్ పేజీని ఫోటో తీసినప్పుడు ఆ ఫోటోలో ఉన్న ఆబ్జెక్టులను అది స్కాన్ చేసి తగిన ఫలితాలను గూగుల్ సెర్చ్ ఇంజిన్ నుండి వెదికి పెడుతుంది. మీరు వివిధ కంపెనీల లోగోలను ఈ అప్లికేషన్‌తో స్కాన్ చేయడం ద్వారా ఆయా సంస్థల అధికారిక వెబ్‌సైట్ల వంటి విస్తృతమైన సమాచారాన్ని Google Googles అనే ప్రోగ్రామ్ ద్వారా పొందొచ్చు.

## అద్భుతమైన సదుపాయాలతో WinAmp




WinAmpని పాటలు వినడానికి 1998-2002 సమయంలో ఎక్కువగా వాడేవాడిని. ఇప్పుడు చాలామందికి VLC Player తప్ప WinAmp ఎంత బాగుంటుందో తెలియదనుకోండి. ఇప్పుడు అదే WinAmp ఆండ్రాయిడ్ మార్కెట్లోనూ లభిస్తోంది. మన ఫోన్‌లో ఉన్న పాటల ఆల్బమ్‌లను మంచి క్వాలిటీతో ప్లే చేయడంతోపాటు మన కంప్యూటర్లో WinAmp Media Player ఇన్‌స్టాల్ చేయబడి ఉంటే గనుక పిసిలోని ఫైళ్లని వైర్‌లెస్‌గా మొబైల్‌లో ప్లే చేసుకునే సదుపాయాన్నీ ఇది కల్పిస్తోంది. స్ట్రీమింగ్ ఆడియో urlల ద్వారా ఆన్‌లైన్‌లోని స్ట్రీమింగ్ ఆడియోనీ దీనితో వినవచ్చు.

## SMSల కన్నా శక్తివంతమైన సదుపాయం




మీరు కొన్ని వెబ్‌సైట్లని ఏ కారణం చేతైనా బ్లాక్ చేయాలంటే ఏం చేస్తారు? ఎలా చేయాలో ఇక్కడ చూడొచ్చు: http://goo.gl/pU8yk

## ఎంత వేగంగా?

ఒక అప్లికేషన్‌ని పలుమార్లు రన్ చేయడం ద్వారా అది సగటున ఎంత సమయం రన్ అవడానికి తీసుకుంటోందన్నది తెలుసుకోవడానికి PassMark AppTimer అనే ప్రోగ్రామ్ పనికొస్తుంది. దీన్ని http://goo.gl/xfdZ9 అనే లింక్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని అప్లికేషన్లని టెస్ట్ చేయొచ్చు.




## ప్రపంచంలోని ఏ నెంబర్‌కైనా ఉచితంగా SMSలు పంపడానికి

ఆండ్రాయిడ్, ఐఫోన్, Blackberry, Symbian ఆపరేటింగ్ సిస్టమ్‌ని కలిగిన ఫోన్లతోపాటు సాధారణ Java సపోర్ట్ ఉన్న ఫోన్ల ద్వారానూ ప్రపంచవ్యాప్తంగా ఏ నెంబర్‌కైనా ఉచితంగా SMSలు పంపడానికి www.jaxtrsms.com/download.html అనే లింక్‌లో లభించే Jaxtr SMS అనే ఉచిత మొబైల్ అప్లికేషన్ ఉపయోగపడుతుంది.

ఒక సాఫ్ట్‌వేర్‌లోని PID విలువను విశ్లేషించడం ద్వారా అది OEMనా, రిటైల్ వెర్షనా అన్నది గుర్తించవచ్చు.

టెక్నాలజీ ఇంతగా అభివృద్ధి చెందినా ఇంకా SMSలతో సరిపెట్టుకోవడం వెనుకబాటుతనం కాదా? SMSలకు ప్రత్యామ్నాయంగా Android Marketలో అనేక అప్లికేషన్లు లభిస్తున్నా ప్రపంచవ్యాప్తంగా బాగా పాపులర్ అయిన అప్లికేషన్ **WhatsApp Messenger.** దీన్ని ఇన్‌స్టాల్ చేసుకున్న వెంటనే ఇది మన ఫోన్‌బుక్‌లోని ఎవరెవరు ఈ అప్లికేషన్‌ని వాడుతున్నారో వారి పేర్లు చూపిస్తుంది. ఇక వారితో మనం ఉచితంగా అపరిమితంగా ఛాట్ చేసుకోవచ్చు, మన ఫోన్‌లో ఉన్న వీడియోలనూ, ఫొటోలనూ, voice notesనీ పంపించవచ్చు. సింపుల్‌గా మనకు GPRS, EDGE, Wi-Fi ఇలా ఏదో ఒక ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే సరిపోతుంది. మాటవరుసకి నా కాంటాక్టుల్లోనే అనేకమంది దీన్ని ఇప్పటికే వాడుతున్నారు.

## Google Maps ద్వారా కొత్త ప్రదేశాల్లో రూట్లు ఇట్టే తెలుస్తాయి




మీరు ఏదో పనిమీద ఏ బెంగుళూరో, హైదరాబాదో, చెన్నైనో వెళ్లారనుకుందాం. బస్/ట్రెయిన్ దిగగానే మనం ఎక్కడ ఉన్నామో, మనం వెళ్లాల్సిన చోటికి ఏ రూట్‌లో వెళ్లాలో తెలియకపోతే ఎవరిపై ఆధారపడవలసిన పనిలేదు. మీ ఆండ్రాయిడ్ ఫోన్‌లో సహజంగానే Google Maps ఇన్‌స్టాల్ చేయబడి ఉంటుంది. దాన్ని ఓపెన్‌చేసి GPS ద్వారా ప్రస్తుతం ఉన్న ప్రదేశాన్నీ, వెళ్లాల్సిన ప్రదేశానికి డైరెక్షన్లని పై చిత్రంలోని విధంగా పొందవచ్చు. అలాగే ఈ ప్రోగ్రామ్‌తో దగ్గర్లోని రెస్టారెంట్లు, ATMలూ, కాఫీ షాప్‌లూ, హోటళ్ల వంటి ముఖ్యమైన సమాచారాన్నీ క్షణాల్లో తెలుసుకోవచ్చు. నాకు ఇది చాలాసార్లు పనికొచ్చింది.




## యూట్యూబ్ వీడియోల డౌన్‌లోడింగ్

మీ ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా Youtube వీడియోల్ని డౌన్‌లోడ్ చేసుకోవడానికి కూడా పలు అప్లికేషన్లు ఆండ్రాయిడ్ మార్కెట్లో లభిస్తున్నాయి. వాటిలో **Tube Mate** అనేది చాలా బాగా పనిచేస్తోంది. దీని సాయంతో వీడియోల్ని అటు బ్రౌజర్ ద్వారా గానీ, లేదా ఫోన్‌లోనే ఉన్న Youtube అప్లికేషన్ ద్వారా గానీ ప్లే చేసుకోవచ్చు. బాగా నచ్చిన వీడియోల్ని Download అనే ఆప్షన్ ద్వారా నేరుగా మీ ఫోన్‌లోకే డౌన్‌లోడ్ చేసుకోవడానికీ వీలవుతుంది. ఈ అప్లికేషన్ యొక్క సెట్టింగుల్లో మన నెట్ కనెక్షన్ స్పీడ్‌ని బట్టీ, మన ఫోన్ స్క్రీన్ రిజల్యూషన్‌ని బట్టీ వేర్వేరు రిజల్యూషన్లలో వీడియోల్ని డౌన్‌లోడ్ చేసుకోగలిగేలా ఆప్షన్లు లభిస్తున్నాయి. అలాగే డౌన్‌లోడ్ చేసిన వీడియోల్ని మెమరీకార్డ్‌లో ఏ ఫోల్డర్‌లో సేవ్ చేయాలో కూడా నిర్దేశించవచ్చు.

ఫొటోషాప్ నేర్చుకుంటున్నారా.. బాగా ఫొటోషాప్ వాడుతూ ఉండే వారికి కూడా పెద్దగా తెలియని రెండు చిన్న చిన్న చిట్కాలు ఇక్కడ చూసి నేర్చుకోండి.. http://goo.gl/udwfr

## USB పరికరాలను నియంత్రించుకోవడానికి

మన కంప్యూటర్‌కి ఎప్పటికప్పుడు pen drives, ఎక్స్‌టర్నల్ హార్డ్‌డిస్కులు, printers, scanneers వంటి పలు రకాల USB పరికరాలను కనెక్ట్ చేసుకుంటూ ఉంటాం. మన అవసరం మేరకు వాటిని వాడుకుంటే ఫర్వాలేదు. ఒక్కోసారి మనకు తెలియకుండా ఇతరులు ఆయా USB పరికరాలను మన పిసికి కనెక్ట్ చేసి మన సమాచారాన్ని దొంగిలించవచ్చు, లేదా దుర్వినియోగం చేయవచ్చు. ఇలాంటి ప్రమాదాలను రిజిస్ట్రీలో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఎలా నిరోధించవచ్చో 'కంప్యూటర్‌ఎరా' గత సంచికల్లో చెప్పుకున్నాం. అయితే రిజిస్ట్రీపై పెద్దగా అవగాహన లేనివారు, http://goo.gl/7zUZ3 అనే లింక్‌లో లభించే USB Manager అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకుంటే ఇకపై అది సిస్టమ్ ట్రేలో కన్పించడంతోపాటు రైట్‌క్లిక్ చేస్తే పై చిత్రంలోని విధంగా ఆప్షన్ని అందిస్తుంది. ఆ ఆప్షన్ల ద్వారా వేటిని డిసేబుల్ చేయాలో ఎంచుకోవచ్చు.




## విండోలను స్క్రీన్‌పై ఆటోమేటిక్‌గా అమర్చడం

పలు ప్రోగ్రాములు ఓపెన్ చేయబడి ఉన్న సమయంలో Windowsని ఆటోమేటిక్‌గా గానీ, లేదా నిర్దిష్టమైన నియమాల ప్రకారం గానీ రీసైజ్, అమరికా చేయడానికి http://goo.gl/4RWL4 అనే లింక్‌లో లభించే **Plumb** టూల్ పనికొస్తుంది.




.Net Framework, JRE ఎప్పటికప్పుడు తాజా వెర్షన్లని ఇన్‌స్టాల్ చేసి ఉంచుకోవడం ఉత్తమం. అన్ని అప్లికేషన్లు రన్ అవుతాయి.

## ఎల్లప్పుడూ డిక్షనరీ మన చేతిలోనే..

ఎన్నో తెలియని పదాలు అనునిత్యం మన దృష్టికి వస్తుంటాయి. వాటికి ఉన్న ఫళంగా అర్థాన్ని తెలుసుకోవాలంటే Android Marketలో లభించే




Dictionary.com అనే ఉచిత అప్లికేషన్ ఎంతగానో పనికొస్తుంది. ఈ అప్లికేషన్ 3,75,000 పదాలకు అర్థాన్ని అందిస్తుంది. అలాగే 3 లక్షలకుపైగా synomyms, antonymsని కలిగి ఉంది. పదాల్ని ఎలా పలకాలో స్పెల్లింగ్ సూచనలతోపాటు పై చిత్రంలోని విధంగా స్పీకర్ గుర్తుని వేలితో tap చేస్తే ఆ పదాల్ని ఆడియో రూపంలో పలికి విన్పిస్తుంది కూడా! పదాల పుట్టుకా, రోజువారీ కొత్త పదాల్ని నేర్పే సదుపాయమూ దీనిలో ఉన్నాయి.

## అనుకోకుండా గుర్తొచ్చే విషయాల కోసం..

మీరెప్పుడైనా గమనించారా.. రాత్రిళ్లు మనం నిద్రలోకి జారుకునే సమయంలో అద్భుతమైన ఆలోచనలు వస్తాయి. తెల్లారే అవన్నీ మర్చిపోతాం.




ఇలా టెన్షన్లన్నీ సద్దుమణిగాక చిగురించే ఆలోచనల్ని అప్పటికప్పుడు రాసిపెట్టుకోవడానికి, లేదా కనీసం మన మాటల రూపంలో రికార్డ్ చేసి పెట్టుకోవడానికి, ఏదైనా దృశ్య సంబంధితమైన అంశమైతే ఫొటో తీసి పెట్టుకోవడానికి Android Marketలో లభించే Catch అనే ఉచిత అప్లికేషన్ ఉపయోగపడుతుంది. దీని సాయంతో Reminder Noteలను కూడా తయారు చేసుకోవచ్చు.

## దేశంలోని అన్ని బ్యాంకుల సమాచారం ఒకేచోట




ఈ మధ్య బ్యాంకుల ద్వారా ఆన్‌లైన్ లావాదేవీలు ఎక్కువయ్యాయి. కొన్ని సందర్భాల్లో మనకు అకౌంట్ ఉన్న బ్యాంకుల IFSC, MICR కోడ్‌లు అవసరం అవుతుంటాయి, ఒక్కోసారి బ్రాంచ్ సరైన పేరు వంటివీ కావలసి వస్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని All India Bank Info అనే ఉచిత ఆండ్రాయిడ్ అప్లికేషన్ రూపొందించబడింది. ఈ అప్లికేషన్ దేశవ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకులకు సంబంధించి 78,000 బ్రాంచ్‌లకు సంబంధించిన సమాచారాన్ని ఒకేచోట అందిస్తుంది. బ్రాంచ్‌ల చిరునామాలూ, ఫోన్ నెంబర్లూ సైతం లభిస్తాయి.

## ఫోన్‌లోనే ఉచితంగా లైవ్ టీవి ఛానెళ్లు చూడడానికి

క్రింద నా ఫోన్‌లో చూడండి.. ETV 2 లైవ్ ప్రోగ్రామ్‌ని ఫొటోగా తీయడం జరిగింది. ఇలా ETV 2, ABN, TV5, NTV, Vanita వంటి వివిధ తెలుగు




**మనం ఆస్టరాల్ పెన్ డ్రైవ్‌గా చూసే మన పెన్ డ్రైవ్‌తో కంప్యూటర్‌ని వేగంగా చేసుకోవచ్చని తెలుసా? అదెలాగో ఇక్కడ: http://goo.gl/pWss5**

## ఇమేజ్ ఎడిటర్..

ఫొటో ఎడిటింగ్ కోసం మనం ఫొటోషాప్‌నే వాడాల్సిన పనిలేదు. Art Weaver వంటి ఉచిత అప్లికేషన్లు ఎన్నో ఉన్నాయి. దీన్ని www.artweaver.de అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇందులో Sharpen, Blur, Mosaic, Emboss, text tools, shapes వంటి పలు సదుపాయాలు లభిస్తూ ఉన్నాయి.



## మైక్రోసాఫ్ట్ ముఖ్యమైన ఫాంట్లని ఉబుంటులో పొందడం ఇలా!

విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లో మనకు కన్పించే Arial, Arial Black, Comis Sans, Andale Mono, Courier Nw, Georgia, Impact వంటి ముఖ్యమైన ఫాంట్లని ఉబుంటులో పొందాలంటే టెర్మినల్‌ని ఓపెన్‌చేసి ఇలా చేయండి:

```
sudo apt-get install ttf-mscorefonts-installer
```

ఈ కమాండ్ ఇచ్చాక ఆయా ఫాంట్ల ఇన్‌స్టలేషన్‌కి మన నెట్ కనెక్షన్ స్పీడ్‌ని బట్టి కొంత సమయం పడుతుంది.

**VLC ప్లేయర్‌లో వీడియో ప్లే చేసేటప్పుడు మీ మోనిటర్ సైజుకి తగ్గట్టు Aspect Ratioని మార్చుకుంటే వీడియో సైజ్ బాగుంటుంది.**

హిందీ ఛానెళ్లని ఉచితంగా మన ఆండ్రాయిడ్ ఫోన్‌లో Yupp TV అనే అప్లికేషన్‌ని Android Market నుండి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా చూడవచ్చు. ఈ ఛానెళ్లు ఇంటర్నెట్ నుండి ప్లే అవడం వల్ల Wi-Fi, 3Gలలో ఏదో ఒకటి ఉంటే మేలు. లేదంటే GPRSలో వీడియోలు ఆగుతూ ఆగుతూ ప్లే అవుతుంటాయి. కొన్ని తక్కువ రిజల్యూషన్ ఫోన్లలో ఈ అప్లికేషన్ పనిచేయడం లేదు.

## క్లాసిఫైడ్స్ సమాచారం కోరుకున్న లక్షణాల

చాలామంది ప్లంబర్ల కోసమూ, ఎలక్ట్రీషియన్ల కోసమూ, ట్యూషన్లు, బ్యూటీ పార్లర్ల కోసమూ వివిధ అవసరాలకు క్లాసిఫైడ్స్‌పై ఆధారపడుతూ ఉంటారు. మనం ఎక్కడ ఉన్నా క్లాసిఫైడ్స్ సమాచారం




మనకు సులభంగా అందుబాటులో ఉండేలా JustDial భారతీయ క్లాసిఫైడ్ సర్వీస్‌కి సంబంధించిన మొబైల్ అప్లికేషన్ ఆండ్రాయిడ్ ఫోన్ల కోసం Android Marketలో లభిస్తోంది.

## ప్రొఫెషనల్ క్వాలిటీ తెలుగు టెక్నికల్ వీడియోల కోసం అప్లికేషన్

అన్ని అప్లికేషన్ల గురించి చెప్పుకుంటున్నాం, గానీ ప్రత్యేకించి మన 'కంప్యూటర్ ఎరా' పాఠకులకోసమే తెలుగులోనే మొట్టమొదటిసారిగా 2007 నుండి ప్రొఫెషనల్ క్వాలిటీ వీడియోలు అందిస్తున్న మన




ఛానెల్‌కి సంబంధించిన ఆండ్రాయిడ్ అప్లికేషన్ గురించి చెప్పుకోపోతే ఎలా? మీవద్ద ఆండ్రాయిడ్ ఆధారంగా పనిచేసే ఫోన్ ఉంటే మీ ఫోన్‌లోని ఇంటర్నెట్ బ్రౌజర్‌లో http://goo.gl/DqsA4 అనే అడ్రస్‌ని టైప్ చేస్తే మన తెలుగు టెక్నికల్ వీడియోల ఛానెల్ అప్లికేషన్ .apk ఫైల్ డౌన్‌లోడ్ అవుతుంది. దాన్ని ఇన్‌స్టాల్ చేశాక రన్ చేస్తే పై చిత్రంలోని విధంగా మన ఛానెల్‌లోని అన్ని తెలుగు టెక్నికల్ వీడియోల్ని ఒకదాని తర్వాత ఒకటి ప్లే చేసి చూడవచ్చు. Subscribe బటన్ ద్వారా ఉచితంగా సబ్‌స్క్రైబ్ చేయొచ్చు.

## అప్లికేషన్లు SD కార్డ్‌లోకి మూవ్ చేసుకోవడానికి

కొద్దిగా ఖరీదైన ఫోన్లలో ఆండ్రాయిడ్ తాజా వెర్షన్ ఉంటోంది కానీ ఖరీదు తక్కువ ఫోన్లలో ఆండ్రాయిడ్ 2.1 ఆపరేటింగ్ సిస్టమ్ ఉంటోంది. అటువంటి ఫోన్లలో అప్లికేషన్లని నేరుగా మెమరీకార్డ్‌లో ఇన్

ఒక్కోసారి విండోస్‌లో కొన్ని ఫైల్ పేర్లు బ్లూ కలర్‌లో కనిపిస్తుంటాయి. చాలామంది ఇది వైరస్ అనుకుంటారు. అలా ఎందుకు కనిపిస్తాయో, పరిష్కారమేమిటో ఇక్కడ: http://goo.gl/schR1

## Forward ఆప్షన్‌తో డిస్పోజబుల్ మెయిల్‌కి..

కొన్ని సందర్భాల్లో మన అసలైన మెయిల్‌ని అన్ని చోట్లా ఇవ్వడం ఇబ్బందికరంగా ఉంటుంది. అలాంటప్పుడు తాత్కాలికంగా పనిచేసే డిస్పోజబుల్




మెయిల్ ఐడిని సృష్టించుకోవాలంటే http://trashmail.net అనే వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. ఈ సైట్‌లో ఉచితంగా రిజిస్టర్ చేసుకున్న తర్వాత మనకు కావలసిన పేరుతో ఓ డిస్పోజబుల్ మెయిల్ ఐడిని సృష్టించుకుని, పై చిత్రంలోని విధంగా మన అసలైన మెయిల్ ఐడిని తెలియజేస్తే ఆ డిస్పోజబుల్ ఐడికి వచ్చే మెయిల్ మెసేజ్‌లు తాత్కాలికంగా మన నిజమైన మెయిల్ ఐడికి చేర్చబడేలా ఏర్పాటు చేయబడుతుంది. ఇలా మనం కొత్తగా సృష్టించుకునే డిస్పోజబుల్ మెయిల్ ఐడి ఎన్నాళ్లు వాడుకలో ఉండాలి, ఎన్ని mailsని మన నిజమైన మెయిల్ ఐడికి ఫార్వార్డ్ చేయాలి వంటి సెట్టింగులను ఎంచుకున్న తర్వాత మనం కోరుకున్న పేరుతో తాత్కాలిక మెయిల్ ఐడిని సృష్టించుకోవచ్చు. అలాగే ఈ వెబ్‌సైట్ పలు రకాల డొమైన్ పేర్లతో మెయిల్స్‌ని సృష్టిస్తుంది కూడా!

## Paypal ఇలా ప్రతీ ఒక్కరికీ ఉపయోగమే..

పేపాల్ ద్వారా ప్రపంచంలో ఎవరికైనా చెల్లింపులు జరపవచ్చు. Paypal అకౌంట్‌తో మన దగ్గర ఉన్న క్రెడిట్‌కార్డులను, కొన్ని రకాల డెబిట్‌కార్డులను లింక్ చేయడం ద్వారా.. ఇంటర్నెట్‌లో మనం ఏవైనా సాఫ్ట్‌వేర్లని కొనవలసి వచ్చినప్పుడు లేదా విదేశీ ఆన్‌లైన్ షాపింగ్ సైట్ల నుండి విదేశాల నుండి ఏవైనా వస్తువులను తెప్పించుకోదలుచుకున్నప్పుడు చెల్లింపులు జరపవచ్చు. అలాగే మనం మన బ్యాంక్ అకౌంట్‌ని Paypalతో లింక్ చేయడం ద్వారా విదేశాల నుండి మనం డబ్బు పొందవలసి వచ్చినప్పుడు ఆ విదేశీయులు కేవలం మన మెయిల్ ఐడి తెలియడం ద్వారా Paypalతో మనకు అమౌంట్ పంపడానికి వీలుంటుంది.

లాప్‌టాప్‌లకు కనెక్ట్ చేసుకునే రిట్రాక్టబుల్ మౌస్‌లు కొన్నాళ్లు వాడిన తర్వాత కేబుల్ లాక్ అవక ఇబ్బందిపెడతాయి.

స్టాల్ చేసుకునే అవకాశం లభించదు. అలాంటప్పుడు Android Marketలో APP 2 SD అనే ప్రోగ్రామ్‌ని వెదికి పట్టుకుని ఇన్‌స్టాల్ చేసుకుంటే అది క్రింది చిత్రంలోని విధంగా ప్రస్తుతం మన ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయి ఉన్న అప్లికేషన్లలో




మెమరీకార్డులోకి మూవ్ చేసుకోవడానికి అవకాశం గల అప్లికేషన్ల పేర్లని చూపిస్తుంది. వాటిని ఒకదాని తర్వాత ఒకటి SD కార్డ్‌లోకి తరలించుకోవడం ద్వారా ఫోన్‌లోని ఇంటర్నల్ మెమరీని ఖాళీ చేసుకోవచ్చు.

## ఆరోగ్య సంబంధమైన సమస్త సమాచారం కోసం




ఒక్కోసారి మన నోరు టేస్ట్ మారుతుంది, మరోసారి అకస్మాత్తుగా తలనొప్పి వస్తుంది. ఏ లక్షణం ఎందుకు తలెత్తుతోందో అర్థంకాక సతమతమవుతుంటాం. WebMB అనే ఆండ్రాయిడ్ అప్లికేషన్ మన శరీరంలోని వివిధ భాగాల విషయంలో తలెత్తే సమస్యలకు పరిష్కారాలను సూచించడంతో పాటు లక్షణాలను బట్టి కారణాలను తెలియజేస్తుంది. ఇదే అప్లికేషన్ మనం రోజూ మింగే వివిధ టాబ్లెట్లను ఏ మోతాదుల్లో వాడాలి, సైడ్ ఎఫెక్టుల వంటి వివరాలను సైతం చూపిస్తుంది. ఈ WebMD ప్రాక్టికల్‌గా ఎలా పనిచేస్తుందో మీరు http://goo.gl/Hp6Cg అనే లింకులో వివరంగా చూడవచ్చు.

## అన్ని రకాల ఫైళ్లనీ ఫోన్‌లోకి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

మీరు ఇప్పటికే ఆండ్రాయిడ్ ఫోన్లని వాడుతుంటే గమనించే ఉంటారు,

## ప్రముఖ అప్లికేషన్ల గురించి గతంలోనే సమాచారం

ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌ని కలిగిన ఫోన్లు, టాబ్లెట్లలో పనిచేసే విధంగా Facebook, Twitter, Yahoo Messengeer, Googe+, Skype వంటి ఎన్నో ప్రముఖ సర్వీసులకు సంబంధించిన అప్లికేషన్లు లభిస్తున్నాయి. వీటి గురించి గతంలో మన 'కంప్యూటర్ఎరా' మేగజైన్‌లో వివరంగా తెలుసుకున్నాం. అందువల్లనే వాటిని ఈ ప్రత్యేకవ్యాసంలో మళ్లీ ప్రస్తావించట్లేదు.




కొన్ని మోడల్ ఫోన్లలో .apk, RAR, ZIP, MP3, DOC, XLS వంటి కొన్ని ఎక్స్‌టెన్షన్ పేర్లు కలిగిన ఫైళ్లని ఇంటర్నెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోబోతుంటే Content not support అనే ఎర్రర్ మెసేజ్ కన్పించి డౌన్‌లోడింగ్ ఆగిపోతుంది. ఇలాంటి ఇబ్బందిని అధిగమించడంతోపాటు Gmail అటాచ్‌మెంట్లుగా మన స్నేహితులు పంపిన ఫైళ్లని డౌన్‌లోడ్ చేసుకోవడానికి Download All Files అనే Android Marketలో లభించే అప్లికేషన్ పనికొస్తుంది.

## ఆండ్రాయిడ్ డివైజ్ పనితీరుని మెరుగుపరుచుకోవడం




ఆండ్రాయిడ్ ఫోన్లు/టాబ్లెట్లలో మనం ఓపెన్ చేసిన అప్లికేషన్లని తిరిగి క్లోజ్ చేయడానికి సరైన ఏర్పాటు ఉండదు. దీంతో చాలావరకూ మెమరీ వృధా అవుతూ డివైజ్ పనితీరు నెమ్మదిస్తూ ఉంటుంది. ఈ ఇబ్బందిని తొలగించుకోవడానికి Android Booster అనే ప్రోగ్రామ్ లభిస్తోంది. ఇది అవసరం లేకుండా రన్ అవుతున్న ప్రోగ్రాముల్ని ఒక్క tap తో క్లోజ్ చేస్తుంది, అప్లికేషన్లని real-timeలో పరిశీలిస్తూ వాటికి ఎటువంటి యాక్సెస్ హక్కులు కేటాయించబడింది,

కొన్నిచోట్ల బార్‌కోడ్లు కన్పిస్తుంటాయి కదా, వాటిని మీరూ తయారు చేసుకోవచ్చు, సింపుల్ ప్రోసీజర్ ఇక్కడ: http://goo.gl/ZNLKE

## Gmailలో కొత్త మార్పులు ఎలా తీసుకువస్తారు?

జీమెయిల్ టీమ్ ఎప్పుడూ మెయిల్ స్వరూపంలో మార్పులు తీసుకువస్తూ ఉంటుంది. ప్రధానంగా రెండు రకాలుగా వీటిని యూజర్లకి అందుబాటులోకి తెస్తుంది. 1. Conditional Features 2. Javascript Mods. వీటిలో మొదటిదానికి వస్తే ఒకవేళ Gmail తన మొత్తం యూజర్లలో 10% మందికే కొత్త ఇంటర్‌ఫేస్‌ని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తేవాలనుకుంటే కొన్ని rules ఆధారంగా వారిని నిర్ణయించి వారికి మాత్రమే అందిస్తుంది. అలాగే బయటి ప్రపంచానికి తెలియకుండా లోపలి స్టాఫ్ (Google ఉద్యోగులు) మాత్రమే పరిశీలించేలా కొన్ని మార్పులు ఉంటాయి, కొన్ని మార్పులు బ్రౌజర్‌ని బట్టి అప్లై చేయబడతాయి.




.SIS, .SISX అనేవి Symbian ఆపరేటింగ్ సిస్టమ్‌కి చెందిన ఫోన్లలో ఇన్‌స్టాల్ చెయ్యడానికి ఉద్దేశించబడిన సెటప్ ఫైళ్లు.

అప్లికేషన్లు ఎంత స్పేస్‌ని వినియోగించుకుంటున్నదీ పరిశీలిస్తుంది. అలాగే మన ఫోన్‌లోని ఏయే అప్లికేషన్లు Wi-Fi, GPRS కనెక్షన్లని వాడుకుంటున్నదీ, ఎక్కువ బ్యాటరీని వాడుకుంటున్న అప్లికేషన్ల వివరాలూ చూపిస్తుంది. ఈ ప్రోగ్రామ్‌లో File Manager సదుపాయమూ లభిస్తోంది.

## ఫొటోలకు హంగులు దిద్దడానికి

సెల్‌ఫోన్‌లోని కెమెరాతో మామూలు ఫొటోలు తీస్తే మజా ఏం ఉంటుంది. ఫొటోలకు తమదైన స్టైల్‌ని ఆపాదించాలనుకునే వారి కోసం Pic Say Photo Editor అనే ప్రోగ్రామ్ పనికొస్తుంది. మనం తీసే ఫొటోలకు గానీ, ఫోన్‌లో ఉన్న ఫొటోలకు గానీ color correction చేసుకోవడానికీ, బెలూన్లు, ప్రక్క చిత్రంలోని విధంగా టైటిళ్లు అమర్చుకోవడానికీ ఇది పనికొస్తుంది. అలాగే Effects అనే విభాగంలో Distort, spotlight, market, pixelize, exposure, contrast, temperature, tint, saturation వంటి పలు రకాల ఫొటో ఎఫెక్టులు లభిస్తుంటాయి. పూర్తిగా ఎడిటింగ్ అయిపోయాక మనం ఆ ఫొటోని Export అనే ఆప్షన్ ద్వారా mail అటాచ్‌మెంట్‌గా పంపుకోవచ్చు, Picasa, Facebook వంటి సైట్లలో స్నేహితులతో పంచుకోవచ్చు. లేదా Bluetooth అనే ఆప్షన్ ద్వారా వేరే బ్లూటూత్ ఫోన్‌కి ఎడిట్ చేసిన ఫొటోని ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు. ఈ అప్లికేషన్‌లో Lite, Pro అని రెండు వెర్షన్లు లభిస్తుంటాయి. Lite వెర్షన్‌లో పరిమితమైన ఎఫెక్టులు, ఆప్షన్లు మాత్రమే లభిస్తుంటాయి. అయినప్పటికీ ప్రతీ ఒక్కరి దగ్గరా ఉండాల్సిన ప్రోగ్రామ్ ఇది.




## పాటల్లోని కొంత భాగం..

దాదాపు అందరూ తమకు నచ్చిన MP3 పాటల్ని రింగ్‌టోన్లుగా సెట్ చేసుకుంటున్నారు. అయితే వాస్తవానికి మనకు చాలా పాటల్లోని ఓ మ్యూజిక్ బిట్టో, మరికొంత భాగమో బాగా నచ్చుతుంది కానీ పాట మొదట్లో నచ్చకపోవచ్చు. కానీ ఒక MP3 ఫైల్‌ని రింగ్‌టోన్‌గా సెట్ చేసుకున్నప్పుడు పాట మొదట్లో మాత్రమే వినిపిస్తుంది. అలాగని కంప్యూటర్లో పాటల్ని కట్ చేసుకుని నచ్చిన భాగం వరకూ రింగ్‌టోన్‌గా అమర్చుకునే ఓపిక చాలామందికి ఉండదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని MP3 Cutter అనే ఉచిత ఆండ్రాయిడ్ అప్లికేషన్ రూపొందించబడింది. ఈ ప్రోగ్రామ్ సాయంతో మన ఫోన్‌లో/SD Cardలో ఉన్న పాటల్ని కావలసిన భాగం వరకూ పక్క చిత్రంలోని విధంగా కట్ చేసుకుంటే ఆ భాగం sdcard/media/audio అనే ఫోల్డర్‌లో సేవ్ చేయబడుతుంది. చివరిగా దాన్ని మనం ఫోన్ యొక్క రింగ్‌టోన్‌గా అమర్చుకోవచ్చు.




## మీ యాహూ అకౌంట్‌ని ఇలా రక్షించుకోండి..

జీమెయిల్ వాడేవారు తమ అకౌంట్ హ్యాకర్ల బారిన పడకుండా ఎలా రక్షించుకోవచ్చో ఇప్పటికే **http://goo.gl/h5WDj** అనే లింక్‌లో వివరంగా చూపించడం జరిగింది. ఇదే విధంగా మీ Yahoo మెయిల్, మెసెంజర్ అకౌంట్లు హ్యాకర్ల బారిన పడకుండా రక్షించుకోవాలనుకుంటే మీ Yahoo అకౌంట్‌లోకి లాగిన్ అయి Account Info లోకి వెళ్లి Sign-In and Security అనే విభాగంలో పై చిత్రంలోని విధంగా Set up your second sign-in verification అనే ఆప్షన్‌ని క్లిక్ చేసి తర్వాతి స్క్రీన్‌లో దాన్ని ఎనేబుల్ చేస్తే ఇకపై అనుమానాస్పదంగా ఎవరైనా మన అకౌంట్‌లోకి లాగిన్ అవడానికి ప్రయత్నిస్తే మొబైల్‌కి పంపించబడే వెరిఫికేషన్ కోడ్ ఎంటర్ చేస్తేనే లాగిన్ అయ్యేలా రక్షించబడుతుంది. సో ఆలస్యం చెయ్యకుండా మీ అకౌంట్‌ని ఈ పద్ధతితో కాపాడుకోండి.




## Cabలను బుక్ చేసుకోవడానికి అప్లికేషన్

నగరాల్లో మీటర్లు వేయని ఆటోల్ని నమ్ముకోవడం కన్నా కొద్దిగా ధర ఎక్కువైనా Cabs మేలని భావిస్తున్నారు. మీరు మీ మొబైల్ నుండే మీకు కావలసిన సమయంలో ఎక్కడి నుండి ఎక్కడికి వెళ్లాలో ఎంచుకోవడం ద్వారా Cabని బుక్ చేసుకోవడం కోసం **EasyCabs** అనే ఆండ్రాయిడ్ అప్లికేషన్ Android Marketలో లభిస్తోంది. పలు రకాల cab సర్వీసులను ఈ ప్రోగ్రామ్ ద్వారా నేరుగా బుక్ చేసుకోవచ్చు.




కేవలం ఒక సాధారణ కేబుల్‌తో పలు రకాల సెల్‌ఫోన్లని మన కంప్యూటర్ యొక్క USB పోర్ట్ ద్వారా ఛార్జింగ్ చేసుకోవచ్చుని తెలుసా? ఆ కేబుల్ వివరాలు ఇక్కడ: http://goo.gl/WHst4

Nero వంటి ప్రోగ్రాములు సిస్టమ్‌లోని వీడియో codecలని మార్చి Vistaలోని Dreamscene పనిచేయడం నిలిచిపోవచ్చు.

## HD వాల్‌పేపర్లతో ఫోన్‌ని ముస్తాబు చేయడం




ఖరీదైన ఫోన్లు, స్పష్టంగా కన్పించే రంగులూ అన్నీ ఉండీ ఉపయోగమేముంది.. హై డెఫినిషన్ వాల్‌పేపర్లతో ఫోన్‌ని ముస్తాబు చేసుకోపోతే? చాలామందికి HD wallpapers ప్రత్యేకంగా దొరుకుతాయన్న విషయమే. తెలియుదు. కన్పించిన ఫొటోని దాని క్వాలిటీ గురించి పట్టించుకోకుండా వాల్‌పేపర్‌గా అమర్చుకుంటూ ఉంటారు. అయితే HD Wallpapers ని పొందాలనుకునే వారి కోసం **Wallpapers HD** అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. దీనిలో Best, Good, Abstract, Animals, Beach, Flowers వంటి వేర్వేరు విభాగాల క్రింద వాల్‌పేపర్లని బ్రౌజ్ చేసుకుని ఫోన్‌కి సెట్ చేసుకోవచ్చు.

## ఆఫీస్ డాక్యుమెంట్లని ఓపెన్ చేసుకోవడానికి

మనం కంప్యూటర్ ద్వారా అనేక Word, Excel, Powerpoint, Access, PDF ఫైళ్లని క్రియేట్ చేసుకుంటూ ఉంటాం కదా.. వాటిని ఫోన్‌లో ఓపెన్ చేయడానికి కొన్ని కంపెనీలకు చెందిన ఆండ్రాయిడ్ ఫోన్లలో Office Suiteలు




ఫోన్‌తో పాటే ఇన్‌స్టాల్ చేయబడి లభిస్తుంటాయి. ఒకవేళ మీ ఫోన్‌లో ఎలాంటి ఆఫీస్ సూట్ లేకపోతే **Documents to Go** అనే Office Suiteని ఆండ్రాయిడ్ మార్కెట్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. దీని ఫ్రీ వెర్షన్లో ఫైళ్లని ఓపెన్ మాత్రమే చేసుకోగలం, ఒకవేళ రూ. 791 పెట్టి పెయిడ్ వెర్షన్‌ని కొంటే గనుక ఆఫీస్ ఫైళ్లని నేరుగా ఫోన్‌లోనే సృష్టించుకోవచ్చు కూడా!

## పలు ఆప్షన్లతో కూడిన అలారమ్ అప్లికేషన్

ప్రతీ ఫోన్‌లోనూ డీఫాల్ట్‌గా ఉండే Alarm సదుపాయంలో లేని పలు ఆప్షన్లలో మనకు ఆండ్రాయిడ్ Marketలో **AlarmDroid** అనే ప్రోగ్రామ్




లభిస్తూ ఉంది. ఇందులో ఉండే Flip'n'snooze సదుపాయం ద్వారా ఫోన్‌ని తిప్పడం ద్వారా దాన్ని మళ్లీ snooze మోడ్‌లోకి మార్చడం, ప్రస్తుతం టైమ్ ఎంతయిందీ అన్నది మాట్లాడి విన్పించడంతో పాటు ప్రస్తుత వాతావరణ వివరాల్ని సైతం విన్పించే speaking clock, ఇంటర్నెట్ రేడియో స్టేషన్లని అలారమ్ టోన్‌గా అమర్చుకునే వెసులుబాటూ దీనిలో లభిస్తున్నాయి.

## విజిటింగ్ కార్డులు




ఎవరైనా విజిటింగ్ కార్డులు ఇస్తే మీరేం చేస్తారు; కష్టపడి ఫోన్‌లో New Contactగా First Name, Last Name, Phone Number వంటి ఫీల్డులను నింపుకుంటాం కదా. ఇది చాలా శ్రమతో కూడుకున్న పని. ప్రక్క చిత్రాన్ని చూడండి ఓ బిజినెస్ రిపోర్టర్ మిత్రుని విజిటింగ్ కార్డ్‌ని నేను CamCard అనే ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్ సాయంతో స్కాన్ చేసి అతని పేరు, ఫోన్ నెంబర్ వంటి వివరాలన్నీ వాటం

మీరు C లాంగ్వేజ్ నేర్చుకుంటున్నారా? stdio.h ఫైల్‌ని ఎందుకు వాడుతుంటారో మీకు తెలుసా? ఇక్కడ చూడండి:: http://goo.gl/JNJ9c

## ప్రోగ్రామింగ్ తెలియకుండానే మెసేజ్‌బాక్సులు ఇలా..

విజువల్ బేసిక్, .Net వంటివేమీ తెలియకుండానే ప్రక్క చిత్రంలోని విధంగా మీరూ మీకు నచ్చిన మెసేజ్ బాక్స్‌లను సృష్టించుకోవచ్చు. Notepadని ఓపెన్ చేసి క్రింది మేటర్‌ని టైప్ చేయండి:

**x=msgbox ("yourtexthere",0, "yourtitlehere")** ఇందులో yourtexthere వద్ద మెసేజ్‌బాక్స్‌లో ఏ మెసేజ్ చూపించబడాలో దాన్ని టైప్ చేయాలి. అలాగే yourtitlehere వద్ద ఆ మెసేజ్ బాక్స్‌కి నేను Nallamothu Sridhar అని పేరుపెట్టినట్లు మీరు ఏం పేరు పెట్టుకోవాలో టైప్ చేయాలి. అలాగే 0 అంటే OK బటన్ వస్తుంది. OK, Cancel రెండూ రావాలంటే 0 బదులు 1 ఇవ్వాలి. 2 ఇస్తే Abort, Retry, Ignore బటన్లు కన్పిస్తాయి. పో పై లైన్ టైప్ చేసి File>Save Asలో Save As Typeగా All సెట్ చేసి sridhar.vbs అని సేవ్ చేసి, ఆ ఫైల్‌ని రన్ చేస్తే.. ఇంకేం ప్రక్క చిత్రంలోని విధంగా మెసేజ్‌బాక్స్ వస్తుంది.




ఫొటోషాప్‌లో తక్కువ సైజ్ ఉన్న ఇమేజ్‌ని రిజల్యూషన్ పెంచడానికి ప్రయత్నిస్తే పిక్సెళ్ల మధ్య ఎక్కువ గ్యాప్ వచ్చి పాడవుతుంది.

తట అవే కొత్త కాంటాక్ట్‌గా సేవ్ అయ్యే విధంగా ఏర్పాటు చేస్తున్నాను. ఇప్పుడు మొబైల్ చాలా సౌల భ్యాన్ని తెచ్చింది. CamCard అనే ఆండ్రాయిడ్ సాఫ్ట్‌వేర్ విజిటింగ్ కార్డులను స్కాన్ చేసి మనం కొత్తగా కూడా కష్టపడాల్సిన పనిలేకుండానే అయా కార్డుల్లోని textని గుర్తించి, దానితో అదే కొత్త contactని ఓపెన్ చేసి First Name, Last Name, Phone Number, Address వంటి వివరాల్ని అదే నింపుకుంటుంది. సో మనం ఎవరు విజిటింగ్ కార్డు ఇచ్చినా వారి వివరాలు క్షణాల్లో ఫోన్‌లో సేవ్ చేయొచ్చు.

## ఫొటోల్నీ, వీడియోల్నీ దాచిపెట్టవలసి వస్తే..




**మీ** ఫోన్‌లో ఇతరుల కన్పించకుండా ఏవైనా ముఖ్యమైన వ్యక్తిగతమైన ఫొటోలూ, వీడియోల వంటివి దాచిపెట్టుకోవాలంటే Android Marketలో లభించే **Hide Pics & Vids in Vaulty** అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసుకున్న వెంటనే మనం ఒక పాస్‌వర్డ్ సాయంతో ఇతరులు ఈ అప్లికేషన్‌లోకి ప్రవేశించకుండా రక్షించుకోవచ్చు. ఇదే అప్లికేషన్‌లో మనం Galleryలోని ఫొటోలు, వీడియోల్ని చూస్తూ పై చిత్రంలోని విధంగా ఎడమచేతి వైపు Hide అనే బటన్‌ని ప్రెస్ చేయడం ద్వారా వాటిని దాచిపెట్టుకునే అవకాశముంది. ఒక్కసారి ఈ అప్లికేషన్‌లో ఏవైనా ఫొటోలు, వీడియోలను hide చేస్తే వాటిని ఇక బయట ఏ ఇతర ప్రోగ్రాములతోనూ ఇతరులు ఓపెన్ చేయలేరు.

## చేయాల్సిన పనులు మర్చిపోతున్నారా?




**అ**నునిత్యం మనం ఎన్నో పనుల్ని చేయాల్సి ఉండి కూడా బిజీ జీవితాల వల్ల మర్చిపోతుంటాం. **Any.Do** అనే ఉచిత ఆండ్రాయిడ్ అప్లికేషన్‌ని మన ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకుంటే ఇక ఈ ఇబ్బంది ఉండదు. ఈ ప్రోగ్రామ్ సాయంతో మనం చేయాల్సిన పనుల్ని గుర్తుంచుకోవచ్చు, వాటికి ప్రాధాన్యతలను అమర్చుకోవచ్చు, వివిధ ఫోల్డర్ల వారీగా, తేదీల వారీగా tasksని అమర్చుకోవచ్చు, తప్పనిసరిగా చేయాల్సిన పనుల విషయంలో ఆడియో రిమైండర్లని కూడా సెట్ చేసుకోవచ్చు. అలాగే వివిధ పనులకు సంబంధించిన అదనపు notesని కూడా taskతో పాటే భద్రపరుచుకోవచ్చు. తప్పనిసరిగా అందరివద్దా ఉండాల్సిన అప్లికేషన్.

## torrent ఫైళ్లని డౌన్‌లోడ్ చేసుకోవాలా?

**టొ**రెంట్లు చాలామంది పిసిలో డౌన్‌లోడ్ చేసుకుంటూనే ఉంటారు. ఈ peer to peer టెక్నాలజీ కేవలం పిసిలకు మాత్రమే పరిమితం కాదు. ఆండ్రాయిడ్ ఫోన్లూ, డివైజ్‌లూ వాడుతున్న వారు Android Market నుండి aTorrent అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా తమ డివైజ్‌లలో కూడా నిరభ్యంతరంగా టొరెంట్లని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ప్రోగ్రామ్‌లో టొరెంట్ సెర్చ్ సదుపాయంతోపాటు magnet links సపోర్ట్, బ్రౌజర్ నుండే టొరెంట్లని ఓపెన్ చేసుకోగలగడం, డౌన్‌లోడ్ చేయాల్సిన ఫోల్డర్‌ని ఎంచుకోవడం, పార్లల్ డౌన్‌లోడింగ్, కేవలం Wi-Fi నెట్‌వర్క్‌లో ఉన్నప్పుడే టొరెంట్లని డౌన్‌లోడింగ్‌ని పరిమితం చేయడం వంటి పలు ఆప్షన్లు లభిస్తూ ఉన్నాయి.

> విండోస్‌లో ముఖ్యమైన అప్‌డేట్లతో పాటు మనకు అవసరం లేని అప్‌డేట్లు కూడా చూపించబడుతుంటే వాటిని కన్పించకుండా చేయడం ఇలా: http://goo.gl/aMYYA

## విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు

తెలుగులో మొట్టమొదటిసారిగా 1996లో కంప్యూటర్ సాహిత్యాన్ని ప్రారంభించిన మన కంప్యూటర్ ఎరా తెలుగు పత్రిక సంపాదకులు నల్లమోతు శ్రీధర్ వివిధ ఇంజనీరింగ్, PG కాలేజీలు, కంప్యూటర్ ఇనిస్టిట్యూట్‌ల విద్యార్థులను ఉద్దేశించి రాష్ట్రవ్యాప్తంగా సెమినార్లు నిర్వహించనున్నారు. మీకు ఏదైనా కాలేజ్ ఉన్నా, కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ఉన్నా లేదా మీ ప్రాంతంలో కనీసం 50 మంది సమూహం ఉంటే **9000239948** అనే నెంబర్‌లో నల్లమోతు శ్రీధర్ గారిని సంప్రదించి సెమినార్ వివరాలను తెలుసుకుని మీ కాలేజీలో/ఇనిస్టిట్యూట్‌లో నిర్వహించవచ్చు.

ఐ.టి. రంగంలో భవిష్యత్ ఎలా ఉంటుంది, విద్యార్థులు తమ ఆలోచనావిధానాన్ని ఎలా మలుచుకోవాలి, ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయి, విజయవంతంగా ఐ.టి. రంగంలో నిలదొక్కుకోవడానికి విద్యార్థులు ఆచరించవలసిన గైడ్‌లైన్స్ వంటి పలు అంశాలు ఈ సెమినార్లలో వివరించడం జరుగుతుంది. విద్యార్థులకు దిశానిర్దేశం చేసే వారి ఉజ్వల భవిష్యత్‌కి ఉపయోగపడే ఈ సెమినార్లని మీ విద్యార్థులకు అందించడం ద్వారా వారికి ఇచ్చితంగా మేలు చేసిన వారు అవుతారు.

ఇకపోతే కేవలం విద్యార్థులకు మాత్రమే కాకుండా కంప్యూటర్ అంటే ఏమీ తెలియని బిగినర్స్ కోసమూ అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించాం. మీ మిత్రుల్లో కావచ్చు, మీ ఆఫీస్ సిబ్బంది కావచ్చు.. కనీసం 30 మంది నేర్చుకోవాలన్న తపన ఉన్న వారు ఉంటే సెమినార్లకి సంబంధించిన వివరాల కోసం **9000239948** అనే నెంబర్‌లో సంప్రదించి సద్వినియోగం చేసుకోగలరు.

## రోజూ పాటల ఎంపిక కష్టంగా ఉంటే..

చాలామందికి కంప్యూటర్‌పై పనిచేస్తూ పాటలు వినడం బాగా అలవాటు. ఉదయం కంప్యూటర్ ఆన్ చేసిన వెంటనే విడివిడిగా వివిధ పాటల ఫోల్డర్లని Windows Media Playerలో Add to Playlist ఆప్షన్ ద్వారా కలుపుకుని వింటుంటారు. అవే పాటలు మళ్లీ మరుసటిరోజు వినడానికి అలా విడివిడిగానే ఎంచుకుంటూ ఉంటారు. దీనికన్నా మీకు కావలసిన అన్ని పాటల్నీ ఓ Playlistగా తయారు చేసుకుని సేవ్ చేసుకుంటే ఎంత బాగుంటుంది? ఇలా Playlistగా సేవ్ చేసుకుంటే ఇక సింపుల్‌గా ఆ ఒక్క playlist ఫైల్‌ని క్లిక్ చేస్తే పాటలన్నీ ఒకదాని తర్వాత ఒకటి ప్లే అవుతాయి.

**MySQL Intrusion వంటివి ఏవైనా మన సిస్టమ్‌పై దాడులు జరిపితే మన సిస్టమ్‌లో SQL డేటాబేస్‌లేవీ లేకపోతే ప్రమాదమేమీ లేదు.**

## State Bank లావాదేవీల్ని మొబైల్ నుండే చేయడం




మొబైల్ బ్యాంకింగ్ సదుపాయం కలిగిన వారు SBI అకౌంట్‌ని కలిగి ఉంటే **State Bank Freedom** అనే ఆండ్రాయిడ్ అప్లికేషన్‌ని మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా వేరే అకౌంట్‌కి మన ఖాతాలో నుండి నగదుని బదిలీ చేయడం, Demat అకౌంట్ సేవలు, చెక్‌బుక్, DDల్ని ఇంటికే తెప్పించుకునేలా రిక్వెస్ట్‌లు పంపడం, బిల్లుల చెల్లింపు, మొబైల్ ఫోన్లని రీఛార్జ్ చేసుకోవడం, ఆన్‌లైన్ షాపింగ్ వంటి అన్ని రకాల పనుల్నీ నేరుగా మీ ఆండ్రాయిడ్ ఫోన్ నుండే చేసుకునే వెసులుబాటు లభిస్తోంది. దీన్ని నేను ఉపయోగించడాన్ని పక్క చిత్రంలో మీరు చూడవచ్చు. ఎక్కడ ఉన్నా బ్యాంక్ లావాదేవీలు చేసుకోవచ్చు. ఇదే విధంగా ICICI, HDFC వంటి అన్ని బ్యాంకులకూ ఆండ్రాయిడ్ అప్లికేషన్లు లభిస్తున్నాయి. వాటితో మొబైల్ బ్యాంకింగ్ చేసుకోవచ్చు.

## భారతీయ వార్తాపత్రికలన్నీ ఒకేచోట..

తెలుగు, తమిళ్, హిందీ, ఇంగ్లీష్ వంటి పలు భాషలకు చెందిన వార్తాపత్రికల్లోని ప్రధానమైన అంశాన్ని నేరుగా మొబైల్‌లోనే ఎప్పటికప్పుడు చదువుకోవడానికి వీలుగా Android Marketలో **NewsHunt** అనే అప్లికేషన్ లభిస్తోంది. ఇందులో ఈనాడు, ఆంధ్రజ్యోతి, సాక్షి వంటి పలు తెలుగు పత్రికలూ ఉన్నాయి.




## సినిమా టిక్కెట్లు మొబైల్ ద్వారానే బుకింగ్




సినిమా టిక్కెట్ల కోసం గంటల ముందు నుండి థియేటర్‌లో పడిగాపులు కాసే రోజులు పోయాయి. Easy Movies వంటి వాటి ద్వారా ఫోన్ ద్వారా బుకింగ్‌లు చేసుకుంటున్నా వివిధ కారణాల వల్ల అవీ అసౌకర్యంగా ఉంటున్నాయి. **Book My Show** సర్వీస్ ద్వారా మనం నేరుగా మన సెల్‌ఫోన్‌లోనే నచ్చిన సినిమానీ, థియేటర్‌నీ, సీట్లని ఎంచుకుని పేమెంట్ చేసి టిక్కెట్ రిజర్వ్ చేసుకోవచ్చు. డెబిట్‌కార్డ్, క్రెడిట్‌కార్డ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి అన్ని మార్గాల ద్వారా టిక్కెట్ ధర చెల్లించవచ్చు. కేవలం సినిమాలే కాదు. క్రికెట్ మ్యాచ్‌లూ, నాటకాలు, సంగీత కార్యక్రమాల వంటి వాటికీ మనం ఈ ప్రోగ్రామ్‌తో టిక్కెట్లు రిజర్వ్ చేసుకోవచ్చు.

## SMSలూ, కాల్స్ వివరాలూ మెయిల్‌లోకి..

మనకు ఏ తేదీన ఎవరు కాల్ చేశారు అన్న వివరాలతో పాటు SMSలను సైతం Gmailలోకి పొందడానికి **Backup to Gmail** అనే ఆండ్రాయిడ్ అప్లికేషన్ ఉపయుక్తంగా ఉంటుంది. ప్రయత్నించండి.




46 GB డేటాని ఒక్క డిస్క్‌లో రైట్ చేసుకోగలిగే బ్లూ-రే రైటర్ ఎలా ఉంటుందో చూశారా? ఇక్కడ చూడవచ్చు: http://goo.gl/1bH5e

## Firefox Cache ఎంత వాడుకోవాలి?

తరచూ ఓపెన్ చేసే వెబ్‌సైట్లు మరింత వేగంగా ఓపెన్ అయ్యేలా Firefox, IE, Chrome వంటి అన్ని బ్రౌజర్లూ Offline Cacheని మెయింటైన్ చేస్తుంటాయి. ఇలా Cacheని భద్రపరుచుకోవడం కోసం Firefox మన హార్డ్‌డిస్క్‌లో ఎంత మొత్తంలో స్టోరేజ్‌ని వాడుకోవాలన్నది ఆటోమేటిక్‌గా సెట్ చేయబడుతుంది. దానికి మీరు ఓ పరిమితిని విధించాలంటే Tools>Options>Network అనే విభాగంలోకి వెళ్లి Override automatic cache management వద్ద టిక్ పెట్టి Limit cache to దగ్గర మీకు కావలసిన విలువను ఎంచుకోవలసి ఉంటుంది. దాంతో పరిమితం అయిపోతుంది.




External USB హార్డ్‌డిస్క్‌లు, పెన్ డ్రైవ్‌లను My Computer ఓపెన్ అయి ఉండగా, అవి సరిగా stop చెయ్యకుండా తొలగించకండి.

## For Sure Success Read విజేతకాంపిటీషన్స్

# APPSC BOOKS

## ENGLISH MEDIUM




₹299




₹429




₹269




₹299




₹169




₹469

***Books Available at all leading book stalls.***

***Send M.O ₹20 Extra for postal delivery.***

**Vijeta Competitions, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399**

# డిజిటల్ లైఫ్ స్టైల్

ప్రతీ వ్యక్తికీ ఈర్ష్యాసూయలు ఉంటాయి. ఏ మానవమాత్రుడూ వాటికి అతీతం కాదు. వాటి కారణాల్ని విశ్లేషించుకుని అర్థరహితమైన అయా ఏమో షన్లని చల్లార్చుకోపోతే అవి మనల్ని ప్రశాంతంగా ఉండనివ్వవు. అ ప్రశాంతత కరువయ్యే చాలా



మంది పై చిత్రంలోని విధంగా ఇంటర్నెట్‌లో ముసుగు మనుషులుగా మిగిలి పోతున్నారు. ఎవరైనా నాలుగు మంచి మాటలు ఇంటర్నెట్‌లో ఎక్కడైనారాస్తే తమలోని అభద్రతాభావం ఆ మంచిని సహించలేక, ముసుగు ధరించుకుని అనానిమస్‌గా తిక్క కామెంట్లు రాస్తే తప్ప స్థిమితపడని బలహీననైజాలు. మన్మోహన్‌సింగ్ అన్నా కోపమే, అన్నా హజారే అన్నా కోపమే, పక్కింటి అంకుల్ అన్నా కోపమే, చివరకు ఇలాంటివి రాసే నల్లమోతు శ్రీధర్ అన్నా కోపమే.. ఆలాగని నేరుగా తమ ద్వేషాన్ని వ్యక్తపరిచే ధైర్యమూ ఉండక అజ్ఞాతంగా గడపడం ఎంతటి దిగజారుడుతనం? నా పేరు చెప్పానని ఏదో నాకు ఇబ్బంది ఏర్పడిందని అపార్థం చేసుకోకండి.. మాటవరుసకి నా పేరు చెప్పాను :)

సరే అసలు విషయానికి వస్తే అనాలోచితంగా మనం వాడే ఒక్క మాట చాలు ఎదుటివ్యక్తి మనస్సుని ఎంతగానో గాయం చేయడానికి! నావరకూ ఇలాంటి ఎన్నో గాయాల్ని చవిచూశాను, రాటుదేలిపోయాననుకోండి. కానీ ఆ బాధ ఎంత ఘోరంగా ఉంటుందో ఎప్పుడైనా ఆలోచించారా? ఇంటర్నెట్‌లో ఎందరో తమ స్వంత అభిప్రాయాలూ, భావాలూ, అనుభవాలూ పంచుకుంటూ ఉంటారు. అవి నచ్చకపోతే వెబ్ పేజీ క్లోజ్ చేసి మన పని మనం చూసుకోవాలి లేదా మనకు భిన్నమైన అభిప్రాయాలు ఉంటే ఎదుటి వ్యక్తిని నొప్పించకుండా వాటిని వ్యక్తపరచడానికి ప్రయత్నించాలి. అంతేగానీ అనామకుల్లా ముసుగు ధరించుకుని నోటికి వచ్చినట్లు తిట్టేస్తే, బూతులు ప్రయోగిస్తే చవకబారు సంస్కారాన్ని ప్రదర్శించుకున్నట్లు కాదా? ఇంటర్నెట్‌లో ఎక్కడ చూసినా ఇలాంటి కామెంట్లు దర్శనమిస్తూనే ఉంటాయి. వాటిని చదువుతుంటే మనిషిగా ఎంత దిగజారిపోతున్నామో అర్థమవుతుంది. తమ పిల్లల్లో ఇలాంటి ముసుగు వ్యక్తులు ఉన్నారన్న విషయం చాలామంది తల్లిదండ్రులకు తెలీదు. సందర్భం వచ్చింది కాబట్టి గతంలో జరిగిన ఓ సంఘటన చెప్తాను. 2008 సమయంలో మన 'కంప్యూటర్ ఎరా' ఛాట్ సర్వీస్ నిర్వహించేటప్పుడు జ్వాలానరసింహం అని ఓ వ్యక్తి రకరకాల పేర్లతో అకౌంట్ రిజిష్టర్ చేసుకుని మన సైట్‌లోకి వచ్చి ఒక్కోసారి బుద్ధిగా, అతి వినయం ప్రదర్శించేవాడు, ఒక్కోసారి మారు పేర్లతో ఛాట్ విండోలో ఉన్న మిగతా సభ్యుల్ని ఇష్టమొచ్చినట్లు తిడుతూ మె సేజీలు టైప్ చేసి వెళ్లేవాడు. IP Logs, నా దగ్గర ఉన్న రిజిస్టర్డ్ సభ్యుల వి రాల ఆధారంగా అతనికి నేరుగా ఫోన్ చేసి.. విషయం ఆరా తీస్తే, సరదాగా అలా టైప్ చేస్తున్నానని, తప్పయిపోయిందనీ ఏడుస్తూ panicగా మాట్లాడడం మొదలుపెట్టాడు. సరే మీ నాన్న వాళ్లకి ఫోన్ ఇవ్వు అని నేను అడిగితే పేరెంట్స్ ఊళ్లో ఉన్నారట, తను కంప్యూటర్ నేర్చుకుంటున్నానని టౌన్‌కి వచ్చి ఓ ఇంటర్నెట్ సెంటర్‌లో టైమ్‌పాస్ చేస్తూ ఇలాంటి పనులు చేస్తున్నాడని తెలిసింది. ఆ ఇంటర్నెట్ సెంటర్ ఓనర్‌కి ఫోన్ ఇవ్వమని అడిగి ఆ సెంటర్ అతనితో మాట్లాడాను. ఆ నెట్ సెంటర్ ఓనర్ ఒకటే అన్నాడు.. 'ఈ కుర్రాడు రోజూ వస్తుంటాడు సర్, ఎందుకు వస్తాడో, ఏం చేస్తాడో తెలియదు' అంటు చెప్తే ఎవర్ని తప్పుపట్టాలో నాకు అర్థం కాలేదు.

ఏదో పల్లెటూళ్లో ఉన్న అతని తల్లిదండ్రులకు ఆ కుర్రాడు టౌన్‌కి వచ్చి ఏం ఉద్ధరిస్తున్నాడో తెలీదు. సరే వాళ్లు చదువుకోని వాళ్లు అనుకుందాం. చ దువుకుని పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్న సిటీ పేరెంట్స్ కనీసం తమ పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తున్నారా? వాళ్లల్లో దాగున్న ముసుగు మనుషుల వారి వ్యక్తిత్వాన్ని ఎంత కుంగదీస్తున్నారో ఎప్పుడైనా ఆలోచించారా? అసలు సాటి మనిషిని ఎంత గౌరవించాలి, సాటి మనిషి అభిప్రాయానికి ఎంత విలువ ఇవ్వాలి అన్న కొద్దిపాటి నైతిక విలువలనైనా తల్లిదండ్రులు పిల్లలకి నేర్పుతున్నారా? మంచి మాటలు రుచించకపోతే, ఎవరైనా మంచి పనులు చేస్తుంటే అవి రుచించకపోతే, ఎదుటి వ్యక్తి ఏదైనా చిన్నదో పెద్దదో విజయం సాధిస్తే హర్షించకపోతే.. వీటన్నింటినీ జీర్ణించుకోలేక తమ చేతకానితనంతో ఇతరులపై బురదని జల్లడానికి పూనుకుంటే అది ఎంత పెద్ద మానసిక రుగ్మతన్నది గ్రహించకపోతే ఎలా? ఇలాంటి ముసుగు వ్యక్తి మీలోనూ, లేదా మీ కుటుంబంలో ఉంటే ఆ లక్షణాల్ని వీలైనంత త్వరగా గుర్తించి ప్రవర్తన సరిచేసుకోవడమో, లేదా మీ వల్ల కాకుంటే మానసిక నిపుణుల చేత కౌన్సిలింగ్ తీసుకోవడమో చేయకుండా ఇదే వ్యక్తులు ముమ్ముందు తమనైనా గాయపర చుకుంటారు లేదా ప్రపంచాన్నయినా గాయపరుస్తూ మరింత ఉన్మాదులుగా మారతారు. ఆలోచించండి.

- నల్లమోతు శ్రీధర్,

## Clipboard Manager సదుపాయాలతో పాటు మరిన్ని అదనపు ప్రయోజనాలతో..

విండోస్ Clipboardలో ఒకసారికి ఒక సమాచారం మాత్రమే భద్రపరచబడుతుందని తెలిసిందే. ఈ పరిమితిని దృష్టిలో పెట్టుకునే Clipma వంటి అనేక Clipboard Manager సాఫ్ట్‌వేర్లు వాడుకలోకి వచ్చాయి. మనం Ctrl+C ద్వారా కాపీ చేసుకునే సమాచారం మొత్తాన్నీ వేర్వేరు itemsగా ఇవి సేవ్ చేస్తుంటాయి. తాజాగా Clipboard Saver అనే మరో సాఫ్ట్‌వేర్ దొరుకుతోంది. దీన్ని www.sttmedia.com/clipboardsaver అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ప్రోగ్రామ్ Search and Replace, Image Cut; Crop వంటి అదనపు సదుపాయాల్ని సైతం అందిస్తోంది. ప్రయత్నించండి

హై క్వాలిటీ తెలుగు టెక్నికల్ వీడియోలతో తెలుగు కంప్యూటర్ సాహిత్యపు ఆద్యుడు నల్లమోతు శ్రీధర్‌చే నిర్వహించబడుతున్న యూట్యూబ్ ఛానెల్‌కి ఉచితంగా సబ్‌స్క్రైబ్ చేసి తాజా వీడియోలు పొందండి. ఇప్పటికి 1365 మందికి పైగా సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. ఆలస్యమెందుకు ఇక? క్రింది సైట్‌ని ఓపెన్ చేసి Subscribe బటన్‌ని క్లిక్ చేసి.. ఇ-మెయిల్ అలర్ట్‌లు పంపబడేలా సెట్ చేసుకోండి.. లేటెస్ట్ టెక్నాలజీ ఇక మీ మెయిల్‌కే వస్తుంది..

http://youtube.com/nallamothu

# Q & A

మీ డౌట్స్ పంపించవలసిన అడ్రస్

**ANY DOUBTS PLEASE**

303, Sai Pavan Nivas, Daieerguda, Kukatpalli, Hyd.

సమయాభావం వల్ల ఫోన్/మెయిల్ ద్వారా డౌట్లు క్లారిఫై చేయలేము. ఫోన్‌చేసి వత్తిడిపెడితే నెంబర్ బ్లాక్‌లిస్ట్ అవుతుంది.

## పెన్‌డ్రైవ్‌కి రీసైకిల్‌బిన్ కావాలంటే ఎలా?

'ఎటూ Recycle Bin ఉంటుంది కదా' అన్న నమ్మకంతో నా పెన్‌డ్రైవ్‌లో 3GB వరకూ ఫైళ్లని డిలీట్ చేశాను. తీరా వెనక్కి తెద్దామని చూస్తే ఆ ఫైళ్ళు Recycle Binలోనూ కన్పించడం లేదు. పర్మినెంట్‌గా డిలీట్ అవకుండా పెన్‌డ్రైవ్‌లకు Recycle Bin వాడుకోవాలంటే ఎలా? - **వరుణ్, జగిత్యాల**




- విండోస్‌లో ఉండే Recycle Bin కేవలం పిసికి కనెక్ట్ చేయబడి ఉన్న హార్డ్‌డిస్కుల వరకే పనిచేస్తుంది. మీరు http://goo.gl/TmNiU అనే లింక్ నుండి **iBin** అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని దాన్ని మీ పెన్‌డ్రైవ్‌లోకి కాపీచేసి రన్ చేయండి. ఇకపై అది పెన్‌డ్రైవ్‌ని గుచ్చినప్పుడల్లా మనం ఆ డ్రైవ్ నుండి డిలీట్ చేసే డేటాని పరిశీలిస్తూ అది పర్మినెంట్‌గా డిలీట్ చేయబడకుండా మన పెన్‌డ్రైవ్‌లోనే ఓ ప్రత్యేకమైన ఫోల్డర్‌లో భద్రపరచబడేలా చేస్తుంది.

## PDF చేస్తే వర్డ్ ఫైల్ సైజ్ పెరిగిపోతోంది..

నేను Office 2010 వెర్షన్‌ని వాడుతున్నాను. Textతోపాటు ఇమేజ్‌లను కూడా కలిగిన డాక్యుమెంట్లని తయారు చేసుకుంటూ ఉంటాను. .docx ఎక్స్‌టెన్షన్‌తో వర్డ్ ఫైల్లుగా ఉండగా ఫైల్ సైజ్ తక్కువగా ఉంటున్నప్పటికీ గానీ, File>Save As ద్వారా PDF ఫైల్‌గా కన్వర్ట్ చేసుకుంటే మాత్రం ఫైల్ సైజ్ పెరిగిపోతోంది. ఎందుకిలా జరుగుతోంది? - **సుబ్బారావు, నైరా**




- మీరు Word 2010లో అంతర్గతంగా ఉండే PDF సదుపాయం ద్వారా మీరు కన్వర్ట్ చేసే డాక్యుమెంట్లలోని ఇమేజ్‌లను bitmap/png ఫార్మేట్లలోకి మార్చి PDF ఫైల్‌లో పొందుపరుస్తుంది. దాంతో ఆ ఇమేజ్‌లు ఎంత స్థలం ఆక్రమిస్తాయో అంత మేర PDF ఫైల్ యొక్క సైజ్ పెరుగుతుంది. మీకు తక్కువ PDF ఫైల్‌సైజ్ కావాలంటే doPDF అనే ఉచిత సాఫ్ట్‌వేర్‌ని ఇన్‌స్టాల్ చేసుకుని Wordలో File>Print ద్వారా ప్రింట్ ఇచ్చేటప్పుడు Printerగా doPDFని ఎంచుకుని Small File Size అనే ఆప్షన్‌ని టిక్ పెట్టి కన్వర్ట్ చేసుకుంటే సరి.




## వెబ్ సర్వీసులకు బ్రౌజర్ వాడవలసిందేనా?

మా కంప్యూటర్లో నేను సిస్టమ్ మీద ఉన్నంతసేపూ Gmail ఓపెన్‌చేసి పెడతాను. అయితే దీనికోసం Firefox బ్రౌజర్‌ని ఓపెన్ చేసి పెట్టవలసి వస్తోంది. Gmailని ఒక మామూలు అప్లికేషన్‌లా desktop నుండి రన్ చేసుకునే అవకాశం ఏదైనా ఉంటే తెలుపగలరు. - **ప్రశాంత్, రాజమండ్రి**

- మీరు www.pokki.com అనే వెబ్‌సైట్ నుండి Pokki అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని Start బటన్ పక్కన క్రింది చిత్రంలోని విధంగా వచ్చినవన్నీ




## USB డివైజ్‌లు ఎప్పుడు కనెక్ట్ చేశారు?

మన కంప్యూటర్‌కి Pen Drives, Reliance NetConnect వంటి డేటాకార్డులూ, Bluetooth వంటివీ ఎప్పుడెప్పుడు కనెక్ట్ చేశాం, ఏ USB పోర్ట్‌కి గుచ్చాం, అలా గుచ్చిన డివైజ్‌లను ఎప్పుడు తొలగించాం వంటి వివరాలను ప్రక్క చిత్రంలోని విధంగా వివరంగా నోట్ చేసుకోవాలంటే http://goo.gl/rVW2u అనే లింక్ నుండి USB LogView అనే చిన్న ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని రన్ చేస్తే అది బ్యాక్‌గ్రౌండ్‌లో వివరాలను గమనిస్తూ నోట్ చేస్తుంటుంది.




మీ ఫోన్ దొంగిలించబడిందా? సరిగ్గా అది ఏ ప్రదేశంలో ఉందో ఇలా తెలుసుకోవచ్చు, ఫొటోలూ తీయవచ్చు: http://goo.gl/FQpYq

**Dumprep.exe అనేది విండోస్‌లో తలెత్తే సిస్టమ్ సమస్యలను రిపోర్ట్ చేసే లాగింగ్ ప్రోగ్రామ్. ఇది చాలా ముఖ్యమైనది.**

డు అందులో నుండి Gmail అనే ఐకాన్‌ని క్లిక్ చేస్తే అది డౌన్‌లోడ్ అయి ఇన్‌స్టాల్ అవుతుంది. ఇకపై మీరు ఎలాంటి బ్రౌజర్ ఓపెన్ చేయకుండానే నేరుగా మీరు కోరుకున్నట్లు Gmailని మీ డెస్క్‌టాప్ నుండే వాడుకోవచ్చు. Facebook వంటి ఇతర అప్లికేషన్లూ దీనిలో లభిస్తాయి.

## Expired Cookies అంటే ఏమిటి?

మన 'కంప్యూటర్ ఎరా' మేగజైన్ ద్వారానే కుకీలంటే ఏమిటో వివరంగా తెలుసుకున్నాను. అయితే expired cookies ద్వారా ప్రమాదం అని తెలిసింది. Expired cookies అంటే ఏమిటో, ప్రమాదాలు ఏమిటో దయచేసి వివరంగా తెలుపగలరు.

- ప్రతిభ, నిజామాబాద్

- మనం Gmail, Yahoo Mail వంటి అనేక వెబ్‌సైట్లలోకి లాగిన్ అయినప్పుడు మన యూజర్ నేమ్, సెషన్ ఐడి వంటి వివరాలతో పాటు మనం నెట్‌ని బ్రౌజ్ చేసుకుంటూ వెళ్లేటప్పుడు ఎలాంటి సైట్లని




బ్రౌజ్ చేస్తున్నామన్నది Google, Yahoo వంటి అనేక సైట్ల యొక్క tracking cookies మన కంప్యూటర్లో అలాగే నిల్వ ఉండి గమనిస్తుంటాయి. వాటివల్ల మనకు పెద్ద ప్రమాదం లేదనుకోండి. అయితే ప్రతీ cookieకీ కొంత కాలపరిమితి ఉంటుంది. అది కొన్ని సెకండ్లు మొదలుకుని కొన్ని వెబ్‌సైట్ల కుకీలు సంవత్సరాల తరబడి అలాగే ఉండొచ్చు. కుకీలు ఎంతకాలం ఉంటాయన్న విషయంలోనూ మనకెలాంటి ఇబ్బందీ ఉండదు. అవి ఎంతకాలం activeగా ఉన్నా మనకు హానీనే. అయితే కాలపరిమితి ముగిసిన తర్వాత cookies మిగిలి ఉంటే వాటిని expired cookiesగా పరిగణిస్తారు. అవి cookie stealers వంటి ప్రోగ్రాములకు మన వ్యక్తిగతమైన అభిరుచులను అందించవచ్చు. సో expired cookiesని ఎప్పటికప్పుడు తొలగించుకోవడం మంచిది. CCleaner వంటి ప్రోగ్రాములతో వాటిని తీసేయొచ్చు లేదా http://goo.gl/PdMaf అనే లింక్‌లో లభించే **Expired Cookies Cleaner** అనే ప్రత్యేకమైన ప్రోగ్రామ్‌నీ వాడొచ్చు.

## Win 7 తీసేసి XP వేసుకోవాలనుకుంటున్నాను..

నా లాప్‌టాప్‌తో పాటు Windows 7 వచ్చింది. అయితే వివిధ కారణాల వల్ల నేను దాన్ని తీసేసి XP వేసుకోవాలనుకుంటున్నాను. నా Windows 7 లైసెన్స్ అలాగే ఉంటుందా?

- ఫణికుమార్, విజయవాడ

- మీకు లాప్‌టాప్‌తో పాటు వచ్చిన విండోస్ 7 OEM వెర్షన్ కేవలం మీరు ఆ లాప్‌టాప్‌ని కొన్న స్థితిలో వాడినంత కాలమే అమల్లో ఉంటుంది. మీరు అనుకున్నట్లు ఫార్మేట్‌చేసి Win XP వేసుకుని తర్వాత ఎప్పుడైనా తిరిగి Win 7 వేసుకుందామంటే మీకు ఉచితంగా వచ్చిన లైసెన్స్ పనిచేయదు. సో ఖరీదైన Win 7 లైసెన్స్‌ని పోగొట్టుకోకండి. ●




ఇప్పటికీ వైరస్ వచ్చినప్పుడు ఫార్మేట్ చేసి విండోస్‌ని ఇన్‌స్టాల్ చేయడం ఎలాగో మీకు తెలియదా? ఇతరులపై ఆధారపడే బదులు 10 నిమిషాల్లో నేర్చుకోండి ఇక్కడ.. http://goo.gl/IBBrQ

## Gmail కోసం అనేక Gadgets సిద్ధంగా..




అన్ని పనుల్నీ Gmail ద్వారానే చక్కదిద్దుకోగలిగే విధంగా పలువురు డెవలపర్లు Google కోసం అనేక Gadgetsని అభివృద్ధి చేశారు. వాటిని నేరుగా మనం Gmailలో ఉండగానే వాడుకోవచ్చు. దీనివల్ల ఉపయోగం ఏమిటి అనుకుంటున్నారా? పైన చూడండి నేను Gmailలోనే Facebookని వాడుతూ ఉన్నాను. ఇలా మెయిల్‌లో ఉండగానే పలు పనుల్ని చక్కదిద్దుకోవచ్చు. ఈ సదుపాయాన్ని పొందడం కోసం ముందుగా మనం Gmailలో ఉండగా Account Settingsలోకి వెళ్లి Labs అనే విభాగంలో Add any gadget by URL అనే ఆప్షన్‌ని ఎనేబుల్ చేసి Save Changes క్లిక్ చేశాక ఇప్పుడు Gadgets అనే విభాగంలోకి వెళ్లి Add a gadget by its url అనే బాక్స్‌లో మనం Gmailలో వాడుకోదలుచుకున్న Gadget లింకుని పేర్కొనాలి. మీకు http://goo.gl/s0C1R అనే లింక్‌లో అనేక Gadgets లభిస్తూ ఉంటాయి, చూడండి.

## Windows Defender Offline ద్వారా స్కానింగ్

విండోస్‌లో ఉండగా తొలగిపోని మొండిరకం రూట్‌కిట్‌లు, ఇతరత్రా వైరస్‌లను తొలగించడం కోసం మైక్రోసాఫ్ట్ సంస్థ Windows Defender Offline పేరిట బూటబుల్ స్కానింగ్ సాఫ్ట్‌వేర్‌ని విడుదల చేసింది. 32-bit వెర్షన్ వాడేవారు http://go.microsoft.com/fwlink/?LinkID=234123 అనే సైట్ నుండీ, 64-bit వెర్షన్ వాడేవారు http://go.microsoft.com/fwlink/?LinkID=234124 అనే లింక్ నుండీ ఈ ఉచిత ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఒక ఖాళీ సిడి/డివిడి/పెన్‌డ్రైవ్‌ని బూటబుల్‌గా సృష్టించుకుని దానితో బూట్‌చేసి కంప్యూటర్‌ని స్కాన్ చేయవలసి ఉంటుంది.

LZW, RLE అనేవి వివిధ ఇమేజ్ కంప్రెషన్ పద్ధతులు. ఇమేజ్‌లో నాణ్యత లోపించకుండా కంప్రెస్ చెయ్యడానికి వీటిని వాడతారు.

**విజేతకాంపిటీషన్స్**

# మీ కెరీర్ సూపర్ సక్సెస్‌కి విజేత

# *Spoken English*
## Series




Rs.119




Rs.129




Rs.59




Rs.59




Rs.59




Rs.69




Rs.129




Rs.69




Rs.69




Rs.79




Rs.79




Rs.89




Rs.99

పోస్టులో పొందగోరేవారు పుస్తకం రేటుతో అదనంగా రూ.15 ఎం.ఓ. చేయండి.


Vijeta Competitions, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44.

Ph: 27673494,
Cell: 9963293399

# Photoshop

## Maskనీ, ఇమేజ్‌నీ మార్చి మార్చి చూడడం

ఫొటోషాప్‌లో మనకు కావలసిన సెలెక్షన్లని mask channelsగా సేవ్ చేసుకోవడం ఎలాగో ఇప్పటివరకూ తెలుసుకున్నాం. ఫొటోషాప్‌లో ఏ mask chann




ల్‌నైనా ఫొటోతో పాటే చూసే అవకాశముంది. దీనికిగాను పై చిత్రంలోని విధంగా Channels Paletteలోకి వెళితే మీకు పైన red, green, blue వంటి అన్ని ఛానెల్ పేర్లకీ ముందు eye ball గుర్తు కన్పిస్తోంది కదా. అది కన్పిస్తోందంటే ఆ సంబంధిత ఛానెళ్లు ప్రస్తుతం ఇమేజ్‌లో చూపించబడుతున్నాయన్న మాట. ఆ చివర్న నేను కొంత సెలెక్షన్ కోసం సృష్టించుకున్న sridhar అనే mask channel కూడా కన్పిస్తూనే ఉంది కదా? ఆ mask channel ఎదురుగా కూడా టిక్ పెట్టిన వెంటనే క్రింది చిత్రంలోని విధంగా కేవలం సెలెక్షన్




వరకూ మామూలుగా కన్పిస్తూ ఇమేజ్‌లోని ఇతర భాగం మొత్తం translucent color coating రూపంలో కన్పిస్తుంటుంది. Channels Paletteలో mask యాక్టివ్‌గా ఉన్నప్పుడు కీబోర్డ్‌పై ఉండే tild (~) కీని ప్రెస్ చేయడం ద్వారా కేవలం మాస్క్‌ని మాత్రమే చూసే విధంగానూ లేదా maskతోపాటు పూర్తి ఇమేజ్ చూడగలిగే విధంగానూ మారుతూ ఉండవచ్చు. ఈ ~ కీని ప్రెస్ చేయడమనే షార్ట్‌కట్ గురించి చాలా తక్కువ మందికే తెలుసు. మనకు Channels Palette ఓపెన్ అయి ఉన్నా లేకపోయినా ఈ షార్ట్‌కట్ పనిచేస్తుంది కాబట్టి దీన్ని గుర్తుపెట్టుకోవడం మంచిది.




## రెండు Mask Channels ఉన్నప్పుడు ఎలా?




మనం ఇమేజ్‌లోని రెండు వేర్వేరు భాగాలను సెలెక్ట్ చేసుకుని వాటిని Save Selection ఆప్షన్ ద్వారా mask channelsగా సేవ్ చేసుకున్నప్పుడు ఆ రెండు ఛానెళ్లూ పై చిత్రంలోని విధంగా Channels Paletteలో కన్పిస్తుంటాయి. రెండు ఛానెళ్లనూ ఒకేసారి ఎంచుకోవడం కోసం మొదట ఒకదాన్ని మామూలుగా క్లిక్ చేసి రెండవ channelకి క్లిక్ చేయడానికి ముందు కీబోర్డ్‌పై Shift కీని ప్రెస్ చేసి పట్టుకుంటే సరిపోతుంది. దీంతో పై విధంగా రెండూ సెలెక్టవుతాయి.

## తక్కువ స్పేస్‌తో తంటాలా?

'సి' డ్రైవ్‌లో స్పేస్ తగ్గిపోతూ, ఏం చేయాలో తోచక తంటాలు పడేవారు ఎందరో! అలాంటి వారు కొద్దిగా రిస్క్‌తో కూడుకున్నదే అయినా http://goo.gl/MNjqm అనే లింక్‌లో లభించే Junction Master అనే ప్రోగ్రామ్‌ని ఉపయోగించి వివిధ ఫోల్డర్లలోని సమాచారాన్ని వేరే డ్రైవ్‌లోకి మార్చి వర్చ్యువల్‌గా C డ్రైవ్‌లోనే ఆ ఫోల్డర్ ఉందన్న భ్రమని కలిగించేలా ఆపరేటింగ్ సిస్టమ్‌ని నమ్మించవచ్చు.




మీ ఇంటర్నెట్ కనెక్షన్‌ని రెండు కంప్యూటర్లు, ల్యాప్‌టాప్, మొబైల్‌లకూ షేర్ చేయాలా అదెలాగో ఇక్కడ చూడండి: http://goo.gl/2aNwC

**తక్కువ కెపాసిటీ కలిగిన డిస్‌ప్లే చిప్ మీ సిస్టమ్‌లో ఉంటే మరీ ఎక్కువ స్క్రీన్ రిజల్యూషన్ సెట్ చేస్తే ఫ్లిక్కరింగ్ ఏర్పడుతుంది.**

## Color, Opacityలను మార్చడం కోసం..




Channels Palette ద్వారా ఇమేజ్‌లు పలు mask channels ఉన్నప్పుడు ప్రతీ mask channel యొక్క కలర్, ఒపాసిటీలను వేర్వేరుగా మార్చుకోవచ్చు. దానికిగాను Channels Paletteలో ఆ mask channel పై డబుల్‌క్లిక్ చేస్తే పై చిత్రంలోని విధంగా Channels Options అనే బాక్స్ వస్తుంది. డీఫాల్ట్‌గా ఫొటోలో మనం mask channelగా ఎంచుకున్న ప్రదేశం 50% ఎరుపు రంగులో కన్పిస్తుంటుంది. మరి ఆ ఎరుపు కళ్లకు ఇబ్బందికరంగా ఉంటే Opacity వద్ద దాని పర్సంటేజ్‌ని తగ్గించుకోవచ్చు. అలాగే ఆ కలర్ Masked భాగాల్లో చూపించబడాలా, Selected Areasలో చూపించబడాలా అన్నది కూడా సెట్ చేసుకోవచ్చు.

## Mask ప్రొఫెషనల్ అవసరాలకు ఎలా పనికొస్తుందో చూద్దాం..

గత కొన్ని సంచికల్లో ఫొటోషాప్‌లో మాస్క్‌లను సృష్టించడం గురించి తెలుసుకున్నాం. ప్రతీ విషయం సులభంగా అర్థం కావడం కోసం ఏ భాగానికాభాగం ప్రత్యేకంగా చర్చించుకోవడం జరిగింది. ప్రొఫెషనల్ ఫొటో ఎడిటింగ్ అవసరాలకు masking చాలా ఉపయుక్తంగా ఉంటుంది. Masking యొక్క ప్రయోజనాన్ని ప్రాక్టికల్‌గా వివరించడం కోసం నేను ప్రక్క చిత్రంలోని పార్వతీమెల్టన్ ఫొటోని ఉదా.గా తీసుకుని ఆ ఫొటోలోని తల వెంట్రుకల వంటి భాగాలు సైతం పర్‌ఫెక్ట్‌గా ఎంపిక చేయబడేలా maskingని ఎలా వాడాలో చూద్దాం. మీరు గమనించే ఉంటారు.. ఫొటోషాప్‌లో Magnetic lasso, Magic Wand వంటి సెలెక్షన్ టూల్స్ సహాయంతో తల వెంట్రుకల వంటి వాటిని ఎంపిక చేసుకోవడం చాలా కష్టమైన విషయం. ఎంత జాగ్రత్తగా సెలెక్ట్ చేయడానికి ప్రయత్నించినా విఫలం అవుతూనే ఉంటాం. ఇమేజ్‌లోని వేర్వేరు Channelsలో ఏ కలర్ ఛానెల్ maskingకి సరైనదో ముందుగా నిర్ధారించుకోవాలి. సహజంగా వెంట్రుకల అంచుల వద్ద ఎక్కువ మొత్తంలో contrast కన్పిస్తుంటుంది కాబట్టి, ఛానెల్‌ని ఎంచుకున్న తర్వాత దాన్ని కాపీ చేసి Image>Adjust>Levels అనే ఆప్షన్ ద్వారా ఆ ఛానెల్ యొక్క కాంట్రాస్ట్ స్థాయిని పెంచుకోవలసి ఉంటుంది. Masking గురించి కేవలం చదివినంత మాత్రాన అర్థం కాదు. ప్రాక్టికల్‌గా మీరు ఒక ఇమేజ్‌ని తీసుకుని మేగజైన్‌లో రాస్తూ ఉన్న అంశాలను మీరు స్వయంగా ప్రాక్టీస్ చేస్తూ పోతే ఫలితాలను నేరుగా మీరు చూడవచ్చు. సో నేను పై చిత్రాన్ని ఉదాహరణగా తీసుకుని స్టెప్-బై-స్టెప్ వివరిస్తాను. Step 1: Channels Paletteలో Red, Green, Blue వంటి వేర్వేరు ఛానెల్లని ఆన్, ఆఫ్ చేస్తూ పరిశీలిస్తే తల వెంట్రుకల యొక్క కాంట్రాస్ట్‌ని ఎక్కువ ఏ ఛానెల్ కలిగి ఉందో అర్థమవుతుంది. మరింత సమాచారంతో వచ్చేసారి కలుద్దాం. ●



ఫొటోషాప్‌లో రెండు ఫొటోలను మిక్స్ చేయడం ఇక్కడ చూడండి.. http://goo.gl/EP4GJ

## మీ ఫోన్‌లో బ్యాలెన్స్ లేదా? ఎయిర్‌టెల్ కొత్త ఫీచర్

ఒక్కోసారి మన ఫోన్‌లో అనుకోకుండా బ్యాలెన్స్ అయిపోతుంది. సరిగ్గా అప్పుడే తెలిసిన వారికి అర్జెంటుగా ఫోన్ చేయవలసిన అవసరమూ ఏర్పడుతుంది. కానీ కనీసం రింగ్ కూడా వెళ్లదు. అలాంటి అత్యవసర సందర్భాల్లో.. అవతలి వారినే మనకు కాల్ చేయమని ఓ మెసేజ్ అయినా పంపించగలిగితే ఎంత బాగుణ్ణు? సరిగ్గా ఇదే ఏర్పాటుని Airtel సంస్థ చేసింది. Call Me Back SMS Alert పేరిట పిలవబడే ఈ సదుపాయం ద్వారా ఒక నెలలో గరిష్టంగా ఇలా అత్యవసర సందర్భాల్లో 5 Call me Back మెసేజ్‌లు పంపించుకోవచ్చు. ఇలా అత్యవసర సందర్భాల్లో Call Me Back SMSలు పంపించడానికి *141# అనే నెంబర్‌కి డయల్ చేయవలసి ఉంటుంది. వెంటనే క్రింది




చిత్రంలోని విధంగా ఆప్షన్లు వస్తాయి. వీటిలో 4అని Replyగా ఇవ్వడం ద్వారా దీన్ని పొందొచ్చు.

## ఒక కాంటాక్ట్ గురించి పూర్తి సమాచారం ఇలా..

జీమెయిల్ Contactsలో మనకు స్నేహితులుగా ఉన్నవారి వివరాలు http://goo.gl/L4HAQ అనే లింక్‌లో Raapportive అనే గూగుల్ క్రోమ్ అప్లికేషన్‌ని ఇన్‌స్టాల్ చేసుకోవడం ద్వారా పూర్తిగా చూసే అవకాశం కలుగుతోంది. ఈ అప్లికేషన్‌ని ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత మనం Gmailలో ఏదైనా కాంటాక్ట్‌ని ఎంచుకున్న వెంటనే ఆ వ్యక్తి పేరు, అతని ట్విట్టర్ అకౌంట్, Facebook, Linkedin, MySpace వంటి వివిధ సోషల్ నెట్‌వర్కింగ్ అకౌంట్ల వివరాలతో పాటు వారి నుండి మనకు చివరిసారి వచ్చిన మెయిల్‌కి వెళ్లడానికి లింకు కూడా చూపించబడుతుంది.

'కంప్యూటర్ ఎరా' ఇటీవలనే చూశారా.. 1996లో యావత్ తెలుగు చరిత్రలోనే మొట్టమొదటిసారి కంప్యూటర్ సాహిత్యాన్ని ప్రారంభించిన శ్రీ నల్లమోతు శ్రీధర్ సంపాదకత్వంలో 2001 నుండి విడుదల అవుతున్న కంప్యూటర్ ఎరా'ని ప్రతీ నెలా తెప్పించుకోవాలంటే 040-27673494 అనే నెంబర్‌లో సర్క్యులేషన్ ఆఫీస్ వారిని సంప్రదించండి. పాత సంచికల వివరాలూ ఆ నెంబర్‌లో తెలియజేస్తారు.

# మీ వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేసే మా పుస్తకాలు PERSONALITY DEVELOPMENT SERIES

**విజేత కాంపిటీషన్స్**

పోస్టులో పొందగోరువారు పుస్తకం రేటుతోపాటు రూ.20/- అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.

2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-500 044. Phone: 27673494, 27626336 Cell : 9963293399

పర్సనాలిటీ డెవలప్‌మెంట్ Rs.119/-

నాయకత్వ నైపుణ్యం LEADERSHIP Rs.139/-

మెమొరి ఇంప్రూవ్‌మెంట్ Rs.79/-

గ్రేట్ కొటేషన్స్ Rs. 59/-

బెస్ట్ కొటేషన్స్ Rs. 59/-

Rs. 49/-

సీక్రెట్స్ ఆఫ్ సక్సెస్ Rs. 119/-

ఆలోచించడం ఎలా? Rs.79/-

మీరెలా సంతోషంగా ఉండాలి Rs. 59/-

టెన్షన్ ఫ్రీ టెక్నిక్స్ Tension Free Techniques Rs.79/-

మైండ్ పవర్ MIND POWER Rs. 119/-

Rs. 79/-

A JOURNEY TOWARDS PERFECTION Rs. 39/-

మూడు మెట్లు Rs. 39/-

పాఠశాల వ్యాసాలు School Essays Rs. 69/-

వెస్టర్న్ ఫిలాసఫీ Rs. 139/-

ఇండియన్ ఫిలాసఫీ Rs.139/-

Rs. 79/-

Rs. 199/-

## కంప్యూటర్ల గురించి సమస్తం

కంప్యూటర్ ఎరా లో లభ్యం

మాసపత్రిక రూ.20/-

చందా వివరాలు

# CELL COLUMN

## Nokia Lumia 800 విండోస్ మొబైల్ ఫోన్




సుదీర్ఘకాలం పాతబడిపోయిన Symbian ఆపరేటింగ్ సిస్టమ్‌కే పరిమితమైపోయి తన అస్థిత్వాన్ని కోల్పోయే స్థితికి చేరుకున్న Nokia సంస్థ ఎట్టకేలకు కళ్లుతెరిచి Microsoftతో జతకట్టి Microsoft Windows Phone 7.5 Mango ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పనిచేసేలా విడుదల చేసిన ఫోన్ Nokia Lumia 800. ఆకర్షణీయమైన డిజైన్‌తో లభిస్తున్న ఈ ఫోన్ 116.5x61.2x12.1 mm మందంలో, 142 గ్రాముల బరువుతో ఉంటుందిది. 3.7 అంగుళాల AMOLED స్క్రీన్ మనకు 480x800 pixels రిజల్యూషన్‌ని అందిస్తుంది. గీతలు పడని విధంగా మన్నిక గల 'గొరిల్లా గ్లాస్' స్క్రీన్, Nokia Clear Type Display, Multi Touchలను సపోర్ట్ చేసే ఈ ఫోన్ 8 MP కెమెరాతో లభిస్తోంది. అంటే గరిష్ఠంగా 3264x2448 pixels రిజల్యూషన్‌తో ఫొటోలు తీసుకోవచ్చు. 30fps స్పీడ్‌తో 720p HD వీడియో రికార్డింగ్‌ని, auto-focus, రెండు LEDలతో కూడిన ఫ్లాష్, Wi-Fi, GPRS, Java సపోర్ట్, బ్లూటూత్, USB కనెక్టివిటీ వంటి సదుపాయాలతో లభిస్తున్న ఈ ఫోన్‌లో 16GB స్టోరేజ్ కెపాసిటీ లభిస్తోంది. 512 MB RAM అమర్చబడి ఉంటోంది. భారతీయ మార్కెట్లో ఈ ఫోన్ రూ. 29,999లకు అమ్మబడుతోంది.

## Symbian ఫోన్ల కోసం Dropbox అప్లికేషన్

ముఖ్యమైన ఫైళ్లని ఇంటర్నెట్‌లో భద్రపరుచుకోవడానికి తగ్గట్లుగా Dropbox అనే సర్వీస్ ఉచితంగా 2GB స్టోరేజ్‌ని కల్పిస్తున్న విషయం తెలిసిందే. మీరు ఇప్పటికే www.dropbox.com సైట్‌లో రిజిస్టర్ చేసుకుని ఉచిత స్పేస్‌లో మీ ఫైళ్లని భద్రపరుచుకుని ఉన్నట్లయితే, అలా ఆన్‌లైన్‌లో మన Dropbox అకౌంట్‌లో ఉన్న ఫైళ్లని మన ఫోన్ ద్వారా యాక్సెస్ చేసుకోవడానికీ, అలాగే మన ఫోన్‌లోని ఏవైనా ముఖ్యమైన ఫైళ్లు, ఫొటోలని ఆన్‌లైన్‌లో మన Dropbox




అకౌంట్‌లోకి upload చేసుకోవడానికి Symbian ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పనిచేస్తున్న Nokia ఫోన్ల కోసం http://store.ovi.com/content/54851 అనే లింక్‌లో Nokia OVI Storeలో NDrop అనే ఫ్రీ ప్రోగ్రామ్ లభిస్తోంది.

## SMSలకు ఆటోమేటిక్‌గా రిప్లైలు పంపే ప్రోగ్రామ్

Windows Mobile ఫోన్లని వాడేవారికి కోసం Mobliza అనే అప్లికేషన్ లభిస్తోంది. ఇది మన ఫోన్‌కి వచ్చిన అన్ని SMSలకు మనం ముందే సెట్ చేసుకున్న వాక్యాలు అటే పంపించేస్తుంది. మనం మీటింగుల్లోనో, ఇతర




స్వంతంగా వెబ్‌సైట్ పెట్టాలనుకుంటున్నారా? ఈవీడియోలో మేము చెప్పినట్లు చేస్తే 2 గంటల్లో ఏ వెబ్‌సైట్ రెడీ అవుతుంది: http://goo.gl/T5N92

## సరైన DNS సర్వర్ ఏదో తెలుసుకోవడం ఇలా

ఇంటర్నెట్‌లో వెబ్‌సైట్లు వేగంగా లోడ్ అవ్వాలంటే, DNS servers కీలకపాత్ర పోషిస్తుంటాయి. చాలామంది ISP అందించే DNS servers మీదనే ఆధారపడుతూ ఉంటారు. వాటికన్నా వేగంగా ఉండే సర్వర్లని కనిపెట్టుకోవడానికి http://goo.gl/MqpU1 అనే లింక్ నుండి NameBench అనే చిన్న ఉచిత టూల్‌ని డౌన్‌లోడ్ చేసుకుని రన్ చేస్తే ఇది మనం నివశిస్తున్న దేశాన్ని బట్టి మనకు వేగంగా వెబ్‌సైట్ల అడ్రస్‌లను resolve చేసే DNS Serversని సూచిస్తుంది. వాటిని మనం కాన్ఫిగర్ చేసుకుంటే సరిపోతుంది.

## ఏ సైట్లు మనల్ని Track చేస్తున్నాయి?

మనం సందర్శించే దాదాపు ప్రతీ వెబ్‌సైట్ మన IP అడ్రస్ మొదలుకుని మనం ఎలాంటి వెబ్‌పేజీల్ని ఇష్టపడుతున్నామన్న వివరాలను track చేస్తుంటాయి. ఈ నేపధ్యంలో ఒక వెబ్‌సైట్‌ని ఓపెన్ చేసినప్పుడు అందులో ఎన్ని trackers పొందుపరచబడి ఉన్నాయో తెలుసుకోవడానికి Google Chrome బ్రౌజర్‌ని ఉపయోగించే వారి కోసం http://goo.gl/vlFvb అనే వెబ్‌సైట్‌లో Ghostery అనే ఎక్స్‌టెన్షన్ లభిస్తోంది. దీన్ని ఇన్‌స్టాల్ చేసిన వెంటనే ఇది వెబ్‌సైట్లని పరిశీలిస్తూ అడ్రస్‌బార్‌లో trackers సంఖ్యని సూచిస్తుంది.

వెబ్‌పేజీల్లో జావా స్క్రిప్ట్ ఆబ్జెక్ట్‌లను రైట్ క్లిక్ చెయ్యడానికి వీలుకాకపోతే మౌస్ వీల్ దానిపై క్లిక్ చేస్తే వేరే విండోలో ఓపెన్ అవుతుంది.

ముఖ్యమైన పనుల్లోనో ఉన్నప్పుడు ఇది బాగా ఉపయుక్తంగా ఉంటుంది. ఈ అప్లికేషన్‌లో Away, Auto, Mobliza అనే మూడు రకాలైన modes ఉంటాయి. Away అంటే మనం సెట్ చేసుకున్న మెసేజ్ మాత్రమే పంపించబడుతుంది. Auto అంటే మన ఫోన్‌కి వచ్చిన మెసేజ్‌ని బట్టి ఈ Mobliza అప్లికేషనే తనకి తోచిన సమాధానాన్ని రిప్లైగా పంపించేస్తుంది. .NET Compact Framework 3.5 ఇన్‌స్టాల్ చేయబడి ఉన్న Windows Mobile 6, ఆ పై వెర్షన్లలో ఈ అప్లికేషన్ పనిచేస్తుంది.

## Windows Mobile యూజర్లకి GChat




విండోస్ మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ ఆధారంగా పనిచేసే ఫోన్లని వాడుతున్న వారు తమ Gmail స్నేహితులతో ఛాటింగ్ చేసుకోవడానికి GChat అనే ఉచిత అప్లికేషన్ లభిస్తోంది. ఇది 'విండోస్ ఫోన్' ఇంటర్‌ఫేస్‌లో కలిసిపోయే విధంగా అద్భుతంగా తీర్చిదిద్దబడింది. ఈ ప్రోగ్రామ్‌ని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత ఒకవేళ దీన్ని రన్ చేయడం మర్చిపోయినా push notifications రూపంలో మనకు GTalk స్నేహితుల యొక్క మెసేజ్‌లు ఫోన్‌లోకి వస్తుంటాయి. అలాగే మనం ఎక్కువగా మాట్లాడే ఫ్రెండ్స్‌ని సులభంగా అందుబాటులో ఉండే విధంగా pin చేసుకునే అవకాశమూ కల్పించబడింది. మీరు Google Talkలో గమనించే ఉంటారు. మనం మాట్లాడుతునే విషయాలు ఛాట్ సంభాషణల్లో రికార్డ్ చేయబడకుండా ఉండడం కోసం Off the record అనే ఒక మోడ్ లభిస్తుంటుంది కదా, దాన్ని ఈ GChat అనే ప్రోగ్రామ్ కూడా సపోర్ట్ చేస్తుంది. అలాగే మనం ఫ్రెండ్స్‌తో ఛాట్ చేసేటప్పుడు మనం కంపోజ్ చేసే మెసేజ్‌లు వాటంతట అవే ఎన్‌క్రిప్ట్ చేయబడి అవతలి వారికి చేరిన తర్వాత డీక్రిప్ట్ చేయబడేలా ఇది జాగ్రత్త తీసుకుంటుంది.

## Micromax X261 ఫోన్ వివరాలు



కేవలం రూ. 2,150 ధరలో మైక్రోమాక్స్ సంస్థ ఈ ఫోన్‌ని విడుదల చేసింది. 176x220 pixels రిజల్యూషన్‌లో 2.2 అంగుళాల డిస్‌ప్లేని కలిగి ఉండి, 262 K రంగులను దీని స్క్రీన్ చూపించగలుగుతుంది. GSM 900/1800 MHz ఫ్రీక్వెన్సీలలో Dual SIM సదుపాయాన్ని కలిగిన ఈ ఫోన్‌లో 1.3 మెగాపిక్సెళ్ల కెమెరా అమర్చబడింది. MP3, AMR, WAV ఆడియో ఫైళ్లని ప్లే చేసుకోగలిగే సదుపాయం, FM Radio, 500 ఎంట్రీలను భద్రపరుచుకోగలిగే ఫోన్‌బుక్ ఉన్న ఈ ఫోన్‌లో 8GB వరకూ ఫైళ్లని భద్రపరుచుకోవడానికి MicroSD కార్డ్‌ని అమర్చుకోవచ్చు. 1000mAh బ్యాటరీ ద్వారా 270 నిముషాల వరకూ టాక్‌టైమ్ లభిస్తుంది. GPRS, BLuetooth కనెక్టివిటీలను ఇది కలిగి ఉంది.



## Beetel నుండి ఆండ్రాయిడ్ టాబ్లెట్

ఫోన్ హ్యాండ్‌సెట్ల తయారీలో పేరున్న Beetel సంస్థ రూ. 11,999 ధరకే 1GHz ప్రాసెసర్ స్పీడ్ కలిగిన ఆండ్రాయిడ్ 2.2 ఆపరేటింగ్ సిస్టమ్‌పై పనిచేసే Magiq Glide అనే చవకరకం టాబ్లెట్‌ని విడుదల చేసింది. 8GB ఇంటర్నల్ స్టోరేజ్‌తో 7 అంగుళాల స్క్రీన్‌తో 2MP+2MP డ్యూయల్ కెమెరాతో లభిస్తుందిది. ●

> మీ కంప్యూటర్‌ని ఇప్పటికన్నా వేగంగా పనిచేసేలా చేయాలా? ఇక్కడ చూపించిన చాలా చిన్న చిన్న మార్పులు చేసుకుని పిసి వేగాన్ని ఎంతగా పెంచుకోవచ్చో చూడండి.. http://goo.gl/YYulU

## మీకు 'కంప్యూటర్ ఎరా' ఎలా యూజ్ అయింది?

2001 నుండి పాఠకులకు చిక్కనైన టెక్నికల్ నాలెడ్జ్‌ని అందిస్తూ వస్తున్న 'కంప్యూటర్ ఎరా' ద్వారా ఎందరో పాఠకులు ఎన్నో విధాలుగా ప్రయోజనం పొందారు. ఈ 10 సంవత్సరాల కాలంలో కేవలం మన మేగజైన్‌ని ఫాలో అవుతూ టివి రంగంలో కొందరు సెటిల్ అయ్యారు, వెబ్ డిజైనింగ్, సాఫ్ట్‌వేర్లు ఇంజనీర్లు కొందరున్నారు. కొందరు మైక్రోసాఫ్ట్ వంటి సంస్థల్లో కీలకమైన పొజిషన్లలో కొనసాగుతున్నారు. మరికొందరు Mozilla Firefox వంటి ఓపెన్ సోర్స్ ప్రాజెక్టుల్లో కీలక పాత్రని పోషిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఎంతో శ్రమించి ప్రతీ పాఠకుడికీ ఏ ఇతర పత్రికలోనూ లభించనంత నాణ్యమైన సమాచారాన్ని అందించాలన్న తపనతో పనిచేస్తున్న మాకు మన మేగజైన్ ద్వారా మీరు సాధించిన విజయగాధలు పంపిస్తే వాటిని పత్రికలో ప్రచురిస్తాం. తద్వారా ఇప్పుడిప్పుడే పత్రికను చదవడం మొదలెట్టిన కొత్త పాఠకులకు పత్రిక మీ జీవితాల్లో ఎంత కీలకపాత్ర పోషించిందో తెలుసుకోవడం ప్రోత్సాహకరంగా ఉంటుంది. 'కంప్యూటర్ ఎరా' మేగజైన్‌లో మనం పబ్లిష్ చేస్తున్న కంటెంట్‌ని చదివి మీ ఆఫీసులో అందరికన్నా అప్‌డేటెడ్‌గా ఉంటున్నారన్న ప్రశంసని మీరు పొంది ఉన్నా.. అటువంటి చిన్న చిన్న అనుభవాలను కూడా మాతో పంచుకోవచ్చు. మీ అనుభవాలను మాకు మెయిల్ చేయవలసిన ఐడి: sridharcera@gmail.com

## నిలిచిపోయిన ప్రింట్ జాబ్‌లను కాన్సిల్ చేయడం

ఒక్కోసారి మనం ప్రింటర్ ద్వారా ప్రింట్‌లు తీసుకోవడానికి ప్రయత్నించినప్పుడు ఆపరేటింగ్ సిస్టమ్‌కీ, ప్రింటర్‌కీ కమ్యూనికేషన్ సక్రమంగా జరగకపోవడం వల్ల print jobs stuck అవుతుంటాయి. అలాంటప్పుడు Control Panel>Printersలోకి వెళ్లి మన ప్రింటర్ మోడల్ యొక్క settingsని ఓపెన్ చేసి ప్రింటర్ క్యూలో ఉన్న print jobని సెలెక్ట్ చేసుకుని Cancel కొట్టాలి. అలాగే Windows>System32>spool>PRINTERS అనే విభాగంలోకి వెళ్లి ఆ ఫోల్డర్‌లో కన్పించే ఫైళ్లని డిలీట్ చేయడం ద్వారా పెండింగ్‌లో ఉన్న ప్రింట్‌జాబ్‌లను తొలగించుకోవచ్చు. ఇప్పుడు Win+R కొట్టి Run బాక్స్‌లో services.msc అని టైప్ చేసి ఎంటర్ నొక్కితే వచ్చే బాక్స్‌లో Print Spooler అనే సర్వీస్‌ని వెదికి పట్టుకుని దానిపై మౌస్‌తో రైట్‌క్లిక్ చేసి Restart అనే ఆప్షన్‌ని క్లిక్ చేయాల్సి ఉంటుంది.

**ఫొటో ఎడిటింగ్ నిమిత్తం ఫొటోషాప్‌కి ప్రత్యామ్నాయంగా Ulead Photo Impact వంటి అనేక టూల్స్ అందుబాటులో ఉన్నాయి.**




విజేతకాంపిటీషన్స్

వారి

# పెద్ద బాలశిక్ష

**Pages:1056**

**Rs.199**

పుస్తకాలు అన్ని బుక్ షాపులలో లభ్యం

పురాణాలు, ఇతిహాసాలు,

జ్యోతిషం నుండి మొదలుకొని...

తెలుగు భాష, తెలుగు సాహిత్యం,

నీతి శతకాల సమ్మేళనం, మన ఆరోగ్యం,

శాస్త్రవేత్తలు-అన్వేషకులు,

సైన్స్ టెక్నాలజీ వ్యాసాలు, అమెరికా కబుర్లు...

ఇంకా ఎన్నో ఎన్నెన్నో, ఇందులో లేనివి ఇంకెక్కడా ఉండవేమో?

ప్రతి బడిలో ప్రతి విద్యార్థి దగ్గరా ఉండాల్సిన తెలుగు వారి విజ్ఞాన సర్వస్వం ప్రతి ఇంటిలో కొలువు దీరాల్సిన సరస్వతి ప్రతిరూపం

పోస్టులో పొందగోరేవారు పుస్తకం రేటుతో అదనంగా రూ.20 కలిపి ఎం.ఓ చేయవలెను

Vijeta Competitions, 2-2-1130/24/1/D/1, Behind Indian Bank, Shivam Road, New Nallakunta, Hyderabad-44. Ph: 27673494, Cell: 9963293399


విజేతకాంపిటీషన్స్

PERSONALITY DEVELOPMENT SERIES

సాక్షి

పుస్తక సమీక్ష

# పరుగు ఆపడం ఓ కళ




శోభన్‌బాబు జీవిత చరిత్ర
రచన: ఆకెళ్ల రాఘవేంద్ర
పేజీలు: 368, వెల: రూ.200
ప్రతులకు: ఇంద్ర పబ్లికేషన్స్,
2-2-1130/24/1/డి/1,
ఇండియన్ బ్యాంకు వెనక,
శివం రోడ్,
న్యూ నల్లకుంట,
హైదరాబాద్ - 44.
Ph: 27673494, Cell: 9963293399

సినిమావాళ్లలో శోభన్‌బాబును ప్రత్యేకంగా నిలబెడుతున్న కారణం ఏమిటి?

ఆయన మీడియాకు దూరంగా ఉండటం వల్లా? తన ఇంటర్వ్యూలను తానే స్వయంగా చేత్తో రాసివ్వడం వల్లా? సినిమా ప్రమోషన్లకు వెళ్ల నందువల్లా? తన పిల్లలను సిని మాల్లోకి రానివ్వనందువల్లా? ఆదివారాలు షూటింగ్ చేయనందువల్లా? కుటుంబ జీవితాన్నీ, సినిమా జీవితాన్నీ వేర్వే రుగా మలుచుకున్నందువల్లా? భూమిని [illegible] చాలా బాగా బతికామన్నది కాదు. ఎంత బాగా ఈ జీవితరంగం నుంచి నిష్క్రమించామన్నది ముఖ్యం".

... ఇదే నటభూషణుడు తన జీవి తాంతం సాధన చేసింది. దీన్నే శోభన్‌బాబు మాటల్లో రచయిత ఆకెళ్ల రాఘవేంద్ర చెప్ప డానికి ప్రయత్నించింది.

రెండు వందలకుపైగా సినిమాల్లో నటిం చిన శోభన్ స్థాయి మనిషి, కచ్చితంగా ఆత్మ కథ రాసుకోవాల్సినవాడు. సినిమా ఇండ స్ట్రీని, మనుషులను రికార్డు చేయాల్సినవాడు. అకస్మాత్తుగా మరణించిన ఆయన ఆ పని చేయకపోవడం లోటే. దాన్నే పూరించడానికి ప్రయత్నించాడు రాఘవేంద్ర, ఈ జీవిత చరిత్ర ద్వారా. 'లా' చదివే నెపంతో శోభన్ మద్రాసు వచ్చి వేషాల కోసం నిర్మాతల గడ పలు తొక్కడమునుంచీ, అదే మద్రాసులో స్థిర పడిన శోభన్ గడప తొక్కడం జీవితానికి ధన్యతగా భావించే అభిమానులను సంపా [illegible] పుస్తకం పాఠకుడికి మరింత దగ్గరవుతుంది. అదే సమయంలో, చెబుతున్నది నట భూషణుడే అని పాఠకుడిని నమ్మించాల్సిన పని రచయితమీద పడింది. అందుకే కొన్ని శుష్క మాటలను, పదే పదే చెప్పాల్సి వచ్చింది. అయినా రచయిత శ్రమ అభినంద నీయం. చాలా సమాచారం ఉంది, ఎన్నో ఫొటోలు జతచేశారు (నగటున పేజీకి ఒక్కటి). ఒక మనిషి అంతరంగంలోకి ఇంకో మనిషి జొరబడటానికి ఉన్న పరిమితులే ఈ పుస్తకంలోని బలహీనత. ఇంతకుముందు ఎప్పుడూ, ఎవరూ శోభన్‌బాబు గురించి ఇంతగా రాయకపోవడమే దీని బలం.

- రాజిరెడ్డి

[illegible]

# Interesting Websites

## పనిచేసీ చేసీ బోర్ కొడుతోందా?

గంటల తరబడి కంప్యూటర్లపై పనిచేస్తే సహజంగానే బోర్ కొడుతుంది. ఒక్కోసారి ఏ పనీలేనప్పుడు కూడా ఏం చేయాలో తోచక గోళ్లు గిల్లుకుంటూ ఉంటాం. అలాంటప్పుడు www.bored.com వెబ్‌సైట్‌లో మీకు నచ్చిన ఫ్లాష్




గేమ్స్‌ని ఆడుకోవచ్చు. ఈ సైట్‌లో పజిల్, యాక్షన్, స్ట్రేటజీ, స్కిల్, షూటింగ్ వంటి వేర్వేరు విభాగాల క్రింద భారీ సంఖ్యలో గేమ్‌లు లభిస్తూ ఉంటాయి. అన్నీ చిన్న చిన్న గేమ్‌లే.. కొంతసేపు మనకు వినోదం పంచేవే!

## ఫొటోలతో భావాన్ని చాటిచెప్పడానికి..

కొన్ని సూక్తులను మామూలు పదాల్లో చెప్తే చప్పగా ఉంటాయి. అదే అర్థవంతమైన ఫొటోలకు కేప్షన్లుగా చేర్చి చూపిస్తే ఎవరైనా ఇట్టే కన్విన్స్ అవుతారు.




ఉదా.కు.. 'పరిస్థితి ఏదైనా లక్ష్యాన్ని వదిలిపెట్టొద్దు' అని నేను మామూలుగా చెప్పడానికీ.. నాకు యాక్సిడెంట్ జరిగి 3 నెలల కట్టు తర్వాత నా చేతిని చూపిస్తూ దానిమీద పై చిత్రంలోని విధంగా captionని తగిలించి చూపించే దానికీ చాలా వ్యత్యాసం ఉంటుంది. ఇలా అర్థవంతమైన motivational posters తయారు చేసుకోవడానికి http://clipyourphotos.com/motivate అనే వెబ్‌సైట్ ఉపయోగపడుతుంది. ఈ సైట్‌లోకి వెళ్లాక Browse అనే బటన్ ద్వారా మన కంప్యూటర్లో ఉన్న ఫొటోని ఎంచుకుంటే అది అప్‌లోడ్ చేయబడి కన్పిస్తుంది. ఇప్పుడు కేప్షన్ టైటిల్‌ని, మేటర్‌ని టైప్ చేసి ఆ పోస్టర్‌ని మన కంప్యూటర్లోకి సేవ్ చేసుకోవచ్చు.

## పలు సైట్లలోకి ఒకేసారి అప్‌డేట్లు ఇలా!

దాదాపు ఇప్పుడు ప్రతీ ఒక్కరూ Google+ అకౌంట్‌ని కలిగే ఉంటున్నారు. మీరు Google+లో మీ స్నేహితులతో పంచుకున్న updateని మళ్లీ ప్రత్యేకంగా

**Share your Google+ posts to Facebook and Twitter Automatically**




Facebookలోనూ, Twitterలోనూ పోస్ట్ చేయాల్సిన పనిలేకుండా **http://plusist.com/** అనే వెబ్‌సైట్‌లో మీ గూగుల్+ అకౌంట్‌ని మీ FB, Twitter అకౌంట్‌తో లింక్ చేసుకుంటే ఇకపై గూగుల్‌లో పోస్ట్ చేసిన updates మిగిలిన రెండు సోషల్ నెట్‌వర్కింగ్ సైట్లలోనూ అవే పోస్ట్ చేయబడతాయి.

## వేర్వేరు పదాలకు వ్యత్యాసం ఏమిటి?

RAM, ROMలకు మధ్య తేడా కొంతమందికి తెలియదు, అలాగే వైట్‌గోల్డ్, ఎల్లో గోల్డ్‌కి మధ్యా, మోక్ష, బిక్రమ్ యోగాకీ మధ్యా, బీర్‌కి, మాల్ట్ లిక్కర్‌కీ మధ్యా.. ఎన్నో పదాలకు మధ్య మనకు వ్యత్యాసం తెలియదు. విస్తృతస్థాయి రంగాల్లో వేర్వేరు పదాలకు మధ్య వ్యత్యాసాలను వివరంగా తెలుసుకోవడానికి **www.differencebetween.net** అనే వెబ్‌సైట్ ఉపయుక్తంగా ఉంటుంది. అనేక అంశాల గురించి మనకు దీనిలో సమాచారం లభిస్తుంది.

ప్రపంచవ్యాప్తంగా 15% మంది Gmail ఐడీలు హ్యాక్ అయ్యాయని ఓ నివేదిక. మీ Gmailని ఎవరూ హ్యాక్ చేయలేని విధంగా మొబైల్‌కి వెరిఫికేషన్ కోడ్ వచ్చే ప్రొటెక్షన్ పెట్టుకోవడం ఇలా.. http://goo.gl/ehGxv

## ఫొటోల్లోని అదనపు సమాచారం వద్దా?

మనం వివిధ డిజిటల్ కెమెరాల ద్వారా, సెల్‌ఫోన్ల ద్వారా ఫొటోల్ని తీసినప్పుడు ఆయా ఫొటోలతో పాటు thumbnails, ఆ ఫొటోలు ఎక్కడ తీశామన్న geo-tagలు, ICC profile సమాచారమూ వంటి పలు వివరాలు ఫైల్‌లోనే అంతర్గతంగా పొందుపరచబడి ఉంటాయి. వందలాది ఫొటోలకు ఉన్న ఇలాంటి అదనపు సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో తొలగించడానికి http://goo.gl/fC6cH అనే లింక్‌లో లభించే Batch Purifier Lite అనే ప్రోగ్రామ్ పనికొస్తుంది. దీన్ని ఇన్‌స్టాల్ చేశాక ఫోల్డర్‌ని ఎంచుకుని ఏ సమాచారం తీసేయాలో చెప్తే సరిపోతుంది.




మీ మదర్‌బోర్డ్, ప్రాసెసర్ 64-bitను సపోర్ట్ చెయ్యకపోతే మీ కంప్యూటర్లో 64-bit ఆపరేటింగ్ సిస్టమ్‌ని ఇన్‌స్టాల్ చెయ్యలేరు.

# USEFUL SOFTWARES

## హార్డ్‌డిస్క్ సమస్యలకు Hard Disk Sentinel




మనం పెద్దగా పట్టించుకోం గానీ హార్డ్‌డిస్కుల్లో భారీమొత్తంలో ముఖ్యమైన సమాచారాన్ని భద్రపరుచుకుంటున్నాం, ఇతర ఎలక్ట్రానిక్ భాగాల మాదిరిగానే HDDలూ, SSDలూ ఏ క్షణమైనా వైఫల్యం చెందే ప్రమాదం ఉంది. ఇలాంటి అనూహ్యమైన ప్రమాదాన్ని మనం ఎదుర్కోవాలంటే ఎప్పటికప్పుడు మన హార్డ్‌డిస్కుల్ని Hard Disk Sentinel వంటి ప్రోగ్రాముల సాయంతో వాటి కండిషన్ని పరిశీలిస్తూ ఉండాలి. ఈ సాఫ్ట్‌వేర్ S.M.A.R.T టెక్నాలజీ ఆధారంగా ఎప్పటికప్పుడు మన హార్డ్‌డిస్క్ యొక్క temperature, disk transfer speed వంటి పలు అంశాలను పరిశీలిస్తూ హార్డ్‌డిస్క్‌లోని లోపాలను గుర్తించడంతోపాటు అది ఎప్పుడైనా వైఫల్యం చెందే అవకాశం ఉంటే దాని గురించి మనల్ని ముందే హెచ్చరిస్తుంది. ఈ ప్రోగ్రామ్ ట్రయల్ వెర్షన్ని ఈ లింక్ నుండి పొందవచ్చు: **http://www.hdsentinel.com/**

## వెబ్‌సైట్లలో ఉండే ఫొటోలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి

ఇంటర్నెట్‌లో అనేక వెబ్‌సైట్లలో భారీ సంఖ్యలో galleries రూపంలోనూ, ఆయా సైట్లలోని వివిధ వెబ్‌పేజీల్లోనూ ఫొటోలు నిక్షిప్తం చేయబడి ఉంటాయి. ఆయా ఫొటోలను విడివిడిగా డౌన్‌లోడ్ చేసుకోవడం చాలా కష్టంతో కూడుకున్న వ్యవహారం. దీనికోసం మనకు ప్రత్యేకంగా **Extreme Picture Finder** అనే సాఫ్ట్‌వేర్ లభిస్తోంది. దీనిలో New Project Wizardలో మనకు కావలసిన వెబ్‌సైట్ లింక్ని టైప్ చేసి, ఎక్కడికి సేవ్ చేయాలి, ఆయా సైట్లలోని JPG, PNG, TIFF వంటి వివిధ ఫార్మేట్లలో ఉన్న ఫొటోల్లో నుండి ఏ ఫొటోలను మన కంప్యూటర్లోకి డౌన్‌లోడ్ చేయాలి, మొత్తం సైట్‌ని వెదకాలా, కొంత భాగాన్ని మాత్రమే వెదకాలా వంటి పలు సెట్టింగులను కాన్ఫిగర్ చేసుకుంటే ఈ ప్రోగ్రామ్ ఆ సైట్లలోని images, music, videoలను మన పిసిలోకి డౌన్‌లోడ్ చేసేస్తుంది. మన నెట్ కనెక్షన్ స్పీడ్, ఇతరత్రా అంశాలపై దీని పని తీరు ఆధారపడుతుంది. లింక్: **http://www.exisoftware.com**




## ఫొటోలకు పలు రకాల నేచురల్ ఎఫెక్టులు ఇలా..



ఫొటోషాప్‌పై ఎలాంటి ప్రత్యేకమైన లోతైన పరిజ్ఞానం లేకుండానే పై చిత్రంలోని విధంగా అతి సాధారణ ఫొటోలను నీళ్లల్లో మునిగినట్లుగానూ, మంచులో ఉన్నట్లుగానూ, వర్షం పడుతున్నట్లుగానూ, మంటలు చెలరేగుతున్నట్లుగానూ ఎఫెక్టులు క్షణాల్లో అప్లై చేసుకోవాలంటే **AKVIS NatureArt** అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఇప్పటికే ఫొటోషాప్ వివిధ వెర్షన్లు వాడుతున్న వారికి ఈ ప్రోగ్రామ్ plug-in రూపంలో Adobe Photoshopలో కూడా లభిస్తుంది. ఈ సాఫ్ట్‌వేర్ ప్రధానంగా Rain, Sun, Water, Lightning, Clouds, Frost, Fire, Ice అనే ఎనిమిది ఎఫెక్టులను అందిస్తోంది. ఆయా ఎఫెక్టులకు సంబంధించి ఏ స్థాయిలో ఫొటోపై ఆయా ఎఫెక్టులు పరుచుకోవాలన్న విషయమై పలు సెట్టింగులూ లభిస్తుంటాయి. ఈ ప్రోగ్రామ్ ట్రయల్ వెర్షన్ని ఈ లింక్ నుండి పొందవచ్చు: **http://www.akvis.com**

## ఆన్‌లైన్‌లో వైరస్ స్కానింగ్ చేసుకోవడానికి

మీ కంప్యూటర్లో ఉన్న ఏంటీవైరస్ సాఫ్ట్‌వేర్‌ని నమ్ముకోవడమే కాకుండా ఆన్‌లైన్‌లో www.bitdefender.com/scan8/ie.html, http://ca.com/us/securityadvisor/virusinfo/scan.aspx, www.eset.com/onlinescan/, http://us.mcafee.com/root/mfs/, http://housecall.trendmicro.com/ అనే వెబ్‌సైట్ల ద్వారా కూడా వైరస్ స్కానింగ్ చేయొచ్చు.




దాదాపు ప్రతి ఒక్కరి కంప్యూటర్లలో పైరేటెడ్ విండోస్ వల్లా, క్రాక్‌లూ, కీజెన్ ద్వారా ఎన్‌క్రిప్ట్ చేయబడి రూట్‌కిట్‌లు దాగి ఉంటున్నాయి. వాటిని ఏంటీవైరస్‌లూ గుర్తించలేవు.. అసలు రూట్‌కిట్‌లంటే ఏమిటో, ఎలా తొలగించాలో ఇక్కడ వివరంగా చూపించాం: **http://goo.gl/4k647**

**Excelలో ఒకే కోవకు చెందిన cellsని ఒక కలర్‌లో ఫార్మేట్ చేసుకోవడం ద్వారా వాటిని సులభంగా గుర్తించవచ్చు.**

## 3D టైటిళ్లతో ఏనిమేషన్లు తయారు చేసుకోవడానికి

రకరకాల 3D ఎఫెక్టులతో టైటిళ్లు, బేనర్లు తయారు చేసుకోవాలంటే మీకు Aurora 3D Animation Maker అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. దీని ద్వారా మనం కోరుకున్న సమాచారాన్ని, మన కంపెనీ లోగోలనూ ఏనిమేట్ చేసుకోవచ్చు. ఈ ప్రోగ్రామ్ text, shapes, buttonsలను కూడా ఏనిమేట్ చేయగలుగుతుంది. మనం తయారు చేసుకున్న ఏనిమేషన్లని avi, flv, mpg, swf, gif వంటి వివిధ ఫార్మేట్లలోకి సేవ్ చేసుకోవచ్చు. లేదా ఇమేజ్‌లుగా భద్రపరుచుకోదలుచుకుంటే png, tga, bmp ఇమేజ్ సీక్వెన్స్‌లుగా పదిలపరుచుకోవచ్చు. ఇందులో మూడు వేలకు పైగా బిఫ్లోలు, 60కి పైగా నాణ్యమైన project templates లభిస్తూ ఉన్నాయి. ఈ ప్రోగ్రామ్‌ని **http://www.presentation-3d.com/products/animation-3d.html** అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.




## IP అడ్రస్ దాచిపెట్టి బ్రౌజ్ చేయాలనుకుంటే..

సహజంగా మనం Internet Explorer, Firefox, Chrome వంటి ఏ బ్రౌజర్ ద్వారా ఏ వెబ్‌సైట్‌ని ఓపెన్ చేసినా మన IP అడ్రస్ ఆయా వెబ్‌సైట్ల నిర్వాహకులకు సందర్శకుల జాబితాలో కన్పిస్తుంటుంది. కొన్ని వెబ్‌సైట్లు మన IP అడ్రస్‌ల ఆధారంగా తమ సైట్లని యాక్సెస్ చేయకుండా బ్లాక్‌లిస్ట్‌లో పెడుతుంటాయి. అలాగే కొన్ని వెబ్‌సైట్లు కొన్ని దేశాల IP Addressలనే అనుమతిస్తుంటాయి. ఈ నేపధ్యంలో వీటిలో మనం ఎలాంటి ఇబ్బందిని ఎదుర్కొంటున్నా మన అసలైన IP అడ్రస్ స్థానంలో డమ్మీ IP అడ్రస్‌తో వెబ్‌సైట్లని బ్రౌజ్ చేయడానికి Hide IP Easy అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. **http://www.easy-hide-ip.com/** అనే వెబ్‌సైట్ నుండి దీన్ని పొందవచ్చు.




## వివిధ వీడియో ఫార్మేట్లకు మధ్య ఫైళ్ల కన్వర్షన్ కోసం

మన కంప్యూటర్లో ఉన్న వీడియో ఫైళ్లని AVI, WMV, RM, ASF, Divx, XVid వంటి ఒక ఫార్మేట్ నుండి మరో ఫార్మేట్‌కి కన్వర్ట్ చేసుకుని వాటిని నేరుగా సిడి, డివిడిల్లోకి రైట్ చేసుకోవడానికి WinAVI Video Converter అనే ప్రోగ్రామ్ ఉపయోగపడుతుంది. ఈ ప్రోగ్రామ్‌ని **www.winavi.com** అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకుని వాడుకోవచ్చు. ●




విండోస్‌లోకి ఎంటర్ అవడానికి ప్రతిసారీ యూజర్ అకౌంట్ పాస్‌వర్డ్ ఎంటర్ చేయవలసి వస్తోందా? మీరొక్కరే పిసి వాడుతున్నప్పుడు నేరుగా వెళ్లడం ఎలాగో ఇక్కడ నేర్చుకోండి: **http://goo.gl/AefLf**

UACని అవసరం లేకపోతే కంట్రోల్ పానల్ ద్వారా డిసేబుల్ చేసుకోవడం మంచిది.

## కంప్యూటర్ టిప్స్ - పార్ట్ 2
### వీడియో డివిడి మిస్ అవకండి

పాఠకులకు నాణ్యమైన టెక్నికల్ సమాచారాన్ని అందించడానికి 'కంప్యూటర్ ఎరా' ఎంతగా తాపత్రయపడుతుందో మీకు పత్రికలోని ప్రతీ పేజీ చదివేటప్పుడు అర్థమయ్యే ఉంటుంది. ఈ ప్రయత్నంలో భాగంగా పలు అంశాల గురించి దగ్గరుండి నేర్పించినంత సులభంగా తెలుగులో వివరిస్తూ 'కంప్యూటర్ టిప్స్- పార్ట్2' అనే వీడియో డివిడిని తాజాగా విడుదలచేశాం. ఈ వీడియో డివిడి కావలసిన వారు రూ. 300 (డివిడి ధర) మరియు రూ. **25** (బ్యాంక్ ఛార్జీలు) మొత్తం రూ. 325/- మీకు దగ్గరలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ద్వారా **30810472378** అనే అకౌంట్‌లో డిపాజిట్ చేసి, వెంటనే 9000239948 అనే నెంబర్‌కి ఫోన్ చేసి మీ అడ్రస్ తెలియజేస్తే మీ అడ్రస్‌కి ప్రొఫెషనల్ కొరియర్ ద్వారా పంపించే ఏర్పాటు చేస్తాం. మీ ఊరిలో తప్పనిసరిగా ప్రొఫెషనల్ కొరియర్ ఉండాలి. ప్రొఫెషనల్ కొరియర్ లేకపోతే ఆ సర్వీస్ ఉన్న మీకు దగ్గరలోని పట్టణంలో మీకు తెలిసి వారి అడ్రస్ కేరాఫ్‌గా ఇవ్వండి. మనియార్డర్ ద్వారా పంపించాలనుకున్నవారు N. Sridhar, Flat No: 303, Sai Pavan Nivas, Dayarguda, Kukatpally, Hyderabad- 72 అనే అడ్రస్‌కి డివిడి పేరు వివరంగా రాసి మనియార్డర్‌ని పంపించగలరు.

## Notepadలోనూ రిబ్బన్ ఇలా పొందొచ్చు

ఏదో అవసరానికి Notepadని వాడని వారు ఉండరు. అయితే Notepadకి సైతం క్రింది చిత్రంలోని విధంగా Font Size, Date, Time, Find, Replace, Select All వంటి డీఫాల్ట్‌గా Notepadలో లభించని ఆప్షన్లని పొందాలనుకుంటే http://www.skyforu.info/notepad7/ అనే లింక్ నుండి Notepad 7 అనే ప్రోగ్రామ్‌ని డౌన్‌లోడ్ చేసుకుని వాడుకుంటే సరిపోతుంది.






ఇప్పుడిప్పుడే చాలామంది Twitter సర్వీస్‌ని వాడడం మొదలెడుతున్నారు. Twitterని వాడేవారు సహజంగా విస్మరించే పలు అంశాలతో పాటు, ఆ సర్వీస్ ద్వారా మరింత ప్రయోజనాన్ని పొందడానికి ఉపయోగపడే కొన్ని చిట్కాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

## ఏయే అప్లికేషన్లు యాక్సెస్ చేస్తున్నాయి?

తెలిసో తెలియకో మీ twitter updatesని గమనించేలానూ, మన తరపున మన అకౌంట్‌లో tweet చేయబడే విధంగానూ అనేక అప్లికేషన్లకి మనం access grant చేసి ఉండొచ్చు. అయితే ఇలా ఏ అప్లికేషన్లకి యాక్సెస్ కేటాయించామో గమనించి మనం వాడని సర్వీసుల access Revoke చేయడానికి




మన twitter.com అకౌంట్‌లోకి లాగిన్ అయి Settings>Applications అనే విభాగంలో పై చిత్రంలోని విధంగా కన్పించే అప్లికేషన్ల జాబితా నుండి అవసరం లేని వాటి ఎదురుగా Revoke Access బటన్ క్లిక్ చేయవచ్చు.

## Google Readerలోకి పొందడం




ట్వీట్టర్‌లో మనం follow అయ్యేవారి tweetsని మనం రెగ్యులర్‌గా Google Reader గనుక వాడుతుంటే అందులోకి ఫీడ్ రూపంలో పొందడానికి http://gtweetapp.appspot.com/ అనే వెబ్‌సైట్‌లోని GTweet అనే వెబ్ అప్లికేషన్ ఉపయోగపడుతుంది. ఈ సైట్‌లో ఉచిత అకౌంట్‌ని సృష్టించుకుని మన Twitter అకౌంట్‌ని Google Readerతో లింక్ చేస్తే సరిపోతుంది. ఈ సైట్ ఉచితంగానూ, ప్రీమియమ్ సర్వీసునీ అందిస్తోంది.

## Firefoxలో అడ్రస్‌బార్ నుండే..

మీరు Firefox బ్రౌజర్‌ని వాడుతున్నారా? అయితే క్రింది చిత్రంలో నేను ఎలాగైతే Firefox address barలో మెసేజ్‌ని కంపోజ్ చేసి tweet చేస్తున్నానో ఇదే విధంగా మీరూ ప్రత్యేకంగా Twitter అకౌంట్‌కి వెళ్లాల్సిన పనిలేకుండా నేరుగా address bar నుండే ట్వీట్‌లను చేయాలంటే http://goo.gl/GAVZB అనే లింక్‌లో లభించే HootBar అనే ఎక్స్‌టెన్షన్ ఉపయోగపడుతుంది. మనం కావలసిన మెసేజ్‌ని టైప్ చేసి అడ్రస్‌బార్ లోనే కుడిచేతి వైపు మూలన కన్పించే twitter ఐకాన్‌పై మౌస్‌ని పెట్టినప్పుడు ఇంకెన్ని




అక్షరాలు మిగిలి ఉన్నాయో అది చూపిస్తుంది. అదే ఐకాన్‌ని క్లిక్ చేస్తే అది మన ట్విట్టర్ అకౌంట్‌లో పోస్ట్ చేయబడుతుంది.

## భవిష్యత్‌లో ఆటోమేటిక్‌గా ట్వీట్ చేయబడేలా!

ప్రతిసారీ మనం కంప్యూటర్‌కి అందుబాటులో ఉండలేం కదా. ఒక నిర్దిష్టమైన తేదీలో tweets షెడ్యూలింగ్‌కి www.cotweet.com/ వాడొచ్చు. ●




**వీడియో టిప్:** మీ డివిడి ప్లేయర్‌లో అన్ని వీడియోలూ ప్లే అవడం లేదా? కంప్యూటర్లో ప్లే అయ్యే అన్ని వీడియోలూ డివిడి ప్లేయర్‌లో కూడా ప్లే అయ్యేలా ఎలా చేయవచ్చో ఈ లింకులో తెలుగులోనే వివరంగా చూపించాం చూడండి.. లింక్: http://goo.gl/AyoOV

## Textతో కూడిన ఇమేజ్‌ల కోసం..

ప్రతీచోటా మనం plain textని వాడడానికి వీలుపడదు. కొన్ని సందర్భాల్లో ఇమేజ్‌లను మాత్రమే వాడవలసి వస్తుంది. అలాంటప్పుడు మన దగ్గర ఉన్న సమాచారాన్ని ఇమేజ్‌లుగా మార్చుకోవడానికి paint, phtoshop వంటి అప్లికేషన్లలో కుస్తీపడవలసిన పనిలేకుండా http://goo.gl/DJ4Wc అనే లింక్‌లో లభించే TextImages అనే ఉచిత అప్లికేషన్‌ని వాడితే దాని సాయంతో మనం కావలసిన ఫాంట్‌ని, text సైజ్, స్పేసింగులను, ఇతరత్రా స్పెసిఫికేషన్లని సెట్ చేసుకుని ఇమేజ్‌గా సేవ్ చేసుకోవచ్చు.




**IVT Bluesoleil తాజావెర్షన్‌తో పిసి నుండి బ్లూటూత్ డివైజ్‌కి నేరుగా IE, firefox బ్రౌజర్ల ద్వారా ఫొటోలు ట్రాన్స్‌ఫర్ చేయొచ్చు.**




## డెస్క్‌టాప్‌పై ఏం కావాలి?

మనం ఎప్పటికప్పుడు కొత్త డివైజ్‌లను Mac సిస్టమ్‌కి కనెక్ట్ చేస్తుంటాం. హార్డ్‌డిస్కులు, సిడి/డివిడిలు, షేర్డ్ నెట్‌వర్క్‌ల వంటి వాటిలో వేటిని Desktopపై చూపించబడాలి అన్నది Finderలో Preferencesని క్లిక్ చేసి వచ్చే స్క్రీన్‌లో క్రింది చిత్రంలోని విధంగా టిక్ చేసే సరిపోతుంది. ఆ అంశాలే ఇకపై కన్పిస్తాయి.




## Uninstallation ఇలా చేయడం మంచిది

Macలో చాలామంది ఏదైనా ఇప్పటికే ఉన్న అప్లికేషన్‌ని తొలగించాలంటే సింపుల్‌గా Finder ద్వారా దాన్ని వెదికి పట్టుకుని దాన్ని Trashలో పడేస్తుంటారు.




వాస్తవానికి అంతకుమించి మెరుగైన విధానం ఏదీ Macలో డీఫాల్ట్‌గా లభించకపోయినప్పటికీ MacKeeper వంటి అప్లికేషన్ల ద్వారా ఇప్పటికే Mac OS X Snow Leopard వంటి ఆపరేటింగ్ సిస్టమ్‌లో ఇన్‌స్టాల్ చేయబడి ఉన్న అవసరం లేని అప్లికేషన్లని ఆనవాళ్లేమీ లేకుండా తొలగించుకోవచ్చు. ఈ ప్రోగ్రామ్ సిస్టమ్ పనితీరుని మెరుగుపరుచుకోవడానికి పలు అదనపు ఆప్షన్లని కూడా అందిస్తూ ఉంటుంది. Mac Keeper సాఫ్ట్‌వేర్‌ని App Storeలో రిజిష్టర్ చేసుకుని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకున్న తర్వాత Smart Uninstaller అనే ఎడమచేతి వైపు కన్పించే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే అది Applications, Widgets, Plugins వంటి వివిధ విభాగాల క్రింద ప్రస్తుతం సిస్టమ్‌లో ఉన్న అంశాల వివరాలు చూపిస్తుంది. ●


CADD DIMENSION

CAD/CAM/CAE/GIS/PM

TRAINING/ CONSULTANCY

JOB WORKS

2Dto 3D Conversions, Layouts, Plans Elevations,
Analysis, Map Digitition Joinings,
LS & CS, Rubber Sheeting,
A4 to A0 Auto Cad Plotting.

PROJECT GUIDANCE
FOR FINAL YEAR STUDENTS

Srigiri Complex, IInd floor, Dilsukh Nagar, Hyderabad.

Ph: 66635836, M: 9849855552


EXE ఫైళ్లని నేరుగా గానీ, జిప్ చేసి గానీ Gmail అటాచ్‌మెంట్లుగా పంపించడానికి వీలుపడదు. ఫైల్ షేరింగ్ సైట్లని ఆశ్రయించాలి.

# విండోస్ 7 గైడ్

సీరియల్

## Windows 7కి డ్రైవర్లని వెదుక్కోవలసిన పనిలేదు

విండోస్ XPని సంవత్సరాల తరబడి వాడీ వాడిన వారికి డిస్‌ప్లేకార్డ్, సౌండ్‌కార్డ్ వంటి వివిధ డివైజ్ డ్రైవర్లని వెదికి పట్టుకోవడం పెద్ద పనిగా ఉండేది. Windows 7 వాడేవారు ఇలా హార్డ్‌వేర్ డివైజ్ డ్రైవర్ల కోసం కష్టపడవలసిన




పనిలేదు. Windows Update ద్వారానే 90% ప్రపంచంలోని అన్ని హార్డ్‌వేర్ ఉత్పత్తుల డివైజ్ డ్రైవర్లు నేరుగా Microsoft వెబ్‌సైట్ నుండే మనకు అందించబడుతున్నాయి. వాస్తవానికి మీరు Intel, Asus వంటి ప్రముఖ చిప్‌సెట్‌లకు చెందిన మదర్‌బోర్డులు వాడుతుంటే వాటిలో ఉండే onboard Display, SoundCards, LAN కార్డులకు సంబంధించిన డ్రైవర్లు మనం గత సంచికలో తెలుసుకున్నట్లు విండోస్ ఇన్‌స్టలేషన్ సమయంలోనే ఇన్‌స్టాల్ అవుతుంటాయి.




ఒకవేళ అప్పటికీ ఏవైనా ముఖ్యమైన డ్రైవర్లు ఇన్‌స్టాల్ అవకపోతే Windows Update ద్వారా చెక్ చేస్తే సరిపోతుంది. అప్పటికీ ఫలితం లేకపోతే మీ గ్రాఫిక్స్, సౌండ్‌కార్డుల వంటి మీకు ఏ హార్డ్‌వేర్ పరికరం డ్రైవర్లు అయితే కావాలో ఆ




హార్డ్‌వేర్ డివైజ్‌ని తయారు చేసిన కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌ని గూగుల్‌లో వెదికి పట్టుకుని వెళితే ఇంతకుముందు చిత్రంలోని విధంగా Windows 7లో అటు 32-bitతో పాటు, 64-bitకీ డ్రైవర్లు లభిస్తుంటాయి. నేను వ్యక్తిగతంగా 16సంవత్సరాల నుండి కంప్యూటర్‌ని వాడుతున్నాను, గతంలోనూ ఇప్పుడు ఏ ఇతర ఆపరేటింగ్ సిస్టమ్ ఇలా నేరుగా యూజర్ కంప్యూటర్లో ఏయే డివైజ్‌లు ఉన్నాయో గుర్తించి దానికి తగ్గ డ్రైవర్లని Windows Update ద్వారా అందించిన దాఖలాలు లేవు. అంటే Win 7 గొప్పదనం అర్థం చేసుకోవచ్చు.

## Printer వాడుతున్నారా?




రోజువారీ అవసరాలకు ప్రింటర్లు వాడేవారు కూడా Windows 7 Start మెనూలో Devices and Printers అనే ఆప్షన్ ద్వారా Add Printer అనే ఆప్షన్‌ని క్లిక్ చేస్తే పై చిత్రంలోని విధంగా ఎన్నో ప్రముఖ ప్రింటర్ తయారీ కంపెనీలకు సంబంధించిన వివిధ మోడళ్లకు సంబంధించిన ప్రింటర్ డ్రైవర్లు అందుబాటులో ఉంటాయి, తగిన మోడల్‌ని ఎంచుకుని ఇన్‌స్టాల్ చేయడమే.

### కంప్యూటర్ ఎరా పదేళ్ల ఇండెక్స్ మిస్ అవకండి..

ప్రతి అక్షరంలోనూ చిక్కనైన టెక్నికల్ నాలెడ్జ్‌తో ఎంతో పాషన్‌తో 2001 నుండి 'కంప్యూటర్ ఎరా' ప్రతి నెలా విడుదలవుతోంది. ఇప్పటివరకూ వేలాది అంశాలు ప్రింట్ చేశాం. మొదటి నుండి అభిమానిస్తున్న పాఠకులతో పాటు కొత్త పాఠకులు సైతం గత సంచికల్లో ఏ పేజీలో ఏయే అంశాల గురించి ప్రింట్ చేయబడిందన్నది పదేళ్ల ఇండెక్స్‌ని **http://computerera.co.in/10yearsindex.doc** అనే వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సరిగ్గా అవసరం అయిన టాపిక్ గురించి ఈజీగా వెదికి పట్టుకోవడానికి ఉపకరించే ఈ ఇండెక్స్‌ని మన పత్రికపై అభిమానంతో ఎంతో శ్రమకోర్చి ఓపికగా టైప్ చేసుకున్న మన ప్రియపాఠకులు నమ్మి కృష్ణాజీరావు (భువనేశ్వర్) గారికి పాఠకులందరి తరపునా ధన్యవాదాలు.




SIM కార్డులో ఉండే సమాచారాన్ని, కాంటాక్ట్‌లను చదవడానికి SIM Card Readerలనబడే డివైజ్‌లు లభిస్తుంటాయి.

## సెక్యూరిటీ మీద దృష్టి పెట్టాలి..

విండోస్ 7ని ఫ్రెష్‌గా ఇన్‌స్టాల్ చేసిన వెంటనే Kaspersky, Norton, Mc Afee, Panda వంటి సంస్థలకు చెందిన మంచి ఇంటర్నెట్ సెక్యూరిటీ సూట్‌ని




ఇన్‌స్టాల్ చేసుకోవడం తప్పనిసరి. చాలామంది ఇంటర్నెట్‌లో పైరేటెడ్ ఏంటీ వైరస్‌లను వాడుతుంటూ ఉంటారు. అలాంటి వాటితోపాటే మన కంప్యూటర్లలోకి వైరస్‌లు ప్రవేశిస్తాయన్న కనీస అవగాహన కూడా ఉండకపోవడం విచారకరం. సంవత్సరానికి రూ. 300-500 ఖర్చుపెడితే ఒరిజినల్ లభిస్తుంది కదా!

## Windows Updates చాలా ముఖ్యమైనవి

చాలామంది పైరేటెడ్ విండోస్‌ని వాడడం వల్ల Windows Update చేస్తే ఎక్కడ తాము పైరేటెడ్ వెర్షన్ వాడుతున్నామని దొరికిపోతామో అని భయపడి




తుంటారు గానీ ఈరోజు మీరు వాడుతున్న కంప్యూటర్లు చీటికీ మాటికీ క్రాష్ అవుతున్నాయంటే, స్టెబిలిటీ ఉండడం లేదంటే దానికి ప్రధానమైన కారణం Windowsని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయకపోవడం! నేను రెండు రోజులకోసారి Windows Updates కోసం వెదుకుతాను, అలాంటిది ఈరోజు వెదికితే ఎన్ని updates పెండింగ్‌లో ఉన్నాయో పై చిత్రంలో చూడండి, అలాంటిది మీ కంప్యూటర్లో ఎన్ని లోపాల్ని అలాగే వదిలేసి పనిచేస్తున్నారు?

> అసలు C లాంగ్వేజ్ ఎందుకు పనికొస్తుంది? స్టూడెంట్లూ, పెద్దవాళ్లు తెలుసుకోవలసిన విషయాలు ఇక్కడ: http://goo.gl/Qum7z

ఆర్థికంగా వెసులుబాటు లేని వాళ్లకి చెప్పలేం గానీ కనీసం రూ. 3,500 అయినా ఖర్చుపెట్టగలిగిన వారు విండోస్ ఒరిజినల్ వెర్షన్‌ని కొనుక్కుని ఇన్‌స్టాల్ చేసుకోవడం మంచిది. దీనివల్ల చాలా సెక్యూర్డ్‌గా ఉండొచ్చు.

## కావలసిన ఇతర సాఫ్ట్‌వేర్లని ఇన్‌స్టాల్ చేసుకోవడం

విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోని అంతర్గత సెట్టింగుల గురించీ, తెలియని రహస్యాల గురించీ చెప్పుకునే ముందు ఎటూ Windows 7 ఇన్‌స్టలేషన్‌తో ప్రారంభించాం కాబట్టి ముందు చేయాల్సిన తతంగాన్ని చెప్పుకుంటున్నాం. కొత్తగా మనం Windowsని ఇన్‌స్టాల్ చేసిన తర్వాత WinRAR, VLC Player, Flash Player, .Net Framework, K-Lite Codec Pack, Java Runtime Environment, Adobe AIR, Sliverlight, Shockwave, Adobe Reader, Spybot వంటి సాఫ్ట్‌వేర్లు అనునిత్యం మనకు తప్పనిసరిగా కావాలి. చాలామంది వీటిని ఇన్‌స్టాల్ చేసుకోపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. ఆయా సాఫ్ట్‌వేర్లు అన్నింటినీ దేనికది విడివిడిగా ఆయా వెబ్‌సైట్లలో వెదికి డౌన్‌లోడ్ చేసుకుని ఇన్‌స్టాల్ చేసుకోవడం శ్రమతో కూడుకున్న వ్యవహా




రం కాబట్టి **www.ninite.com** అనే వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీకు అవసరం అయ్యే సాఫ్ట్‌వేర్లమీటో టిక్ చేసుకుని అడుగున కన్పించే Get Installer అనే బటన్‌ని క్లిక్ చేస్తే ఓ చిన్న exe ఫైల్ మన కంప్యూటర్లోకి డౌన్‌లోడ్ అవుతుంది. దాన్ని రన్ చేస్తే మనం ఇంతకుముందు ఎంచుకున్న సాఫ్ట్‌వేర్లన్నీ ఒక్క దెబ్బతో వాటంతట అవే ఇన్‌స్టాల్ అయిపోతాయి.

ఇక్కడొక విషయాన్ని చెప్తాను.. Windows 95, 98, Me, 2000, XP, Server 2003, Server 2008, Vista, Windows 7, Windows 8 Developer's Preview ఆపరేటింగ్ సిస్టమ్‌లన్నీ నేను స్వయంగా నా కంప్యూటర్లో ఈ 16 సంవత్సరాల కాలంలో వాడాను, ప్రతీసారీ Windows ఇన్‌స్టలేషన్ అరగంటలో అయిపోతే డివైజ్ డ్రైవర్లూ, ఇతర సాఫ్ట్‌వేర్లకు ఒకరోజు సమయం పట్టేది. అలాంటిది పైన చెప్పినట్లు చేస్తే 2-3 గంటల్లో పూర్తవుతుంది.

**కంప్యూటర్ ఎరా మేగజైన్ అప్‌డేట్లు ఇక్కడ పొందండి**

| | |
|---|---|
| Facebook: | http://facebook.com/nallamothusridhar |
| Twitter: | http://twitter.com/sridharcera |
| Official Blog: | http://computerera.co.in/blog |
| Orkut, Google+,Buzz: | sridharcera@gmail.com |
| Youtube: | http://youtube.com/nallamothu |

## డిలీట్ అయిన ఫైళ్ల వివరాలపై ఇలా కన్నేసి ఉంచొచ్చు

వివిధ కారణాల వల్ల మనం అనునిత్యం అనేక ఫైళ్లని మన కంప్యూటర్లో నుండి డిలీట్ చేస్తుంటాం. ఏ ఫైల్‌ని, ఏ తేదీ, సమయాల్లో డిలీట్ చేశామో ఒక్కోసారి తెలుసుకోవడం ముఖ్యమన్పించవచ్చు. అలాంటి సందర్భాల్లో ఉపయోగపడేదే http://goo.gl/zqeBS అనే లింక్‌లో లభించే Deletion Extension Monitor అనే ప్రోగ్రామ్. ఇది మనం డిలీట్ చేసే ఫైళ్లని గమనిస్తూ వాటి వివరాల్ని ఓ log ఫైల్ రూపంలో సేవ్ చేస్తుంటుంది. అలాగే కొన్ని ఫైళ్లని శాశ్వతంగా డిలీట్ చేసే ముందు backup ఫోల్డర్‌లోకి బ్యాకప్ తీయబడేలా కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ఇది ప్రధానంగా EXE, DLL, TMP, PDF.. వంటి కొన్ని ఫైళ్లని గమనిస్తుంటుంది. మనం అదనంగా కావలసిన ఇతర ఎక్స్‌టెన్షన్లని కూడా మోనిటర్ చేసేలా చేయొచ్చు.

## PDF, Word ఫైళ్ల యొక్క సైజ్‌ని తగ్గించుకోవడానికి..

మనం ఇతరులతో ఫైళ్లని పంచుకోవలసి వచ్చినప్పుడు, అదీ నెట్ ద్వారా అయితే ఫైళ్ల సైజ్‌ని వీలైనంత తగ్గించుకోవడం ముఖ్యం. అయితే Word, Acrobat వంటి ప్రోగ్రాముల్లో ఫైళ్ల సైజ్‌ని కుదించుకోవడానికి కొంతవరకే అవకాశముంటుంది. ఈ నేపథ్యంలో ఫైళ్లని మరింత సైజ్ తగ్గించుకోవడానికి http://goo.gl/IZLRC అనే లింక్‌లోని టూల్ పనికొస్తుంది.

Edited, Printed, Published by Bandla Lavanya, Bandla Publications, H.No: 2-2-1133/7/1, New Nallakunta, Hyderabad-44 and Printed at Kala Jyothi Process Ltd., Near Saptagiri Theatre, RTC 'X' Roads, Hyderabad-20.




# కంప్యూటర్ ERA

## ఈ డిక్షనరీయే ఎందుకు చదవాలి?

డిక్షనరీ అంటే ABCD లతో మొదలయ్యే పదాల అర్థాలు చెప్పే పుస్తకం!

అవును ఇది ABCD.

A Big Computer Dictionary!

A, B, C, D లు ఎన్ని అంటే నాలుగే అనుకుని D దగ్గరే ఆగిపోయే అరకొర డిక్షనరీ కాదిది. A to Z ప్రతి విషయాన్నీ సింపుల్‌గా - స్వీట్ సిరప్‌లా అందించే అర్థవంతమైన అర్థాలతో సాగిన డిక్షనరీ!

అలనాటి 'డాస్'నించి మొదలు పెట్టి - రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వరకూ అన్నిటినీ కవర్ చేసిన అరుదైన ఈ డిక్షనరీని సమర్థంగా ఉపయోగించుకోవడం మీ చేతుల్లోనే ఉంది.

మాయాబజార్ లాంటి సినిమా మళ్లీ చూసినప్పుడు ఆ దయ లాగులు ఎప్పుడూ కొత్తగా ఉంటాయి. ఏవో కొత్త అర్థాలు ధ్వనిస్తాయి. కాలం మారినా శభాషనిపిస్తాయి. స్టాండర్డ్ అంటే అదీ!

**Rs. 159/-**

మాటిమాటికీ మారిపోయే కంప్యూటర్ రంగంలో ఓ స్టాండర్డ్ డిక్షనరీని తయారు చేయడం చాలా కష్టం! పాఠకుడు డిక్షనరీలో పది పేజీలు తిరగేసేలోపు కంప్యూటర్ రంగంలో కొత్త పదాలు ఇరవై పుడతాయి. ఈ స్పీడు యుగంలో ఓ సంపూర్ణ కంప్యూటర్ డిక్షనరీ రూపొందించడం సాహసమే అవుతుంది. అయితే కొత్తపదాలు ఎన్ని వచ్చినా ప్రాథమిక విషయాలు ఎప్పుడూ మారవు. ఆ ధైర్యమే ఈ డిక్షనరీ రూపకల్పనకు పురిగొల్పింది.

2000తో మొదలైన పదసేకరణ అంచెలంచెలుగా 2500కి చేరుకుంది.

తెలుగులోనే కాదు, ఏ ఇతర భారతీయ భాషలోనైనా ఇంత వివరణాత్మకమైన, విశాలమైన పదసంపద మరే కంప్యూటర్ నిఘంటువులోనూ మీకు కనిపించకపోవచ్చు.




**ఈ పుస్తకం ప్రత్యేకతలు:**

- ★ దాదాపు 2500 కంప్యూటర్ పదాలకి సులభమైన భాషలో అర్థాలు.
- ★ దాదాపు ప్రతి పేజీలోనూ బొమ్మలతో వివరణ
- ★ ఒక విషయానికి సంబంధం ఉన్న ఇతరపదాలను సూచించే ఇంటర్నల్ వర్డ్‌లింక్స్
- ★ అబ్రివేషన్లకూ, సమానార్థకాలకూ లీడ్ చేసే సూచికలు.
- ★ పదాలకే కాదు, సింబల్స్‌కూ అర్థాలు, వివరణలు
- ★ డిక్షనరీ చివరలో చాట్ ఎబ్రివేషన్స్, ఎమోట్ ఐకాన్స్, HTML ట్యాగ్స్, కీబోర్డు షార్ట్‌కట్స్, లినక్స్ డిస్ట్రిబ్యూషన్స్, సింబల్ కీ టైపింగ్ షార్ట్‌కట్స్... ఇలా అనేక విషయాలకు సంబంధించిన సమగ్ర అనుబంధాలు...
- ★ చిట్టచివరిలో సౌలభ్యం కోసం డిక్షనరీలో వాడిన అన్ని సంకేతాలు, పదాల జాబితా...

పోస్టులో పొందగోరువారు పుస్తకం రేటుతోపాటు రూ.20/- అదనంగా కింది అడ్రస్‌కు ఎం.ఓ. చేయండి.

**BANDLA PUBLICATIONS**

2-2-1130/24/1/D/1, Behind Indian Bank,
Shivam Road, New Nallakunta,
Hyderabad-500 044. Phone: 27673494,
27626336 Cell : 9963293399

COMPUTER ERA - MONTHLY Regd. No. R&D/RNP/HSE-793 (2012-2014) RNI-AP Tel/2001/7726

